స్థిరమైన ప్రభుత్వంతోనే

**అభివృద్ధి సాధ్యం**

ఉగ్రవాదం బలపడకుండా పదేళ్ళుగా కట్టడి

రిషికేష్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



రిషికేష్,ఏప్రిల్11: దేశంలో బలహీన, అస్థిర ప్రభుత్వాలు ఉంటే శత్రువులకు అవకాశంగా మారుతోందని ప్రధాని మిగతా 2లో..

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

టాపింగ్‌పై అవసరమైనప్పుడు

**స్పందిస్తాం**

హైదరాబాద్ సీపీ శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్ 11: తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఎంతటి దుమారాన్ని రేపుతుందో అందరికీ తెలిసిందే. రాజకీయ నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేశారనే వార్త రాష్ట్ర వ్యాప్తంగా ప్రకంపనలు మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రగురువారం 12-04-2024 | సంపుటి: 17 | సంచిక: 32 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# సీబీఐ అరెస్ట్..

## ఎమ్మెల్సీ కవితకు మరో షాక్

## కవితను కస్టడీలోకి తీసుకున్న సిబిఐ



న్యూఢిల్లీ,ఏప్రిల్11: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. మనీ లాండరింగ్ కు సంబంధించి ఈడీ కేసులో ఇప్పటికే ఆమె తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తాజాగా, కవితను గురువారం ఈ కేసులో సీబీఐ అరెస్ట్ చేసింది. లిక్కర్ కేసుకు సంబంధించి కవితను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు కోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం అందుకు అనుమతి ఇచ్చింది. దీంతో ఈ నెల 6న కేంద్ర దర్యాప్తు సంస్థ ఆమెను ప్రశ్నించింది. ఇదే కేసులో గతంలో ఆమెను సీబీఐ ప్రశ్నించింది. తాజాగా, కవితను కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ తో కలిసి ఆమె కుట్రలు పన్నారని సీబీఐ ఆరోపించింది. ఈ క్రమంలో కవితను జ్యుడీషియల్ కస్టడీ నుంచి సీబీఐ హెడ్ క్వార్టర్స్ కు తరలించనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ

మిగతా 2లో..



# దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు

ఉత్సాహంగా రంజాన్ పండగ

## ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

## మీరాలం దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు

## నెలరోజుల ఉపవాస దీక్షలకు సెలవు

హైదరాబాద్,ఏప్రిల్11: పవిత్ర రంజాన్ పర్వదినాన్ని దేశవ్యాప్తంగా ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఢిల్లీ, హైదరాబాద్, తమిళనాడు, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్ సహా పలు రాష్ట్రాల్లో ఉదయం నుంచే రంజాన్ సందడి కనిపించింది. ముస్లిం సోదరులు ఉదయం నుంచి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. చిన్నా పెద్దా తేడాలేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లింల ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా స్థానిక పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ వేడుకలు భాగ్యనగరంలో ఘనంగా నిర్వహించు కున్నారు. రంజాన్‌ను పురస్కరించుకుని చార్మినార్ మక్కా మసీదు వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. పండుగ నేపథ్యంలో ఎలాంటి ఆటంకాలు జరుగకుండా చార్మినార్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు. చార్మినార్ వద్ద 200 మంది లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్ పోలీసులు భద్రతా విధుల్లో ఉన్నారు. చార్మినార్ పరిసరాలలో ట్రాఫిక్ ఆంక్షలు, పలు ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. అటు మిరాలం ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం

మిగతా 2లో..



## షబ్బీర్ అలీ నివాసానికి సీఎం రేవంత్

### రంజాన్ విందు ఇచ్చిన షబ్బీర్ అలీ

హైదరాబాద్,ఏప్రిల్ 11: సీఎం రేవంత్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. గురువారం రంజాన్ సందర్భంగా హైదరాబాద్‌లో కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విందు ఆరగించారు. కాగా, రంజాన్ పర్వదినం లౌకికవా దానికి, మత సామరస్యానికి ప్రతీకగా

మిగతా 2లో..

## భర్తకూ భరణం చెల్లించాల్సిందే

### బాంబే హైకోర్టు కీలకతీర్పు



ముంబయి,ఏప్రిల్11: అనారోగ్యం కారణంగా ఇంటికే పరిమితమైన మాజీ భర్తకు నెలవారీ భరణం కింద రూ.10వేలు చెల్లించాల్సిందేనని ఓ మహిళను బాంబే హైకోర్టు ఆదేశించింది. గురువారం ఇందుకు సంబంధించి కీలక తీర్పు వెలువరించింది. భర్త అనారోగ్యం కారణంగా బతకడమే కష్టంగా మారింది. తనకు భార్య భరణం చెల్లించాలని కోరుతూ భర్త బాంబే హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారించిన హైకోర్టు.. మహిళ తన మాజీ భర్త అనారోగ్యం కారణంగా జీవనోపాధి పొందే స్థితిలో లేడనే విషయాన్ని మహిళ గుర్తించడం లేదని హైకోర్టు

మిగతా 12లో..

## మద్దతు ధర, ఉద్యోగాల కల్పన ఏమయ్యింది?

### రైతులు, నిరుద్యోగులకు ఏం సమాధానం చెబుతారు?

### రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో మోడీకి రాహుల్ ప్రశ్నలు



జైపుర్,ఏప్రిల్11: రైతులు తాము పండించిన పంటకు కనీస మద్దతు ధర అడుగుతుండగా.. యువత ఉద్యోగాల కోసం ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారని.. వారి ఆకాంక్షలు ఎప్పుడు నెరవేరుస్తారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీని ప్రశ్నించారు. రాజస్థాన్ రాష్ట్రం బికనీర్‌లో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్.. మోదీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ధరల పెరుగుదలతో సామాన్యులు అరిగోసలు పడుతున్నారు. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసి ధరలు అదుపులోకి తేవాలని మహిళలు డిమాండ్ చేస్తున్నా కేంద్రంలోని బీజేపీ పెద్దలు పట్టించుకోవట్లేదు. మరోవైపు రైతులు ఎంఎస్‌పీ కోసం డిమాండ్

మిగతా 12లో..

## మూడో విడత ఎన్నికలకు షెడ్యూల్ విడుదల!

### నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం



న్యూఢిల్లీ,ఏప్రిల్11: మూడో విడత ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం షెడ్యూల్ విడుదల చేసింది. కాగా దీనికి

మిగతా 12లో..

## ఈసారి ముందుగానే రుతుపవనాల రాక

### సంవృద్ధిగా వర్షాలు కరుస్తాయని ఐఎండీ వెల్లడి

న్యూఢిల్లీ,ఏప్రిల్11: భారత వాతావరణ శాఖ దేశ ప్రజలకు చల్లని కబురు చెప్పింది. రాబోయే వర్షాకాలంలో దేశవ్యాప్తంగా సంవృద్ధిగా వర్షాలు కరుస్తాయని ఐఎండీ తెలిపింది. ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో పరిస్థితులు పూర్తిగా తొలగిపోయి.. లా నినా పరిస్థితులు కారణంగా

మిగతా 12లో..



## ధాన్యం దళారీలపై ఉక్కుపాదం

### జనగామ మార్కెట్లో నలుగురు ట్రేడర్ల సస్పెన్షన్

### రైతులను మోసంచేస్తే ఊరుకునేది లేదని సిఎం హెచ్చరిక



హైదరాబాద్,ఏప్రిల్11: జనగామ వ్యవసాయ మార్కెట్ లో జరిగిన ఘటనపై సర్కార్ సీరియస్ అయ్యింది. రైతుల్ని దోచిన వ్యాపారులపై పోలీసులు కేసులు పెట్టారు. కందుకూరి వెంకట్ నారాయణ, సుజాత, ఉషారాణిలపై కేసు నమోదు చేశారు. ఏప్రిల్ 10న జనగామ మార్కెట్లో దళారులు పంటను తక్కువ ధరకే కొంటున్నారంటూ రైతులు ఆందోళన చేశారు.

మిగతా 12లో..

# తెలంగాణలో హిందూ వ్యతిరేక ప్రచారం

### కాంగ్రెస్, ఎంఐఎంల హిందూవ్యతిరేక కుట్రలు



### చీకటి వ్యాపారాలు చేస్తున్న ఎంఐఎం

### దౌర్జన్యంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంది

### స్థిరమైనపాలన బిజెపికే సాధ్యం

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శలు

### జీపు యాత్ర ప్రారంభించిన కిషన్‌రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్11: కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎంలు కుమక్కు రాజకీయాలు చేస్తున్నాయని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఆరోపించారు. అధికార పార్టీకి అండగా ఉండడం ఎంఐఎంకు అలవాటేనని అన్నారు. గత చరిత్ర తీసుకుంటే ఇది తెలుస్తుందన్నారు. ఎవరు అధికారంలో ఉన్నా ఎంఐఎం అటువైపే ఉంటుందని అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన నేతలు ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ తీసుకు వస్తానన్నా మార్పు ఏమైందని ప్రశ్నించారు. ప్రజల జీవితాల్లో మార్పు రాలేదు.. కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో మార్పు వచ్చిందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. మతాన్ని అడ్డం పెట్టుకొని ఎంఐఎం రాజకీయాలు చేస్తుందంటూ మండిపడ్డారు. తెలంగాణలో హిందూ వ్యతిరేక ద్వేషాన్ని రగిలిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎంలు హైదరాబాద్ అభివృద్ధిని గాలికొదిలేశాయని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కొత్త నాటకానికి తెర తీశాయన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ ఎంతకైనా దిగజారతాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటుందని ఇప్పటికే పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. అలాగే తెలంగాణ బీజేపీ భారీగా లోక్‌సభ స్థానాలు గెలుచుకొంటుందని ఇప్పటికే ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. అదీకాక ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. మరోవైపు ఇదే ఎన్నికల్లో తమ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. అలాంటి వేళ తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీకి ప్రజలు ఓటు వేసి అత్యధిక స్థానాలు కట్టబెడతారనే అంశం చిక్కపట్టకుండా

## సైనిక దళాల ఉపసంహరణకై ఇరు దేశాలు చర్చలు జరపాలి

### ఇరు దేశాలమధ్య దౌత్య, సైనిక స్థాయి చర్చలుండాలి

### ఇరు పక్షాల ఉమ్మడి ప్రయోజనాలకు ఉపయోగపడుతాయి

### ప్రధాని మోడీ "సరిహద్దు" వ్యాఖ్యలపై స్పందించిన చైనా



న్యూఢిల్లీ,ఏప్రిల్11: ప్రధాని నరేంద్రమోడీ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చైనా–ఇండియా సరిహద్దు సమస్యలపై మాట్లాడారు. సరిహద్దుల్లో ఉన్న సుదీర్ఘమైన పరిస్థితిని

మిగతా 2లో..

# సంపాదకీయం

## ప్రజల మద్దతు కోల్పోకుండా చూసుకోవాలి !

రాజకీయ పార్టీ బలంగా ఉండాలంటే..ప్రజల్లో ఆదరణ ఉండాలి. ప్రజలకు నమ్మకం కలిగేలా పనులు చేస్తుండాలి. అలా ఉండటానికి నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలపై పోరాడాలి. అధికారంలో ఉంటే వారికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం.. అధికారం కోల్పోతే నిరంతరం ప్రజల వద్ద ఉండడం అవసరం. అధికారంలో ఉన్నప్పుడు అంతా మంచే చేశామని చెప్పుకుంటే ప్రజలు నమ్మరు. అందుకు కళ్లముందు పనులు కనపడాలి. మసిపూసి మారేడుకాయ చేస్తే నమ్మరని గుర్తించాలి. తెలంగాణ ఎపిల్లో బిఆర్ఎస్, వైకాపాలు సమస్యలు ఎదుర్కొంటున్నాయి. ఈ రెండు పార్టీలు ప్రజసంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు చేసినా, అహంకారమనే అధికారంతో సాగడం వల్ల కెసిఆర్ దెబ్బతిన్నారు. ఇంతకాలం ప్రజలకు దూరంగా ఉన్నారు. అందుకే తెలంగాణలో సర్వం తానే అని భ్రమించి,ప్రజలను పట్టించుకోక పోవడం వల్ల కెసిఆర్ దెబ్బతిన్నారు. చింతచచ్చినా పులుపు చావదన్న రీతిలో ఇప్పుడు నానా తంటాలు పడుతున్నారు. కాంగ్రెస్‌ను తిడుతూ ప్రజల్లో మరింత పలుచన అవుతున్నారు. కరువుకు కారణం కాంగ్రెస్ అంటూ అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని కూడా గమనించడం లేదు. ఇదంతా గమనిస్తే ప్రజలు పర్మినెంట్‌గా ఒక రాజకీయ పార్టీని అంటిపెట్టుకుని ఉండడం లేదు. కులం అండగా ఉందని అనుకున్నా ఉండడం లేదు. తమ రాజకీయ ప్రయోజనాలు నెరవేరుతాయా లేదా అని చూస్తున్నారు. ఓటు బ్యాంక్ అని చెప్పు కోవడానికి ప్రజలు ఎవరు కూడా సిద్దంగా లేరు. పార్టీకి నిజాయితీగా ఓట్లు వేసే ఓటర్లు ఎంత ఎక్కువ మంది ఉంటే.. అంతగా పార్టీ బలంగా ఉంటుంది. ఈ విషయంలో కొన్ని పార్టీలు అలా బలంగా ఉన్నాయి. ఓటు బ్యాంక్ బలంగా ఉన్న పార్టీకే ప్రజలు పట్టం కడతారు. వారు ప్రభావితం చేయగలుగుతారు. ఈ ఓటు బ్యాంక్‌ను రాజకీయ పార్టీలు వివిధ పద్దతుల్లో అభివృద్ధి చేసుకుంటూ ఉంటాయి. ప్రధానంగా కులం, మతం, ప్రాంతం , భావోద్వేగ అంశాల ఆధారంగా సృష్టించుకుంటాయి. ప్రస్తుతం అత్యధిక పార్టీల ఓటు బ్యాంక్ కులమే కావడం గమనించవచ్చు. అలాగే ప్రతి పార్టీ మైనార్టీ ఓట్లు గంపగుత్తగా సంపాదించాలని అన్ని పార్టీలు ఆశిస్తుంటాయి. అందుకే వారి ఓట్ల కోసం నానా తంటాలు పడుతుంటారు. ప్రస్తుతం దేశంలో రాజకీయ పార్టీలు బలంగా ఉన్నాయంటే.. కులాలు, వర్గాలు, సెంటిమెంట్లతోనే అని చెప్పాలి. తెలుగుదేశం పార్టీకి కమ్మ, బీసీ వర్గాలు అండగా ఉంటూ వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ముస్లిం, దళితులు, రెడ్డి వర్గం వారు సపోర్టు చేస్తున్నారు. ఏపీలో వైసీపీకి రెడ్డి, ముస్లిం, దళిత వర్గాల మద్దతు ఉంది. ఏపీలో జనసేన పార్టీ కీలకంగా మారిందంటే దానికి కారణం కాపు వర్గం మద్దతు ఉండబట్టే. ఆరుశాతం ఓట్లు ఆ పార్టీకి ఉన్నాయి. అదే ఆ పార్టీ ఓటు బ్యాంక్. అందుకే విలువ వచ్చింది. కేసీఆర్ కు ఈ ఓటు బ్యాంక్ రాజకీయాల సంగతి తెలియనిదేం కాదు. అందుకే ఆయన రాజకీయ పార్టీ పెట్టినప్పుడు సెంటిమెంట్‌ను బలంగా నమ్మారు. కులబలం చూసుకుంటే పరిమితంగా ఉంటామని.. తెలిసినా అధికారం దక్కగానే వారినే తన చుట్టూ చేర్చుకున్నారు. ప్రాంతీ భావనలతో పాటు సెంటిమెంట్ బలం కారణంగా ఏకపక్ష విజయాలు సాధిస్తూ వచ్చారు. ఇలా రెండుసార్లు గెలిచాక ప్రజలంతా ఓటు బ్యాంక్ అయ్యారని అనుకున్నారు. ఎన్నికల్లో ఆయన గెలిచిన ప్రతీ సారి తెలంగాణ సెంటిమెంటే పనిచేసింది. తెలంగాణ అంటే బీఆర్ఎస్ అన్నట్లుగా రాజకీయం సాగింది. అభ్యర్థి ఎవరన్నది చూసుకోలేదు.. కారు గుర్తు ఉంటే చాలు ఓటేశారు. అంటే బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ .. తెలంగాణ సెంటిమెంట్ గుండె నిండా నింపుకున్నవారే. వారిలో సెంటిమెంట్ పెంచేందుకు కేసీఆర్ చేయగలిగినదంతా చేశారు. అయితే అదొక్కటే ఎప్పుడూ పనిచేయదదని గుర్తించలేక పోయారు. కేసీఆర్ తెలంగాణ సెంటిమెంట్ ఉన్న ప్రజలను ఓటు బ్యాంక్‌గా మార్చుకుని అనుకున్న విజయాలు సాధించారు. కానీ కులం, మతం లాగా.. ఈ తెలంగాణ సెంటిమెంట్ శాశ్వతం కాదు. అక్కడే కేసీఆర్ రాజకీయంగా తప్పటడుగు వేశారు. తెలంగాణ సాధనే లక్ష్యం అనుకున్న తర్వాత.. లక్ష్యం చేధించిన తర్వాత ఇక సెంటిమెంట్ ఉంటుందనుకోవడం అత్యాశే అయ్యింది. అయితే దానిని దెబ్బతీస్తూ పోవడం వల్లనే ఆయనకు ఓటమి తప్పలేదు. ప్రజల్లో ఉన్న సెంటిమెంట్‌ను గుర్తించినా, అందుకు కారణం అయిన ఉద్యమ నేతలను పక్కన పెట్టారు. వారిని అవమానించారు. ఇందుకు గద్దర్‌కు జరిగిన అవమానమే ఉదాహరణగా చెప్పుకోవాలి. అయితే కేసీఆర్ తనదైన రాజకీయంతో పదేళ్ల పాటు నెట్టుకు రాగలిగారు. ఈ పదేళ్లలో ఆయన తెలంగాణ సెంటిమెంట్ కు అతీతమైన ఓటు బ్యాంక్‌ను సృష్టించుకోవడంలో విఫలమ య్యారు. ఏ సామాజికవర్గాన్ని దగ్గర చేసుకోలేకపోయారు. కేసీఆర్ సొంత సామాజికవర్గం చాలా స్వల్పంగా ఉంటుంది. గత అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, రెడ్డి వర్గాలు కాంగ్రెస్ వైపు నిలిచాయని అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ సెంటిమెంట్ లేకపోవడంతో బీఆర్ఎస్ ఘోర పరాజయాల్ని చవి చూసింది. సెంటిమెంట్‌తో ఆడుకుంటున్నారని ప్రజలు కూడా గమనించారు. ఆయా కులాల వారిని ఆదరించడంలో వారికి పెద్దపీట వేయడంలో విఫలం అయ్యారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ బలంగా ఉండటానికి కారణం అన్నివర్గాల మద్దతే కారణం. విప్లవాత్మక నిర్ణయాలు, బీసీ నేతలకు అవకాశాలు కల్పించడం ద్వారా ఆ పార్టీకి మద్దతుగా ఉండేలా చూసుకున్నారు. ఇప్పుడు ఆ పార్టీ ఉనికి లేకపోవడంతో బీసీ వర్గాలు ఇతర పార్టీల వైపు మళ్లాయి. వీరిని ఆకట్టుకోవడంలో కేసీఆర్ నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ అనుకూలం గా మల్చుకుంది. కేసీఆర్ మళ్లీ బీసీలను ఆకట్టుకుని బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ గా మార్చుకునేందుకు ఇప్పుడు ప్రయత్నిస్తున్నారు. అయితే దెబ్బతిన్న వర్గాలు అంతత్వరగా నమ్మి మళ్లీ కెసిఆర్ దగ్గరకు రావు. వారిలో నమ్మకం కల్పిస్తేనే ఇది సాధ్యం అవుతుంది. తమకోసం పార్టీ ఏమైనా చేస్తుందన్న భరోసా ఉంటే ప్రజలు వెన్నంటి ఉంటారు.

# అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన గుజరాత్

### ఉత్కంఠభరిత పోరులో చివరి బంతితో గెలుపు

న్యూఢిల్లీ,ఏప్రిల్11: అసాధ్యమనుకున్న విజయాన్ని గుజరాత్ తన ఖాతాలో వేసుకుంది. చివరి బంతి వరకూ ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో రాజస్థాన్‌పై గెలిచింది. దీంతో ఐపీఎల్ 17వ సీజన్‌లో రాజస్థాన్ తొలి ఓటమిని రుచిచూసింది. ఒకదశలో ఆ జట్టు విజయం ఖాయమని అంతా భావించారు. కానీ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (72)తోపాటు సాయి సుదర్శన్ (35), రషీద్ ఖాన్ (24?), రాహుల్ తెవాతియా (22) రాణించడంతో గుజరాత్ విజయం సాధించింది. అయితే ఇందులో రషీద్ ఖాన్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే. వ్యక్తిగత ప్రదర్శనతో జట్టు విజయం సాధిస్తే ఆ అనుభూతి చాలా బాగుంటుంది. ఎలా ఆడాలని భావించానో అదేవిధంగా బ్యాటింగ్ చేశా. గత మూడు-నాలుగు నెలల ముందు వరకు నేను పెద్దగా బౌలింగ్ చేయలేదు. బంతిపై కాస్త గ్రిప్‌ను కూడా కోల్పోయినట్లు భావించా. అయితే, గుజరాత్ ట్రైనింగ్ సెషన్స్‌లో పాల్గొనడంతో మళ్లీ లయను అందుకోగలిగా. బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్‌ను ఆస్వాదించా అని రషీద్ ఖాన్ తెలిపాడు. అతడు బౌలింగ్‌లో 4 ఓవర్లలో 18 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీశాడు. బ్యాటింగ్‌లోనూ జట్టును గెలిపించడంతో అతడికే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ప్రముఖ కామెంటేటర్ హర్షా భోగ్లే వ్యాఖ్యలకు గిల్ ఆసక్తికర సమాధానం ఇచ్చాడు.

మీరంతా చాలా బాగా ఆడారు. మీ ఖాతాలో రెండు పాయింట్లు చేరాయి. అయితే, ఇంకాస్త ముందుగానే గెలవాల్సిన మ్యాచ్‌ను చివరి వరకూ తీసుకెళ్లారని కొందరు అనుకుంటున్నారు. అయితే, నేడు విజయం సాధించడంపై అభినందనలు అని హర్షా భోగ్లే అన్నారు. కెప్టెన్ గిల్ మాట్లాడుతూ.. మేం బరిలో ఉన్నప్పుడు ఎంతటి లక్ష్యమైనా సురక్షితం కాదని గుర్తుంచుకోవాలి. చివరి మూడు ఓవర్లలో 45 పరుగులు చేయాల్సిన తరుణమది. పెద్ద కష్టమేం కాదు. అలాంటి మైండ్‌సెట్‌తో ఆడాం. గణాంకాల ప్రకారం క్రీజ్‌లోని ఇద్దరు బ్యాటర్లు ఒక్కొక్కరు 9 బంతుల్లో 22 పరుగులు చేస్తే సరిపోతుంది. అందులో ఒకరు ఇంకాస్త దూకుడుగా ఆడితే మరింత సులువుతుంది. ఓవర్‌లో రెండు లేదా మూడు బంతులను ఎటాక్ చేస్తే చాలు. రషీద్ ఖాన్, రాహుల్ తెవాతియా అదే చేశారు. చివరి బంతికి రషీద్ ఖాన్ ఫోర్ కొట్టడం అద్భుతం. గత మ్యాచ్‌లోనూ 50 శాతం వరకు మేం ఆధిపత్యం ప్రదర్శించాం. చివర్లో ఇబ్బంది పడి దానిని కోల్పోయాం. ఈసారి మాత్రం రషీద్ ఖాన్ మ్యాచ్‌ను గెలిపించాడు. అతడు అద్భుతమైన ప్లేయర్. ఇలాంటి క్రికెటర్ ఉండాలని ప్రతి జట్టూ కోరుకుంటుంది" అని గిల్ వ్యాఖ్యానించాడు. మేం బౌలింగ్‌లో కొన్ని పరుగులను అదనంగా ఇచ్చాం. కానీ, బ్యాటింగ్‌లో మాత్రం మా వాళ్లు అద్భుతంగా రాణించారు. చివరికి విజయం సాధించగలిగాం. పవర్ ప్లేలో ఎక్కువ పరుగులు చేయాలని ముందే అనుకున్నాం. ఆ తర్వాత స్వల్ప వ్యవధిలో వికెట్లను కోల్పోవడంతో ఆందోళనకు గురయ్యాం. బ్యాటింగ్ చేయడం ఇక్కడ అంత సులువేం కాదు. చివర్లో మా హిట్టర్లు దూకుడుగా ఆడి పరుగులు రాబట్టారు. ఇలాంటి సమయంలో మాకు ఈ విజయం అత్యంత కీలకం. మున్ముందూ ఇదే ఊపును కొనసాగించేందుకు ప్రయత్నిస్తాం అని సాయి సుదర్శన్ తెలిపాడు.

### సైనిక దళాల ఉపసంహరణకై ఇరు దేశాలు

# చర్చలు జరపాలి

మొదటిపేజీ తరువాయి..

పరిష్కరించాలని చెప్పారు. సరిహద్దు వివాదాల కారణంగా ఇరు దేశాల మధ్య దెబ్బతిన్న సంబంధాలను సాధారణీకరించడంపై ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై డ్రాగన్ కంట్రీ చైనా గురువారం స్పందించింది. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి వ్యాఖ్యలను చైనా గుర్తించిందని అన్నారు.

సుస్థిరమైన చైనా-భారత్ సంబంధాలు ఇరు పక్షాల ఉమ్మడి ప్రయోజనాలకు ఉపయోగపడుతాయని, ఈ ప్రాంతంలో శాంతి, అభివృద్ధికి అనుకూలంగా ఉంటాయని మేము విశ్వసిస్తున్నామని ఆమె అన్నారు. 2020 గాల్వాన్ ఘర్షణ తర్వాత భారత్, చైనాల మధ్య సరిహద్దు సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ ప్రాంతంలో ఇరు దేశాలు కూడా భారీగా సైనిక సిబ్బందిని మోహరించింది. సైనిక దళాల ఉపసంహరణ కోసం ఇరు దేశాలు దౌత్య, సైనిక స్థాయి చర్చలు జరిపాయి. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ.. సరిహద్దు సమస్య, భారత్-చైనా సంబంధాల సంపూర్ణతను సూచించదని, దీనిని ద్వైపాక్షిక సంబంధాల్లో సరైన విధంగా నిర్వహించాలని అన్నారు. న్యూఢిల్లీ, బీజింగ్ దౌత్య, సైనిక మార్గాల ద్వారా సన్నిహిత సంభాషణలు కొనసాగుతున్నాయన్నారు. దీర్ఘకాలిక దృక్పథంతో ఇరు దేశాలు ద్వైపాక్షి సంబంధాలను నిర్వహిస్తున్నాయని, పరస్పర విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, సహకారానికి కట్టుబడి ఉండాలని, విభేదాలను సక్రమంగా నిర్వహించాలని, ద్వైపాక్షిక సంబంధాలను సుస్థిరంగా ఉండేందుకు ఇండియా ఆ దిశగా పనిచేస్తుందని మేము ఆశిస్తున్నామని ఆమె అన్నారు.

# సీబీఐ అరెస్ట్..

మొదటిపేజీ తరువాయి..

జరగనుండగా.. తాజాగా సీబీఐ కస్టడీలోకి తీసుకోవడం సంచలనంగా మారింది. లిక్కర్ స్కాంకు సంబంధించి మనీ లాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితన మార్చి 15న ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆమెను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా.. కోర్టు మార్చి 26 వరకూ ఈడీ కస్టడీకి అప్పగించింది. అనంతరం కస్టడీ గడువు ముగియడంతో కోర్టు కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆమెను తీహార్ జైలుకు తరలించారు. రెండు రోజుల క్రితం మళ్లీ కోర్టులో హాజరు పరచగా.. ఆమె జ్యుడీషియల్ కస్టడీని మరో 14 రోజులు పొడిగించింది. దీంతో ఆమె ఈ నెల 23 వరకూ తీహార్ జైలులోనే ఉండనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో రోజుకో కీలక పరిణామం చోటు చేసుకుంటోంది. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత దాఖలు చేసిన పిటిషన్ ను రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 8న కొట్టేసింది. చిన్న కుమారుడికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 4న తీర్పును రిజర్వ్ చేసింది. అనంతరం ఈ నెల 8న దీనిపై తీర్పు వెలువరించింది. ఇక, ఈ కేసుకు సంబంధించి సీబీఐ అధికారులు కవితను గతంలోనే హైదరాబాద్ లో విచారించారు. ఈడీ కేసులో తీహార్ జైలులో ఉన్న అనంతరం ఆమెను కోర్టు అనుమతితో ఈ నెల 6న ప్రశ్నించారు. తాజాగా, ఆమెను తీహార్ జైలు నుంతి తమ కస్టడీలోకి తీసుకున్నారు.

# దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు



మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి మిరాలం ఈద్గా కు చేరుకుని.. అక్కడి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. 10:30 గంటలకు ప్రార్థనలు ముగియనున్నాయి. బాంబ్ అండ్ డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మరోవైపు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ముస్లిం సోదరుల ప్రార్థనల నేపథ్యంలో మిరాలంమండి ఈద్గా, మాసబ్‌ట్యాంక్ హాకీ గ్రౌండ్ పరిసరాల్లో ఉదయం 8 గంటల నుంచి 11:30 ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. పురానాపూల్, కామాటిపురా, కిషన్‌బాగ్ వైపు నుంచి ఈద్గా వైపునకు వచ్చే వాహనాలను బహదూర్‌పురా క్రాస్‌రోడ్స్ వరకే అనుమతి ఇచ్చారు. ప్రార్థనలకు వచ్చే వారి వాహనాలను జూపార్క్ ఓపెన్ ప్లేస్‌లో పార్కింగ్ చేసుకోవాలని పోలీసులు సూచించారు. శివరాంపల్లి, దానమ్మహట్స్ వైపునకు వచ్చే వాహనాలను దానమ్మహట్స్ క్రాస్‌రోడ్స్ వైపు వరకే వాహనాలకు అనుమతి ఇచ్చారు. వీరికి మోడరన్ సా మిల్, మీరాలం ఫిల్టర్ బెడ్, సూఫీ కార్స్ వద్ద పార్కింగ్ స్థలం కేటాయించారు. కాలాపత్తర్ వైపు నుంచి వచ్చే వాహనాలను మోచీ కాలనీ, బహదూర్‌పురా, శంషీర్‌గంజ్, నవాబ్ సాహెబ్‌కుంట వైపుకు మళ్లించనున్నారు. ప్రార్థనలకు వచ్చే వారికి భయ్యా పార్కింగ్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో స్థలం కేటాయించారు. పురానాపూల్ నుంచి బహదూర్‌పురా వైపునకు వెళ్లే బస్సులను జియాగూడ వైపునకు మళ్లిస్తూ పోలీసులు ఆంక్షలు విధించారు. పవిత్రమైన రంజాన్ మాసం ముగింపు సందర్భంగా ఈదుల్ ఫితర్ జరుపుకోవడం ద్వారా పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. ఈ నెలరోజుల కఠిన ఉపవాసంలో అనుసరించిన సన్మార్గాన్ని యేడాదంతా కొనసాగించాలని మహ్మద్ ప్రవక్త ఆదేశం. ఆ మేరకు అతి పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. పవిత్రత అన్నది ప్రతి మతంలోనూ ఉంటుంది. ఆచార వ్యవహారాలు కూడా ఓ క్రమపద్దతిలో మనిషిని నిలబెడుతాయి. ఇందుకు ముస్లిం ఉపావాసలు సాగించే రంజాన్ ప్రత్యక్ష ఉదాహరణ. ఓ నియమబద్ధమైన జీవితానికి ఇది తార్కారణంగా నిలుస్తుంది. ఇంతటి అల్లాహ్‌తో మన సంబంధాలు మరింత దృఢం చేసుకొనే అవకాశాన్ని రంజాన్ అందించింది. అల్లాహ్‌ను మన్నింపు కోరుకోవడానికీ, మనం ఎలాంటి స్థితిలో ఉన్నామో విశ్లేషించుకోవడానికీ, మన జీవిత లక్ష్యం, మన జీవిత గమ్యం గురించి ఆలోచించడానికీ, దైవాదేశాల ప్రకారం మన జీవితాల్ని చక్కదిద్దుకోవడానికీ అవసరమైన అవకాశాన్ని రంజాన్ మాసం కల్పించింది. ఆ అవకాశాన్ని మనం ఎంతవరకూ ఉపయోగించుకున్నామన్నది ఆలోచించుకోవడానికి ఈ నెల రోజులు ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భగవంతుడి ఆదేశాలను పాటిస్తారు. పవిత్ర రంజాన్ సందర్భంగా నెలరోజులపాటు కఠిన ఉపవాసదీక్ష చేసి ముగించడం ఓ అరుదైన పవిత్ర కార్యక్రమం. ఇది కేవలం ముస్లిం మతంలోనే ఉంది. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజులు ప్రతి ఒక్కరూ దీనిని పవిత్ర కార్యంగా అల్లాహ్ కోసం నియమ నిబంధనలతో పాటించడం బహుశా అరుదైన విశేషమైన ప్రక్రియగా చూడాలి. ఇందులో ఆరోగ్య సూత్రాలూ ఇమిడి ఉన్నాయి. భగవంతుడిపై ప్రేమా ఉంది. కఠిన ఆచారమూ ఉంది. చెడుకు దూరం చేసి.. సత్ప్రవర్తనవైపు నడిపిస్తుంది. ఖురాన్‌లో రోజా అంటే ఉపవాసం ప్రాధాన్యాన్ని అల్లాహ్ వెల్లడించారు. ఇకపోతే ఖురాన్ ఘనమైన రాత్రిలో అవతరింపజేశారు. ఆ రాత్రి ఆత్మ, దైవదూతలు తమ ప్రభువు అనుమతితో ప్రతిఆజ్ఞను తీసుకొని అవతరిస్తారు. ఆ రాత్రి తెల్లవార్లూ పూర్తిగా శాంతి, శ్రేయాలే అవతరిస్తుంటాయి. ప్రవక్త ముహమ్మద్‌కు వినిపించిన దైవవాణి ఇది. మొత్తంగా ఈ నెలరోజులు రంజాన్ దీక్షలు ముగియడంతో ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు.

# తెలంగాణలో హిందూ వ్యతిరేక ప్రచారం



మొదటిపేజీ తరువాయి..

ఉందనే ఓ చర్చ సైతం పొలిటికల్ సర్కిల్‌లో సాగుతోంది. దేశంలో స్థిరమైన పాలన కోసం భాజపాను గెలిపించాలని కేంద్ర మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో ఆయన జీప్ యాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కర్ఫ్యూలు, మతకలహాలు, అవినీతి కుంభకోణాలేనని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ వస్తే.. దేశంలో మళ్లీ కుటుంబ పాలన వస్తుందన్నారు.లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో కిషన్ రెడ్డి జీప్ యాత్ర ప్రారంభించారు. దేశంలో స్థిరమైన పాలన కోసం బిజెపిని గెలిపించాలని కిషన్ రెడ్డి ప్రజలను కోరారు. కాంగ్రెస్ వస్తే కర్ఫ్యూ, మతకలహాలు, అవినీతి కుంభకోణాలు జరుగుతాయని ఆరోపించారు. కాంగ్రెస్ గ్యారంటీల అమలు ఏమైందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ వస్తే.. మళ్లీ కుటుంబపాలన వస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రధానిగా మమతకు అన్ని అర్హతలు ఉన్నాయి

### టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ కీలక వ్యాఖ్యలు

బరాక్‌పూర్,ఏప్రిల్11: తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగతా రాయ్ రాబోయే సార్వత్రిక ఎన్నికలకు కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశ తదుపరి



ప్రధానమంత్రిగా మమతా బెనర్జీకి అన్ని అర్హతలు ఉన్నాయని విశ్వాసం వ్యక్తం చేశారు. "జూన్ 4న ఇది తథ్యం. మమతా 30 మందికి పైగా ఎంపీలతో కీలకంగా మారుతారు. ఆమెకు ప్రధానమంత్రి కావడానికి అన్ని అర్హతలు ఉన్నాయి. 3 సార్లు ముఖ్యమంత్రిగా నిరూపించుకున్నారు" అని సౌగతా రాయ్ చెప్పారు. 76 ఏళ్ల సౌగతా రాయ్ లోక్‌సభకు నాలుగోసారి పోటీ చేస్తున్నారు. కేంద్ర మంత్రిగా పనిచేశారు. "నాకు ఇది నాలుగోసారి.. నేను ఒకప్పుడు బరాక్‌పూర్ నుంచి ఎంపీని కూడా చేశాను. 1977లో తొలిసారి ఎంపీ అయినప్పుడు చరణ్‌సింగ్, మొరార్జీ దేశాయ్ లాంటి పెద్ద పెద్దవాళ్లను చూశాను. ఈరోజుల్లో అలాంటి దిగ్గజాలను మీరు చూడలేరు" అని సౌగతా రాయ్ అన్నారు. "కాలం మారింది.. ఇంతకు ముందు నా మొదటి మాటల్లో లీడర్లను, సీనియర్లను అడిగేవాడిని.. ఇప్పుడు నన్ను గూగుల్ అంకుల్ అని పిలుస్తారు.. యువ ఎంపీలు ఏదైనా తెలుసుకోవాలనుకున్నప్పుడు వచ్చి అడుగుతారు. రామ్ విలాస్ పాశ్వాన్, శరద్ పవార్ వీరు నాతో పనిచేశారు. ఇప్పుడు వారి పిల్లలు నాతో కలసి పనిచేస్తున్నారు. ఇది ప్రజా సేవ, ప్రభుత్వ ఉద్యోగం కాదు.. బీజేపీకి ఈ ఆంక్ష ఉంది, 75 ఏళ్ల తర్వాత వారు క్రియాశీలక రాజకీయాలలో ఉండరు. ఎల్‌కే అద్వానీ లాంటి వారిని తప్పించారు. ఒక వేళ రాజకీయ నాయకుడు తాను మానసికంగా, శారీరకంగా అలసిపోయానని భావిస్తే వారు తప్పుకోవచ్చు. లేదంటే వారు క్రియాశీలక రాజకీయాల్లో ఉండొచ్చు. కానీ ప్రజల ఆమోదం తప్పనిసరి," అని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగతా రాయ్ పేర్కొన్నారు.బెంగాల్‌లో బీజేపీ గెలుస్తుందనే వాదనపై అమిత్ షాను ఉద్దేశించి సౌగతా రాయ్ ఇలా అన్నారు, "బీజేపీకి అభ్యర్థులు దొరకడం లేదు, ఈ రోజు వారికి ఎస్ఎస్ అహ్లూవాలియా దొరికారు. అంతకుముందున్న వ్యక్తి పారిపోయారు. అతను తన నియోజకవర్గంలో ఏమీ చేయలేదని పేరు పొందారు. అతని ప్రయాణం డార్జిలింగ్ నుంచి బుర్ద్వాన్.. ఇప్పుడు అసన్సోల్.. ఇప్పటికీ డైమండ్ హార్బర్‌కు అభ్యర్థి లేరు." "ఇప్పుడు 30 అంటున్నారు కానీ ఎప్పుడో బీజేపీ 35 గెలుస్తుందని అమిత్ షా కచ్చితంగా అంటారు. కానీ వాళ్లకు తెలియని విషయం ఏంటంటే ఆ పార్టీకి అభ్యర్థులు లేరు. ఇది వాస్తవం," అన్నారాయన.

### ట్యాపింగ్‌పై అవసరమైనప్పుడు

# స్పందిస్తాం

మొదటిపేజీ తరువాయి..

సృష్టించింది. ఈ కేసులో ఆనాటి పోలీసు ఉన్నతధికారులు అరెస్ట్ అవగా.. వారి రిమాండ్ రిపోర్ట్‌లో అనేక కీలక విషయలు వెలుగులోకి వచ్చాయి. తాజాగా ఈ వ్యవహారంపై హైదరాబాద్ సీపీ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి మొదటిసారి



స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పారదర్శకంగా విచారణ కొనసాగుతోందన్నారు. సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు వెల్లడిస్తామన్నారు. పొలిటికల్ లీడర్ల నోటీసులపై త్వంలో వెల్లడిస్తామని సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

### స్థిరమైన ప్రభుత్వంతోనే

# అభివృద్ధి సాధ్యం

మొదటిపేజీ తరువాయి..

మోదీ గుర్తుచేశారు. ఉగ్రవాద సామ్రాజ్యం బలపడుతోందని వివరించారు. ఈ సందర్భంగా విపక్షాలపై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.అలాంటి పరిస్థితి ఉండొద్దని పేర్కొన్నారు. గత యూపీఏ హయాంలో నెలకొన్న పరిస్థితులను గురించి మాట్లాడారు. తమ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పేకలిస్తోందని స్పష్టం చేశారు. ఇంట్లో ఉన్న ఉగ్రవాదులను కూడా భద్రతా దళాలు హతమార్చాయని వివరించారు. ప్రధాని మోదీ గురువారం నాడు రిషికేష్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆరు దశాబ్దాల తర్వాత జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశామని ప్రధాని మోదీ వివరించారు. ట్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేశామని పేర్కొన్నారు. లోక్ సభ స్థానాలు, అసెంబ్లీ స్థానాల్లో మహిళ నేతలకు రిజర్వేషన్ కల్పించామని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగితే వన్ ర్యాంక్ వన్ పెన్షన్ అమల్లోకి వచ్చేది కాదని వివరించారు. మాజీ సైనిక ఉద్యోగులకు రూ.500 కోట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటన చేసింది. తమ ప్రభుత్వం ఇప్పటికే రూ.1 లక్ష కోట్లను సైనికుల ఖాతాల్లో జమ చేసిందని మోదీ వివరించారు. ఉత్తరాఖండ్‌కు చెందిన 3500 మంది మాజీ సైనిక ఉద్యోగ కుటుంబాలు ఉన్నాయని వివరించారు. సైనికులకు బు÷-లలెట్ ప్రూఫ్ జాకెట్లను అందజేశామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అత్యాధునికి రైఫిళ్లను సమకూర్చామని ప్రకటించారు. ÷టైర్ ÷÷-లట్స్ అందజేశామని ప్రధాని మోదీ వెల్లడించారు. తమ హయాంలో జాతీయ రహదారుల అభివృద్ధి చేశామని, టన్నెల్స్ మెరుగుపరిచామని పేర్కొన్నారు.

### షబ్బీర్ అలీ నివాసానికి

# సిఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

నిలుస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.ఈ మేరకు ఒక ప్రకటనలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ కుటుంబ సభ్యులు సీఎం రేవంత్ కు ఘన స్వాగతం పలికారు. అక్కడ షబ్బీర్ అలీ, ఇతర ముస్లిం పెద్దలకు సీఎం పండుగ శుభాకాంక్షలు చెప్పారు సీఎం. వేడుకల్లో భాగంగా అందరితో కలిసి విందు ఆరగించారు సీఎం రేవంత్ రెడ్డి.అనంతరం సిఎంరేవంత్ రెడ్డి ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. సాయంత్రం హస్తినలో కాంగ్రెస్ ముఖ్య నేతలతో భేటీకానున్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 3 ఎంపీ సీట్లలో అభ్యర్థుల ఖరారుపై ఢిల్లీ పెద్దలతో చర్చ చేయనున్నారు. మొత్తం 17 స్థానాలకు ఇప్పటివరకు 14 సీట్లలో అభ్యర్థులను ప్రకటించింది హైకమాండ్. ఇక ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్ సీట్లలో అభ్యర్థుల ఎంపికపై పార్టీ లీడర్లతో రేవంత్ చర్చిస్తారని తెలుస్తోంది.

### ప్రధానిగా మమతకు అన్ని అర్హతలు ఉన్నాయి

బరాక్‌పూర్,ఏప్రిల్11: తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగతా రాయ్ రాబోయే సార్వత్రిక ఎన్నికలకు కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశ తదుపరి ప్రధానమంత్రిగా మమతా బెనర్జీకి అన్ని అర్హతలు ఉన్నాయని విశ్వాసం వ్యక్తం చేశారు. "జూన్ 4న ఇది తథ్యం. మమతా 30 మందికి పైగా ఎంపీలతో కీలకంగా మారుతారు. ఆమెకు ప్రధానమంత్రి కావడానికి అన్ని అర్హతలు ఉన్నాయి. 3 సార్లు ముఖ్యమంత్రిగా నిరూపించుకున్నారు" అని సౌగతా రాయ్ చెప్పారు. 76 ఏళ్ల సౌగతా రాయ్ లోక్‌సభకు నాలుగోసారి పోటీ చేస్తున్నారు. కేంద్ర మంత్రిగా పనిచేశారు. "నాకు ఇది నాలుగోసారి.. నేను ఒకప్పుడు బరాక్‌పూర్ నుంచి ఎంపీని కూడా చేశాను. 1977లో తొలిసారి ఎంపీ అయినప్పుడు చరణ్‌సింగ్, మొరార్జీ దేశాయ్ లాంటి పెద్ద పెద్దవాళ్లను చూశాను. ఈరోజుల్లో అలాంటి దిగ్గజాలను మీరు చూడలేరు" అని సౌగతా రాయ్ అన్నారు. "కాలం మారింది.. ఇంతకు ముందు నా మొదటి మాటల్లో లీడర్లను, సీనియర్లను అడిగేవాడిని.. ఇప్పుడు నన్ను గూగుల్ అంకుల్ అని పిలుస్తారు.. యువ ఎంపీలు ఏదైనా తెలుసుకోవాలనుకున్నప్పుడు వచ్చి అడుగుతారు. రామ్ విలాస్ పాశ్వాన్, శరద్ పవార్ వీరు నాతో పనిచేశారు. ఇప్పుడు వారి పిల్లలు నాతో కలసి పనిచేస్తున్నారు. ఇది ప్రజా సేవ, ప్రభుత్వ ఉద్యోగం కాదు.. బీజేపీకి ఈ ఆంక్ష ఉంది, 75 ఏళ్ల తర్వాత వారు క్రియాశీలక రాజకీయాలలో ఉండరు. ఎల్‌కే అద్వానీ లాంటి వారిని తప్పించారు. ఒక వేళ రాజకీయ నాయకుడు తాను మానసికంగా, శారీరకంగా అలసిపోయానని భావిస్తే వారు తప్పుకోవచ్చు. లేదంటే వారు క్రియాశీలక రాజకీయాల్లో ఉండొచ్చు. కానీ ప్రజల ఆమోదం తప్పనిసరి," అని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగతా రాయ్ పేర్కొన్నారు.బెంగాల్‌లో బీజేపీ గెలుస్తుందనే వాదనపై అమిత్ షాను ఉద్దేశించి సౌగతా రాయ్ ఇలా అన్నారు, "బీజేపీకి అభ్యర్థులు దొరకడం లేదు, ఈ రోజు వారికి ఎస్ఎస్ అహ్లూవాలియా దొరికారు. అంతకుముందున్న వ్యక్తి పారిపోయారు. అతను తన నియోజకవర్గంలో ఏమీ చేయలేదని పేరు పొందారు. అతని ప్రయాణం డార్జిలింగ్ నుంచి బుర్ద్వాన్.. ఇప్పుడు అసన్సోల్.. ఇప్పటికీ డైమండ్ హార్బర్‌కు అభ్యర్థి లేరు." "ఇప్పుడు 30 అంటున్నారు s

## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



రామకృష్ణాపూర్, ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి):

రామకృష్ణాపూర్ పట్టణంలో రాజీవ్ చౌక్ వద్ద మహాత్మా జ్యోతిబా పూలే 197 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతిబా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సంస్క ర్త, సామాజిక తాత్వికుడు, సమ సమాజ స్థాపనకై అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి పూలే అని అన్నారు. బాల బాలికల విద్యా స్త్రీల హక్కులకై పోరాడి కుల వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమం చేసి బడుగు బలహీన వర్గాల ప్రజల బానిసల విముక్తి కొరకు పోరాటం చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. రైతుల సమస్యల కోసం ప్రభుత్వ పెద్దలతో రాజీలేని పోరాటం చేసి రాజకీయ పాలన సమావేశాల్లో ప్రజా సమస్యలపై గల మెత్తాడన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కృషి చేయడం అనే మహోన్నత ఆశయాన్ని 20 పోశతాబ్దంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను సైతం స్ఫూర్తిగా తీసుకొని కొన సాగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, అధికార ప్రతినిధి వడ్నాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు మహంకాళి శ్రీనివాస్, నీలం శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత బహుజన ఐక్య వేదిక జిల్లా కోఆర్డినేటర్ కలిగిరి కనకరాజు, సంఘ బుచ్చయ్య, బత్తుల వేణు, గోపతి బానేష్, మహిళా నాయకురాలు సునీత, కమల తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే మహనీయులకు ఇచ్చే ఘనమైన నివాళి

- సంకె రవి, సీపీఎం జిల్లా కార్యదర్శి



ప్రజాజ్యోతి ఏప్రిల్ 11(చెన్నూరు)

చెన్నూరు మండలంలోని అంగ్రాజ్ పల్లి గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి మాట్లాడుతూ, నిమ్న కులాల అభివృద్ధికి మహనీయుల త్యాగం మరువలేనిదని వారి ఆశయా లను కొనసాగించుటకై భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని ఆయన అన్నారు. మనస్మృతిని అమలు చేస్తున్న బీజేపీ ని వచ్చే ఎన్నికల్లో ఓడించినప్పుడే మహనీయులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బోడెంకి చందు, నాయకులు రాతిపల్లి నాగేష్, నాయకు రాలు కరింభీ, సంకె రాజ కుమారి, గ్రామవాసులు సరిత, అరుణ, రాజక్క తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



మందమర్రి , ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి) :

మందమర్రి మండల వ్యాప్తంగా గురువారం రంజాన్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సిఈఆర్ క్లబ్, విద్యానగర్ లోని ఈద్గా వద్ద జరిగిన రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ముస్లిం కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అల్లా దయ వల్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎండి. మునీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్, పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



మందమర్రి , ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి) :

మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లు పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే గొప్ప సంఘ సంస్కర్త, అభ్యుదయ వాది అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేశారని అన్నారు. సామాజిక సమానత్వం, సమరసత కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతీబా పూలే ఆలోచనలను ఆచరిస్తూ, ఆయన అడుగుజాడల్లో నడవటమే మనం ఆయనకిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాం సుందర్, బెక్కం ప్రసాద్, ఇచ్చినూరి రవీందర్, గోలే అశోక చక్రవర్తి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మతసామరస్యాన్ని ఆధ్యాత్మికతను చాటే పండుగ రంజాన్

### మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్

### చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి):



పరమత సహనాన్ని మతసామరస్యాన్ని ఆధ్యాత్మికతను చాటే పవిత్రమైన పండుగ రంజాన్ అని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని రామ కృష్ణాపూర్ పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ దగ్గర ఈద్గాలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలందరు 30 రోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ జరుపుకునే పెద్ద పండుగ అని, మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని అన్నారు. అల్లా దీవెనలతో ప్రజలకు సకల శుభాలు కలగాలని కోరుకుంటున్నామని అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మందమరి సిఐ కే శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబ్దుల్ అజీజ్, అక్బర్ అలీ, సలీం, షఫీ, పాషా, ఆరిఫ్, దాహెర్ కాజా, షరీఫ్, గౌస్ అన్ని మసీ దుల ఇమామ్ లు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# బిజెపి నాయకత్వం నచ్చక పలువురు నాయకులు పార్టీకి రాజీనామా

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి):



రామకృష్ణాపూర్ పట్టణంలో గురువారం పలువురు బిజెపి నాయకులు బిజెపి నాయ కత్వం నచ్చక వారి పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నామని అన్నారు. ఇందులో పట్టణ బీసీ మోర్చా అధ్యక్షుడు వీరమల్ల రాజయ్య ( పాలరాజు), ప్రధాన కార్యదర్శి సాట్లపురి శివ, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు బంగారు ప్రసా ద్, కార్యదర్శి భూపతి అప్పలరాజు, 65వ పోలింగ్ బూత్ అధ్యక్షుడు ఉప్పులేటి నరసిం గం, ప్రధాన కార్యదర్శి ఉప్పలేటి రాజమల్లు, 81 వ పోలింగ్ బూత్ అధ్యక్షుడు జడ పర్వతాలు వీరితోపాటు సుమారు 200 మంది కి బిజెపి పార్టీని వీడుతున్నామని తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీలో ఈమధ్య జరిగిన ఎన్నికలలో చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ విష యంలో గానీ, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో విషయంలో పార్టీలో కష్టపడిన వారికి టికెట్ ఇవ్వకుండా డబ్బులకు అమ్ముకుంటున్నారని, ఒక సిద్ధాంతం కలిగిన పార్టీ అని చెప్పుకునే బిజెపిని ప్రజలు ఎలా నమ్మి ఓట్లు వేస్తారని అన్నారు. దేశంలో బిజెపి పార్టీ నాడు నాయకత్వానికి, నేడు నాయకత్వానికి చాలా తేడా ఉందని అన్నారు. నాటి బిజెపి పార్టీ సిద్ధాంతంతో నడిస్తే నేడు పార్టీ సిద్ధాంతాలను విస్మరించే విధంగా దేశ రాజకీయాలు ఉన్నాయన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వంలో పది సంవత్సరాల పరిపాలనలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయిందని, గత కాంగ్రెస్ పార్టీ హయాంలో 60 ఏళ్ల పాలనతో పోల్చుకుంటే 10 శాతం ఉద్యోగాలు కూడా బిజెపి పార్టీ దేశంలో ఇవ్వలేకపోయిందని, ఫ్యాక్టరీల ను వివిధ సంస్థలను ప్రైవేటీకరణ చేసి యువత ఆశలను నిరాశ పరుస్తుందని, నిత్యవసరకులు ఇతర వస్తువుల పైన విపరీత మైన పన్నులు వేస్తూ పేద మధ్యతరగతుల వారి మీద అధిక భారం మోపుతున్నారని దుయ్యబట్టారు. రానున్న కాలంలో పేద మధ్య తరగతిల కుటుంబాలు ఈ దేశంలో సంతోషంగా ఉండాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అది సాధ్యమవుతుందని ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన దేశానికి ఒక ఆదర్శనీయంగా కాంగ్రెస్ పథకాలు నిలుస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేద మధ్యతరగతులకు మేలు చేసే విధంగా ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీలో ఏప్రిల్ 12 శుక్రవారం రోజున చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఆయన చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు పత్రికా ముఖంగా తెలియజేశారు.

### ప్రజలందరూ సాంఘిక విప్లవ సూర్యుడు మహాత్మ జ్యోతిరావు పూలే

# అడుగుజాడల్లో నడవాలి : నిర్మల్

ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి )



నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ సంఘ భవ నంలో దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెలుమల ప్రభాకర్ సభ అధ్యక్షతన మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. . ఈ సందర్భంగా ప్రధాన వక్త గ విచ్చేసిన సామా జిక అధ్యయన విశ్లేషకులు ఆకుల సుదర్శన్ మాట్లాడుతూ పూర్వ కాలంలో సామాజిక ఉద్య మ కారుడు అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త అని భారత జాతిపిత చదువుల తండ్రి మహాత్మ జ్యోతి రావు పూలే అన్నారు. ఆంగ్లేయులు, అగ్రవర్ణ భూస్వా మ్య పెత్తందారులు ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా వారిని కుల వివక్షత బానిసత్వం. అవమానాలు హింసలు అంటరానితనం మూఢనమ్మకాలు అస్పృశ్యత చదువు సంస్కారం తెలియని ప్రజలను అనేక ఇబ్బందులు పెట్టారని తెలిపారు .చదువు సంస్కారం తెలియని ప్రజలకు విద్యా ను అందించాలని తన భార్య సావిత్రి భాయిపూలే ద్వారా మొట్ట మొదటి పాఠశాలను ఏర్పాటు చేశారని చెప్పారు. మహిళలకు, ప్రజలకు చదువు సంస్కారం తెలియని వారిని చైతన్య వంతులను చేయడానికి ఎంతో కృషి చేశారని, వారిని ముందుకు నడిపి ంచిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. దేశానికి ప్రజలకు వారు చేసిన సేవలు మరువలేని వన్నారు. నేటి తరం వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు అంబెద్కర్ యువ జన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి, జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్, పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కత్తి నవీన్ , జైల లింగయ్య, సలహాదారులు బొడ్డు లక్ష్మణ్, ఎలు మల రాజేశ్వర్ , పడిగెల రాజేశ్వర్ , ముడుసు సత్యనారాయణ, మెరుగు రాజన్న, ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సామెర్ల రాజన్న, జిల్లా అధ్యక్షులు దౌడ రాములు, కార్యదర్శులు దేవత గంగాధర్, మొయినుద్దీన్, బీసీ సంఘాల నాయకులు యాటకారి సాయన్న, విజయ్ కుమార్, నిమ్మ గణేష్, బక్కన్న , కమ్యూనిస్టు వామపక్షాల నాయకులు దుర్గం నూతన్ కుమార్, జి కిషన్ కుమార్ , ఆర్ రామ లక్ష్మణ్ , డి పోశెట్టి , లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు అశోక్ నాయక్, రాథోడ్ బాన్సీలాల్, రోహిదాస్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసం ప్రత్యేకంగా సరస్వతి కెనాల్ నుండి విడుదల చేసిన నీటిని రైతులు సద్విని యోగం చేసుకోని పంటలను కాపాడుకోవాలి.

**డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు.**

నిర్మల్ ఏప్రిల్ 11 ( ప్రజాజ్యోతి )

సరస్వతి కెనాల్, సదర్ మాట్ ఆయకట్టు రైతుల కోసం ప్రత్యేకంగా విడుదల చేసిన నీటిని రైతులు సద్వినియోగం చేసుకొని పంటలను కాపాడుకోవాలని నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు తెలిపారు.జిల్లా డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు మాట్లాడుతూనిర్మల్ జిల్లాలోని సరస్వతి కెనాల్ మరియు సదర్ మార్ట్ ఆయకట్టు రైతుల యాసంగి పంటలు నీరు లేక ఎండిపోవడాన్ని తాను గమనించి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని,నీటి పారుదల శాఖ చీఫ్ సెక్రటరీ రాహుల్ బొజ్జని ప్రత్యేకంగా కలిసి సదరు రైతుల పరిస్థితిని తెలియజేసి నీటిని విడుదల చేయాల్సిందిగా కోరినట్లు, దానికి స్పందించిన మంత్రివెంటనే నీటిని విడుదల చేశారని, తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పంటలను కాపాడుకోవాలని సూచించారు.రైతులకు నీటిని విడుదల చేయడంలో స్థానిక ఎమ్మెల్యే పాత్ర ఏమీ లేదని, అయినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే నీటిని విడుదల చేసినట్లుగా చెప్పుకుంటున్నారని, రాజకీయంగా ఇంతకంటే దిగజారుడుతనం లేదనిఅన్నారు.

## ఈనెల 13న జరగబోయే సిపిఎం జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయండి.



నిర్మల్ ఏప్రిల్ 11 ( ప్రజాజ్యోతి )

సిపిఎం నిర్మల్ జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన కుమార్ అన్నారు. సిపిఎం జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం 13 తేదీ నాడు నిర్మల్ పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించబడు తుందని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు కామ్రేడ్ పి జ్యోతి హాజరవుతున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా ఇన్చార్జి కామ్రేడ్ అడివయ్యా కూడా హాజరవుతున్నారు. ఈ సమావేశాలకు సిపిఎం జిల్లా కార్యకర్తలు, శాఖ కార్యదర్శి హాజరై జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నాం. ఈ సమావేశాలలో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం అను సరించే రాజకీయ విధానంపై మాట్లాడనున్నారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుంది. సకాలంలో కార్యకర్తలు హాజరై జయప్ర దం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్. పట్టణ నాయకులు డిపోశెట్టి చందుల సాయికిరణ్ లు కోరారు.

## ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



మందమర్రి , ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి) :

మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి వేడుకలను మందమర్రి ఏరియా వర్క్ షాప్ పై గురువారం ఘనంగా నిర్వహించారు. వర్క్ షాప్ డివైజి ఎం నాగరాజు నాయక్, ఏఐటీయుసీ బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షులు భీమనాధుని సుదర్శన్, సామాజిక బహుజనవాది గొడిశల శ్రీహరి లు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాలను, అట్టడుగు వర్గాల ప్రజలను చైతన్యం చేస్తూ ఎన్నో ఉద్యమాలు చేశారని, పూలే సేవలు మరువలేనివని, వారి ఆశయాలను భవిష్యత్ తరాలు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ ఇంజనీర్లు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, సత్య గౌడు, నాగుల శ్రీనివాస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ములకలపల్లి వెంకటేశ్వర్లు,తోట వెంకటస్వామి, వర్క్ షాప్ పిట్ కార్యదర్శి సిహెచ్ పి శర్మ, యూనియన్ నాయకులు పెద్దపెల్లి భాణయ్య, కంది శ్రీనివాస్, పారుపల్లి రాజేశం, ప్రోగ్రాం ఆర్గనైజర్ ఎగేటి రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



మందమర్రి , ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి) :

మందమర్రి మండల వ్యాప్తంగా గురువారం రంజాన్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సిఈఆర్ క్లబ్, విద్యానగర్ లోని ఈద్గా వద్ద జరిగిన రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ముస్లిం కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అల్లా దయ వల్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎండి. మునీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్, పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథ్ కు విమర్శించే అర్హత లేదు



మందమర్రి , ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి) :

కాకా కుటుంబాన్ని విమర్శించే అర్హత ఎర్రబెల్లి రఘునాథ్ కు లేదని మందమర్రి పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొత్కు సుదర్శన్ అన్నారు. గురువారం మందమర్రి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కాకా వెంకటస్వామి కుటుంబం 70 ఏళ్లుగా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఎనిమిది సంవత్సరాల క్రితం మంచిర్యాలకు వచ్చిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్ బుధవారం ప్రెస్ మీట్ పెట్టి కాక కుటుంబం గురించి అనవసర మాటలు మాట్లాడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎండి ఆఫీస్, ఆలం శంకర్, ఆకుదారి శ్రీనివాస్, పోలు శ్రీనివాస్, కడలి శ్రీనివాస్ రావు, సోతుకు ఉదయ్, జమాల్పురి నర్సోజి, తాడగొని కనకయ్య, మాయ లింగయ్య, ముద్ర కోల కొమురయ్య, బండరీ శివ, ఎల్లాకుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ యువజన సంఘంఆధ్వర్యంలో

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



నేరడిగొండ ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)

మండలంలోని గుత్పాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని యువజన సంఘం సభ్యులు పేర్కొన్నారు, ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు, అనంతరం సంఘ సభ్యులు మాట్లాడుతూ నిజమైన మహాత్ముడు,నవయుగ వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే పుట్టిన రోజు ఏప్రిల్ 11 జన్మించారు, ఆయన జన్మదిన రోజును దేశంలో బోధిసత్వ బాబాసాహెబ్ డా.బి ఆర్ అంబేద్కర్,తన ముగ్గురు గురువుల్లో మహాత్మా జ్యోతిరావు పూలే కూడా ఒక గురువుగా స్వీకరించారని పూలే-అంబేద్కర్ ల భావజాలం కలిసిందే అంబేద్కరిజం, అని చదువుల తల్లి సావిత్రి బాయి పూలే సహకారం వల్ల నేడు భారత్ లో విద్య విలువలు పెరగాయని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దావుల దినేష్,ప్రధాన కార్యదర్శి లింగంపెల్లి సురేష్,కోశాధికారి ఉడుగుల అభిలాష్,కార్యదర్శి ఒడ్డెపెల్లి సురేష్,సింగరం లస్మన్న,భోగి రాజేందర్,ఉడుగుల గంగయ్య ,దావుల శ్రీనివాస్,ఉడుగుల,సిద్దార్థ,కొండ రాజేందర్,పసుపుల శ్రీకాంత్, గుమ్మల అరుణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో ఏదైనా సాధించవచ్చు



మానవపాడు, (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 11,

**- రిటైర్డ్ ఎంపీడీవో ఫారూఖ్ హుస్సేన్**

కులం మతం అనేది చదువుకు ఉండదని... చదువు కుంటే ఏదైనా సాధించవచ్చని రిటైర్డ్ ఎంపీడీవోఫారూక్ హుస్సేన్ అన్నారు. రంజాన్ పండుగ అనంతరం జామియా మసీదు ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో ముందుగా రిటైర్డ్ ఎంపీ డీవో ఫారక్ హుస్సేన్, ఈ మధ్యకాలంలో ప్రభుత్వ ఉద్యోగుల్లో కొలువు సాధించిన నర్సింగ్ ఆఫీసర్లు మహ మ్మద్ ముర్తుజా, మహమ్మద్ సాదిక్, ఉపాధ్యా యుడు సద్దాం, విద్యుత్ ఉద్యోగి దాదాభాషకు అల్ ఖైద్ కమి టీ సభ్యులు, మత పెద్దలుడాక్టర్ అబ్దుల్ అజీమ్, మహ మ్మద్, పైల్వాన్, చాంద్, శాలం, డాక్టర్ హుస్సేన్, హాజీ భాషలు వీరిని ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఉద్యోగ రీత్యా ప్రతి ఒక్కరికి రిటైర్మెంట్ అనేది తప్పని సరి అని... ఉద్యోగం సాధించిన వారు రాబోయే తరానికి ఉపయో గకరంగా ఉండే విధంగాసమాజ అభి వృద్ధి కోసం... రాష్ట్ర బాబు కోసం తమ విధులను నిర్వ హించా లన్నారు. కుల మతాలకు అతీతంగా జీవిస్తూ.. చదువుతో ఏదైనా సాధ్య మనిఈ సమావేశ వేదికతో తెలుస్తుందని మత పెద్దలు తెలిపారు. ఉద్యో గాలు సాధించిన వారిలో ఉర్దూ స్కూల్లో చిన్నపాటి చదువును కొనసాగించిపై చదువులను తెలుగు మీడియం ఆపై చదువులను ఇంగ్లీష్ మీడియం చదివి ఉద్యోగాలు సాధించడం చాలా సంతోషమన్నారు. అ నంతరం రంజాన్ మాసంలో 30 రోజులపాటు నమా జ్ పూర్తి ఖురాన్ చదివి అందరి సుఖశాంతుల కోసం ప్రత్యేక దు వా చేసిన ఆఫీస్ అబ్బాస్ ను కూడా మత పెద్దలు ఘన ంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో మసీదు ముత్త వల్లిమహ బూబ్ పాషా, కలీం చోటా చాంద్, హర్షద్ ఇబ్రహీం రహమత్ షాలిబాషా, చోటు, అన్వర్ హబీబ్, యూత్ కమిటీ అధ్యక్షుడు అన్వర్ తదితరులు ఉన్నారు.



# ఘనంగా రంజాన్ వేడుకలు



**-ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు**

**-సామూహిక ప్రార్థనల్లో మత పెద్దల సందేశం**

**శుభాకాంక్షలు తెలిపిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి,ఎమ్మెల్యే. మేఘా రెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్11(ప్రజాజ్యోతి):

నెల రోజులుగా ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లింలు సౌభ్రాతృత్వం,ఆనందం వెల్లివిరిసే రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో గురువారం ఘనంగా నిర్వహిం చారు.కొత్త బట్టలు ధరించి వనపర్తిలోని ఈద్గాల వద్దకు వాహనాలు,కాలినడకన పెద్ద సంఖ్యలో చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు ఇచ్చిన సందేశాన్ని ఆలకించారు. అలాగే సమాధులపై పూలు చల్లి తమ పూర్వీకులకు నివాళులు అర్పించారు. బంధువులు, స్నేహితులను ఆలింగనం చేసుకొని ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. ఇళ్లలో బంధుమిత్రులకు విందులు ఏర్పాటు చేసి మైత్రి భావాన్ని చాటుకున్నారు.ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వనపర్తిలోని గాంధీ చౌక్ నుంచి బాలనగర్ వెళ్లే దారిలో రాకపోకలు మళ్ళించి,పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నాయకులు**

రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వనపర్తిలోని హైదరాబాద్ రోడ్డు వైపు ఉన్న ఈద్గాను రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు చిన్నా రెడ్డి సందర్శించి ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వనపర్తి ఈద్గా ,శ్రీని వాసపురంలోని "బిలాల్" మసీద్ ఈద్గాలను ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి సందర్శించి, ముస్లిం సోదరులకు రంజాన్ శుభా కాంక్షలు తెలిపారు.అలాగే అఖిల పక్ష ఐక్య వేదిక నాయకులు, బీజేపీ నాయకులు ఈద్గా వద్ద వేరువేరుగా ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు.



## మహ్మద్ ప్రవక్త బోధనలను ఆచరిద్దాం

మహబూబ్ నగర్ ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి బ్యూరో )

మహ్మద్ ప్రవక్త బోధనలను ఆచరిద్దాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. గురు వారం పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మహ బూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని, న్యూగంజ్ ఈద్గా దగ్గర ఏర్పాట్ల చేసిన వేదిక వద్ద ముస్లిం సోదరులను కలిసి ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీడి యాతో ఆయన మాట్లాడుతూ నేడు ఎంతో శుభదినం అని, ప్రజలంతా రంజాన్ పండుగను కుల మతాలకు అతీతంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది అని, అన్ని మతాల పండుగలను ఐక్యతకు చాటే విధంగా జరుపుకో వాలని, అందరం ఐక్యమత్యం చాటుతూ సంతో షంగా జీవించాలని ఆయన ఆకాంక్షిం చారు. రంజాన్ పండుగ అంటేనే క్రమశిక్షణ, దాతృ త్వం, ధార్మిక చింతనల కలయికు చిహ్నం అని అన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ వైస్ చైర్మ న్ షబ్బీర్ అహ్మద్, ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి, డికె అరుణ, శ్రీనివాస్ గౌడ్, మన్నె జీవన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ఎన్ పి వెంకటేష్, ఎపి మిథున్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సిజె బెనహర్, మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, అవేజ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలి, రాజేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



## తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే

**ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్11(ప్రజాజ్యోతి):

భారతదేశంలో అక్షర జ్ఞానం అందరికీ కావాలని ఆకాంక్షించిన తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం పూలే జయంతి సందర్భంగా వన పర్తి పట్టణంలోని ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో ఆయ న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యురాలైన తన భార్య సావిత్రిబాయ్ కి చదువు చెప్పించి, ఆమెను తొలి మహిళా ఉపాధ్యాయు రాలిగా చేసి న ఘనత జ్యోతిరావు పూలే కు దక్కింది అన్నారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ పక్కన అధ్యక్షులు చీర్ల చందర్, మండల యువజన అధ్యక్షులు రవి కిరణ్, ఖిల్ల ఘణపురం సింగిల్ విండో డైరెక్టర్.సాయి చరణ్ రెడ్డి, చీర్ల శేఖర్, మనీగిళ్ల తిరుపతిరెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):

ముస్లింల పవిత్ర పండుగ అయిన రంజాన్ పండుగ వేడుకల్లో గురువారం మఖ్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో బిఆర్ఎస్ నాయకుడు అన్వర్ హుస్సేన్ నిర్వహించిన వేడుకలో మాజీ శాసన సభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ను ముస్లిం మైనార్టీలు శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని మతాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆ అన్నను మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు చెప్పారు మతసామరాషానికి రంజాన్ పండుగ ఒక సూచికని ఆయన తెలియజేశారు ప్రతి ఒక్కరికి ఆయన పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అంతకుముందు మఖ్తల్ పట్టణంలోని ఈదిగా దగ్గర జరిగిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహా గౌడ్ పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్త, మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి,రాజుల ఆశిరెడ్డి,మొగిలిప్ప,మహిమూద్,బండారి ఆనంద్, అశోక్ కుమార్ గౌడ్,ఎలిగండ్ల బాలప్ప, వనకరి రాజు, జయనంద్, గాలిరెడ్డి, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# మబ్బు గుట్ట మాయం

**పట్టా భూమిలో అనుమతి ప్రభుత్వ భూమి నుంచి మట్టి తరలింపు**

**-దెబ్బతింటున్న పర్యావరణ సమతౌల్యం**

**-మట్టి దొంగలను పట్టించుకోని అధికారులు**



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):

చెరువులు, కుంటలతోపాటు మట్టి దొంగలు గుట్టలను సైతం వదలడం లేదు. రాత్రి పగలు తేడా లేకుండా జేసీబీలతో తవ్వి టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో పెద్ద పెద్ద గుట్టలు సైతం కనుమరుగ వుతున్నాయి.పట్టా, ప్రభుత్వ భూమి అనే తేడాలేకుండా మట్టి కనిపిస్తే చాలా మాయం చేస్తున్నారు.ఈ తతంగమంతా అధికారుల కళ్లముందే జరుగుతున్నా చూసిచూడనట్లు వ్యవ హరిస్తుండటంతో అనుమానులు వ్యక్తమవుతు న్నాయి.రోజు రోజుకు వనపర్తి జిల్లా కేంద్రం విస్తరిస్తుండటంతో వెంచర్లకు,ఇళ్లలో భరంతి నింపేందుకు ఈ మట్టి అవసరం. దీంతో అక్రమ వ్యాపారులు మట్టిని తరలించేందుకే జేసిబిలు, టిప్పర్లు, ట్రాక్టర్లను కొనుగోలు చేశారంటే ఈ వ్యాపారం ఏ స్థాయిలో జరుగుతుందో ప్రత్యేక ంగా చెప్పనక్కర్లేదు.అంతేకాకుండా రోడ్ల మరమ్మతు పనులు చేజిక్కించుకున్న కాంట్రాక్టర్లు చెరువు, కుంటలు, గుట్టలు అక్రమంగా తవ్వేస్తూ. ..దర్జాగా మట్టి దోపిడికి పాల్పడుతు న్నారు. వనపర్తి శివారులోని శ్రీనివాసపురంలో సహజ సిద్ధంగా వెలసిన మబ్బు గుట్టపై అక్రమార్కుల కన్ను పడింది.ప్రైవేట్ భూమి 38 సర్వే నెంబర్ లో అనుమతి తీసుకొని మబ్బు గుట్ట ప్రభుత్వ సర్వే నెంబర్ 55 నుంచి అక్రమంగా మట్టిని తరలించుకుపోతున్నారు. పట్టా భూమి నుంచి అనుమతి ప్రభుత్వ భూమి నుంచి మట్టి తరలింపు వనపర్తి శివారులోని శ్రీనివాసపురం పరిధిలో గల సర్వే నెంబర్ 38పట్టా భూమిలో ఈ నెల 6నుంచి 20వరకు మట్టి తరలించేందుకు అను మతి తీసుకున్నారు. కానీ మబ్బు గుట్ట సర్వే నెం బర్ 55 ప్రభుత్వ స్థలం నుంచి మట్టిని జేసిబి సహాయంతో ట్రాక్టర్ల ద్వార అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా అక్రమంగా జేసిబి సహాయంతో పదుల సంఖ్యలో ద్వారా మట్టిని తరలిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం పట్టించు కోవడం లేదు.దీనిపై జిల్లా మైనింగ్ అధికారి గోవింద రాజును వివరణ కోరగా...38సర్వే నెంబర్లో అనుమతి ఇవ్వడం జరిగిందని,( ప్రభు త్వ స్థలం నుంచి మట్టిని అక్ర మంగా తరలిస్తే చర్యలు తప్పవు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

మహబూబ్ నగర్ ఏప్రిల్11 ( ప్రజా జ్యోతి బ్యూరో )



జిల్లా వ్యాప్తంగా ముస్లిం సోద రులు ఘనంగా రంజాన్ పర్వది న వేడుకలు జరుపుకున్నారు. ఉపవాసాలు, ప్రార్థనలు, దాన ధర్మాలతో నెలరోజుల పాటు నియమనిష్ట లతో గడిపిన ముస్లి ంలు గురు వారం రంజాన్ పర్వ దినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకొ న్నారు. స్థానికంగా ఉన్న ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు .బుధవారం రాత్రి నెలవంక దర్శనంతో ముస్లింలకు పవిత్ర మాసం రంజాన్ ముగిసింది. నెల రోజుల ఉపవాసాల అనంతరం ముస్లిం సోద రులు రంజాన్ పండుగను గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనం గా జరుపుకున్నారు. రంజాన్ మాసం ముగింపు సందర్భంగా జిల్లాలో అన్ని మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మత గురువుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. రంజాన్ పండుగను పురస్క రించుకొని కొత్త దుస్తులు ధరించి చిన్నా పెద్దా అందరూ మసీదులకు చేరుకున్నారు.

## సర్వ మతాల ఐక్యతకు,పవిత్రతకు త్యాగానికి చిహ్నమని రంజాన్ పండుగ చిహ్నం

**: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):

సర్వ మతాల ఐక్యతకు రంజాన్ పండుగ పవిత్రతకు,త్యాగానికి చిహ్నమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీలోని రాయచూరు రోడ్డు సమీపంలో ఉన్న ఈద్గాల్లో మైనార్టీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంజాన్ సందర్భంగా మత పెద్దలు ఖురాన్ ప్రవచనాలు వినిపించారు. రంజాన్ నెల అంటేనే పవిత్రమైన ప్రేమకు,మానవత విలువలకు గుర్తింపు పొందిన మాసంగా భావించి ప్రతి మైనార్టీ భక్తి శ్రద్ధలతో కఠినమైన ఉప వాస దీక్ష చేసి శాంతియుతమైన సుఖజీవితం ఇవ్వమని అల్లాను వేడుకున్నారు.ప్రార్థనల అనంతరం అనంతరం ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. రంజాన్ వేడుకల్లో మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పాల్గొని మత పెద్దలను,మైనారిటీ నాయకులను, యువకులను కలుసుకొని ఈద్ ముబారక్ (రంజాన్ పండుగ శుభాకాంక్షలు) తెలియజేశారు. ఈ సందర్భంగా మఖ్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. రంజాన్ పండుగ పవిత్రతకు,త్యాగానికి చిహ్నమని అన్నారు. రంజాన్ మాసంలో 30 రోజులు క్రమం తప్పకుండా ఆచరించే ఉపవాసం, దైవ ప్రార్థనలు, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయన్నారు. భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా ఎదగడానికి కులమతాలకు అతీతంగా అందరూ సోదరభావంతో ముందుకు వెళ్తుండడమే కారణమని అన్నారు. తనకు రాజకీయంగా అండదండగా ఉన్న ముస్లింలపై ప్రత్యేక అభిమానం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురిసి పంటలు బాగా పండాలని, తద్వారా అన్ని వర్గాల ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో జీవించేలా అల్లాను ప్రార్థించాలని ముస్లిం సోదరులను కోరారు. రంజాన్ పండుగ నేపథ్యంలో పోలీసులు పోలీసులు ప్రార్థనలు జరిగే ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టా సురేష్ కుమార్,బోయ రవికుమార్, గణేష్,మేదరి శ్రీనివాసులు, చంద్రకాంత్ గౌడ్,కోళ్ళ వెంకటేష్, బిల్డర్ తాయప్ప,బోయ వెంకటేష్, కల్లూరి గోవర్ధన్, నూరుద్దీన్,గోలపల్లి నారాయణ, ముస్లిం మత పెద్దలు, మైనార్టీ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన్ లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతి వేడుకలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,

ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):



సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే 197 వ జయంతిని పురస్కరించుకొని నారాయ ణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం,మరియు బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ దగ్గర ఫొటోకు పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించడం జరిగింది. మహాత్మా పూలే గొప్ప మహానుభావుడు అని భారతీయ నాగరికత వెన్నుకుని ఉన్న కులవ్యవస్థ ను ధ్వంసం చేయడానికి మూల కారకుడు అని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్రెమ్ కుర్మయ్య కొనియాడారు. మహాత్మా పూలే నాటి పీష్వాలా ఆధిపత్య భావజాలాన్ని తీవ్రంగా వ్యతిరేకించడమే కాకుండా సైద్ధాంతిక సామాజిక సిద్ధాంతాన్ని సృష్టించి చాతుర్వర్ణ వ్యవస్థను రూపుమాపేందుకు కృషి చేశారని అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి విజయ్ తెలియజేశారు.సమాన హక్కులు,అణగారిన వర్గాల అభ్యున్నతి,స్త్రీ విద్య అభ్యసనం, సంఘంలో కులాలు,మతాల వారిగా విబేదనం తో జీవించకుండా సమానత్వం భావన తో,సాంఘీక గౌరవము తో జీవించాలి అని అభిప్రాయం తో గులాం గిరి పుస్తకాన్ని రచించారని యాజమాని, బానిస అనే బావాలను నిర్మూలన ధ్యేయంగా పోరాడరని అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు జె.నర్సిములు పేర్కొన్నారు. అంబేద్కర్ గురువుగా పూలే నిలిచారని బాబు జగ్జీవన్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్ పేర్కొన్నారు. పూలే జయంతి కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు ఎలిగాండ్ల బాలప్ప, కాచువార్ రాజు మేస్త్రీ, కోశాధికారి విబిషన్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న హను మంతు,అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గ సభ్యులు జుట్ల రమేష్,చెన్నకేశవులు, చింటూ, నవీన్ కుమార్,హమాలి సంఘం నాయకులు జుట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్స్ డ్రైవర్స్ కి ప్రమాదాల నివారణ కోసం అవగాహన సదస్సు



**రేగొండ, ప్రజా జ్యోతి (ఏప్రిల్ 11)** రేగొండ మండలం స్థానిక కాకతీయ పాఠశాల ప్రాంగణంలో ఈరోజు ఉదయం 10 గంటలకు పోలీస్ శాఖ వారు ట్రాక్టర్స్ డ్రైవర్స్ ప్రమాదాల నివారణ కోసం అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు చిట్యాల సిఐ మల్లేష్ పాల్గొనడం జరిగింది. ముఖ్యఅతిథిగా వచ్చిన డిఎస్పి సంపత్ రావు మాట్లాడుతూ ట్రాక్టర్ యజమానులు ,డ్రైవర్లు తగిన జాగ్రత్తలు పాటిస్తూ వాహనాలను నడపాలని ప్రతి ట్రాక్టర్ యజమాని తమ వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించాలని ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాలు నివారించడానికి రేడియం స్టిక్కర్స్ను ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది .ఈ కార్యక్రమానికి స్థానిక మండలంలోని వివిధ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు ట్రాక్టర్ యజమానులు మరియు డ్రైవర్స్ పాల్గొనడం జరిగింది.

## సమావేశాన్ని విజయవంతం చేయాలి



**చిట్యాల( ప్రజా జ్యోతి)ఏప్రిల్ 11,** వరంగల్ పార్లమెంటు కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని బిజెపి మండలాధ్యక్షుడు బు ర వెంకటేష్ గౌడ్ అన్నారు. నేడు మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్లో వరంగల్ పార్లమెంటు కార్యకర్తల సమావేశం జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికిమండలంలోని బూత్ అధ్యక్షులు, బూతు కోఆర్డినేటర్లు,శక్తి కేంద్ర ఇన్చార్జీలు,మోర్చాల అధ్యక్షులు కార్యదర్శులు,మండల నాయకులు జిల్లా నాయకులుపాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు

## ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



**శాయంపేట ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిభాపూలే గురుకుల పాఠశాలలో జ్యోతిరావు పూలే 198వ జయంతిని పాఠశాల ప్రధానాచార్యులు మోతే రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిబాపూలే చిత్రపటానికి ప్రధానాచార్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు మాట్లాడుతూ మహనీయుల సేవలను మరువకూడదని వారు చూపిన మార్గంలో సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి



**చిట్యాల( ప్రజా జ్యోతి)ఏప్రిల్ 11,** మహాత్మ జ్యోతిరావు పూలే197వ జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక ఉద్యమకారుడు అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్త జాతిపిత చదువుల తండ్రి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. భార్యసావిత్రిబాయి పూలే ద్వారా మొదటిసారిగా పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. ప్రజలకు చదువుతోపాటు సంస్కారంచైతన్యవంతులనుచేయడానికి ఎంతో కృషి చేశారనినేటి తరం వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తోటి కృష్ణయ్య, జన యుగంధర్, అనిల్, పుల్ల ప్రతాప్, వాసు రమేష్, ఉషా కిరణ్, పుల్ల సతీష్, సంజయ్, శివ, సదానందం, లక్ష్మణ్, రాజేందర్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న పోలీస్ కానిస్టేబుల్



**రేగొండ( ప్రజాజ్యోతి )** గోరికొత్తపల్లి మం డల కేంద్రంలో నిరుపేద కుటుం బానికి చెందిన నిమ్మల. మల్లయ్య ఇటీవల ప్రమాదంలో గాయపడి రెండు కాళ్లు వీరిగాయి. వారి కుటుంబ పరిస్థితి తెలుసుకున్న రేగొండ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కిరణ్ సింగ్ నిత్యావసర సరుకులు అందించి మానవత్వం చాటుకున్నారు.మల్లయ్య కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. మానవత్వంతో నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించిన కానిస్టేబుల్ కిరణ్ సింగ్ ను పై అధికారులు అభినదించారు.

# మానవ హక్కుల మహోన్నత ఉద్యమ ప్రదాత జ్యోతిరావు పూలే

* తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు వల్లందాస్ రవి



**కేసముద్రం, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవ హక్కులకై ఉద్యమించిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని, ఆయన పోరాట స్ఫూర్తితో సమాజంలో ఉన్న అసమానతలపై పోరాటాలు చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు వల్లందాస్ రవిపిలుపునిచ్చారు. గురు వారం నాడు కేసముద్రం మండల కేంద్రంలోని జ్యోతిబా పూలే జంక్షన్ లో 198వ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు వల్లందాస్ రవి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 1827ఏప్రిల్ 11న మహరాష్ట్రలో జన్మించారని, పూలే చిన్ననాటి నుంచి సమాజంలో అనేక వివక్షలకు గురైయ్యారని తెలిపారు. జ్యోతిరావు పూలే అక్షరం కొందరిది కాదు అక్షర జ్ఞానం అందరిది కావాలని ఆకాంక్షించి, ఆచరించిన భారతదేశ మొట్టమొదటి సామాజిక విప్లవకారుడని, కనీస మానవ హక్కులు లేకుండా జీవిస్తున్న శూద్రులకు, అతి శూద్రులకు పాఠశాలలు, వసతి గృహాలు స్థాపించిన విద్య దాత, కులం పేరుతో తరతరాలుగా అన్నిరకాలుగా అణచివేతకు గురైనా బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడని, అతను భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడడంతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశాడని, మహిళలు చదువుకుంటే దేశానికి వెలుగౌవుతారని భావించి తన భార్య సావిత్రి బాయి పూలేనే మొట్ట మొదటి ఉపాధ్యాయునిగా తీర్చిదిద్ది మహిళలకు విద్యను అందించాలని బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూనాలో ప్రారంభించిన గొప్ప సంఘ సంస్కర్తని కొనియాడారు. ధర్మ శాస్త్రాలు, వేదాలు పురాణాల వాస్తవికతను ప్రశ్నించి బ్రాహ్మణిజానికి సవాలుగా మారిన గొప్ప హేతువాది, సత్యాన్ని సత్యంగాను అసత్యాన్ని అసత్యంగాను తెలుసుకోవడమే నిజమైన విద్య అని చెప్పి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసిన దార్శనికుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. మానవ హక్కులకై ఉద్యమించిన మహనీయుడు పూలే అని, ఆయన ఆశయ సాధనకు పాటుపడడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళులని అన్నారు. వారి స్ఫూర్తితో అసమానతలతో కొట్టుమిట్టాడుతున్న సమాజంలో సమసమాజ స్థాపనకు పాటుపడుదామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణ మూర్తి, రాష్ట్ర నాయకులు పందుల సంజీవ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెల్పుగొండ ఏలీయా, అధికార ప్రతినిధి సోమారపు శ్రీరాములు, మండల ప్రధాన కార్యదర్శి నాగెళ్ళి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు గద్దల యాకస్వామి, కోశాధికారి మిట్టగడుపుల యాకయ్య, కేసముద్రం స్టేషన్ పట్టణ అధ్యక్షులు జల్లంపల్లి శ్రీను, మండల సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు, అన్నేపాక వెంకన్న, బీసీ నాయకులు సామల నర్సయ్య, తుంపిల్ల వెంకన్న, కొలిపాక వెంకన్న, అంబేద్కర్ సంఘం అమీనాపురం గ్రామ అధ్యక్షుడు దండు యాకయ్య, విలేజ్ కేసముద్రం అధ్యక్షులు వల్లందాసు శ్రీనాథ్, కేసముద్రం స్టేషన్ పట్టణ ప్రధాన కార్యదర్శి జల్లంపల్లి సుధాకర్, మండల నాయకులు చోటు, లింగాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు



**ఇనుగుర్తి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రములోని పెద్ద బస్టాండ్ సెంటర్లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,సామాజిక విప్లవ కారుడు జ్యోతి రావు పూలే.దేశంలో అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్దరణకు కృషి చేశారు.సమాజంలో సగభాగమైన మహిళలు అభివృద్ధి చెందకుండా సమాజం అభివృద్ధి చెందిందని భావించారు.అందుకే మహిళలు విద్యావంతులు కావాలని భావించి,దేశంలో తొలి బాలికల పాఠశాలను ప్రారంభించారు.భారతదేశ ఆధునిక యుగ వైతాళికుడు,దేశ ప్రథమ సామాజిక తత్వవేత్త,గాంధీ కంటే ముందే మహాత్మునిగా జన నీరాజనాలందుకున్న విశిష్ట మూర్తి జ్యోతి రావు పూలే.కులం పేరుతో తరతరాలుగా అణచివేతలకు వివక్షతకు గురైన బడుగు,బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి,సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతి రావు పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న,ప్రధాన కార్యదర్శి మహంకాళి రామ్ సలీం,కోశాధికారి గోపందాస్ కృష్ణ,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దీకొండ వెంకన్న,చిన్నాల కట్టయ్య, గుజ్జునూరి బాబురావు,బొబ్బిలి మహేందర్ రెడ్డి,పింగిలి శ్రీనివాస్,బేతమల్ల చంద్రయ్య,పప్పుల వెంకన్న (టీచర్) ,గండు నాగన్న,పరుపాటి రాజేందర్, మలిశెట్టి శ్యామ్, గుజ్జునూరి వెంకన్న, కొట్టం మహేందర్ రెడ్డి,కర్ర నరసింహారెడ్డి,కూటికంటి మధు,మల్లెపాక రమేష్,ఎలమద్రి ప్రభాకర్,ఎర్రం విజయ్,బూర రాజేష్,ఎర్రం ఐలయ్య,చిదురు రాము, బేతమల్ల మనోజ్,కొంటం దివాకర్, రంజిత్, సంతోష్, నాగేల్లి మురళి,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రంజాన్ వేడుకలు.. భక్తి శ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు



**ఇనుగుర్తి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలో రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా కుల పెద్దలు మాట్లాడుతూ ముస్లింలు పవిత్ర ఉపవాసాలు ముగింపు రోజే రంజాన్ పండుగ అని, దీనిని ఈద్-ఉల్-ఫితర్ అంటారు.ఇది ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే ముఖ్యమైన పండుగ.ఉపవాసం ఉండటానికి వీల్లేని షవ్వల్ మాసంలో మొదటి రోజు,అంతే కాకుండా ఏకైక రోజు కూడా,ఈద్ షవ్వల్ మాసం తొలి రోజు అవుతుంది.ఈద్-ఉల్-ఫితర్ నాడు ప్రత్యేకమైన (సలాత్ ఇస్లామీయ) ప్రార్థన చేస్తారు.సాధారణంగా బహిరంగ స్థలంలో కానీ,భారీ హాలులో ఈ ప్రార్థన చేస్తారు.అందరూ కలిసి హల్ల గొప్పతనాన్ని ఘనంగా కీర్తిస్తారు అని తెలిపారు.అంతే కాకుండా రంజాన్ పండుగ మానవుల్లో అత్యున్నత మానవీయ విలువలను,పరస్పర ప్రేమానురాగాలను పెంపొందిస్తుంది .పరోపకార గుణాన్ని,సహనం,త్యాగం,కరుణ సానుభూతి భావాలను పెంపొందిస్తుంది.అందరూ ఒకే చోట గుమ్మిగుడి రోజు వ్రతం ఆచరించే మహాభాగ్యం కలగజేసి మానవుల మార్గదర్శనం కోసం,సమాజంలో విలువల విస్తృతి కోసం పవిత్ర ఖురాన్ గ్రంథంకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ నమాజ్ చేస్తామని తెలిపారు.ఈ వేడుకలో షేక్ యాకుబ్ వాహెద్,తాజుద్దీన్ ఖాన్,నభి,రహీమ్, ఫెరోజ్,అమీర్, ఖలీల్ తో పాటు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## విద్య అభివృద్ధి కోసం కృషి చేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే



**కేసముద్రం, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** అణగారిన వర్గాల విద్య అభివృద్ధి కోసం కృషి చేసిన మహానుభావుడు జ్యోతి రావు పూలే అని కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు అన్నారు. మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని మహాత్మ పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సామాజిక కార్యకర్త మేధావి కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త అన్ని రకాలుగా మంచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషిచేసిన మహానుభావుడు పులి అని కొనియాడారు. జ్యోతిరావు పూలే అక్షరం కొందరిది కాదు అక్షర ధ్యానం అందరిదీ కావాలని ఆకాంక్షించి ఆచరించిన భారతదేశ మొట్టమొదటి సామాజిక విప్లవ కారుడని భారత దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కొట్లాడి ప్రజానీకం కోసం పేద అన్నగారిన అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడడంతో పాటు మహిలోద్ధరణకు కృషి చేశాడని మహిళలు చదువుకుంటే దేశానికి వెలిగౌతారని భావించి తన భార్య సావిత్రిబాయి పూలేనే మొట్టమొదటి ఉపాధ్యాయునిగా తీర్చిదిద్ది మహిళలకు విద్యను అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గుగులోతు దస్రు నాయక్, బండారు దయాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెల్ల యాదవ రెడ్డి, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, నెల్లికుదురు మండలం అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, సుధాకర్ నూకల వెంకటేశ్వర్లు, పోలేపల్లి వెంకట్ రెడ్డి, కొండ సురేష్ ,బాబు రావు, చరణ్ గౌడ్, మహేష్, మునిష్ ,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

* ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు
* మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ - ధనియాకుల రామారావు



**గార్ల, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గురువారం ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పలు చోట్ల పోలీసులు ముస్లింల మత ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. కుల మతాలకతీతంగా పండుగను హిందూ, ముస్లింలు ఐక్యతతో నిర్వహించుకోవడం మంచి తనానికి నిదర్శనమన్నారు ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ కన్వీనర్ బాపనపల్లి సుందర్, గుగులోత్ హరి ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.



## విస్తృతంగా వాహనాల తనిఖీలు

**ఇనుగుర్తి ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు.మండలంలోని పెద్ద బస్టాండ్ సెంటర్లో కేసముద్రం రెండవ ఎస్సై కె.రాజయ్య కేంద్ర బలగాలతో పాటు తన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు.ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు,మద్యం ఇతరాత్ర తరలించే వారిపై నిఘాను పెంచారు

## సోదర భావానికి ప్రతీక రంజాన్ ఈద్ ముబారక్

**సంగెం, ఏప్రిల్ 11,(ప్రజా జ్యోతి:** ముస్లిం సోదరులు ఎంతో ఘనంగా జరుపుకొనే రంజాన్ పండుగను పురస్కరించుకొని మండలంలోని గవిచర్ల గ్రామంలోని ఈద్గా జామ మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ సాదిక్ పాషా ఆధ్వర్యంలో ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పర్వదిన వేడుకలు ఈద్గా వద్ద ఘనంగా నిర్వహించారు. గురువారం ముస్లింలు చిన్న పెద్ద తేడా లేకుండా నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులను అలయ్ బలాయి సోదర భావానికి ప్రతీక రంజాన్ వేడుక అని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వరికొకరు ఆ లింగం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జామ మజీద్ కమిటీ అధ్యక్షులు సాదిక్ పాషా మాట్లాడుతూ ప్రేమ సోదరాభావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినం అన్నారు. ప్రతి ఏడాది హిందూ ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మాత సామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తి దయకమన్నారు. 30 రోజులపాటు కటోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ ప్రత్యేక ప్రార్థనలు ఆశాలపల్లి, తిగ్గరాజుపల్లి, లోహిత, షాపూర్ గ్రామాలలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. అనంతరం ఈద్గా వద్ద ప్రార్థనలో జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, ఎంపీటీసీ గూడ సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ దోనికెల రమ శ్రీనివాస్ పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికి ఒకరు ఆలింగం చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 రోజులు ఎంతో నిశిష్టతో చిన్న పెద్ద వరకు అందరూ ఉపవాసం చేయడం చాలా విశేషమని తెలిపారు. మతాలకు, కులాలకు అతీతంగా రంజాన్ పండుగను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ముస్లింల మత ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎస్సై నరేష్ తన సిబ్బందిచే పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ వేడుకల్లో ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్, ఉపాధ్యక్షులు రఫిక్, మోహిన, ముస్తఫా, బోలె మియా, దస్తగిరి, గౌస్ పాషా, ముజ్జు, సలీం, సర్వర్ కాజల్ మహబూబా పాషా, నిజం, రపిక్, కాజా పాషా, మసూద్, రపిక్, తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయం.

## జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న అఖిలపక్షం నాయకులు.

ఆలేరు, మార్చి 11, (ప్రజాజ్యోతి): సంఘసంస్కర్త, అభ్యుదయ వాది మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి పురస్కరించుకుని గురువారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో పూలే విగ్రహానికి భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు పూలే జీవిత విశేషాలు వివరిస్తూ మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ఎందరికో ఆదర్శనీయమని, ఆయన చూపిన మార్గంలోనే తాము నడుస్తామని అన్నారు. అంటరానితనాన్ని రూపుమాపడం కోసం స్థాపించి అనగారిన వర్గాల కోసం కృషి చేశారని కొనియాడారు. మహిళలకు విద్య అవసరమని తన భార్యనే సావిత్రిబాయి పూలేను ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది మహిళలకు విద్య అవకాశాలు కల్పించాలని కొనియాడారు. జ్యోతిరావు పూలే సమ సమాజం కోసం తన జీవితాంతం కృషి చేశాడని కొనియాడారు. పూలే మహనీయుని ఆశయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు గడ్డం నాగరాజు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టం విజయేందర్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు మామిడాల సోమయ్య, గౌడ ఐక్య సాధన సమితి బిజెపి నాయకుడు అంకిరెడ్డి శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిడాల నర్సింలు, భీమగోని సంతోష్ గౌడ్, కురుమ సంఘం అధ్యక్షుడు మాల్గా సాయిలు, బాపూజీ రజక సంఘం అధ్యక్షుడు మామిడాల బాల మల్లేష్, సభ్యులు మామిడాల శంకర్, వార్డు సభ్యుడు అమృతం బాలరాజ్, యువజన నాయకులు మామిడాల భానుచందర్, బండపల్లి మహేష్, కాటంరాజు, ఏదునూరి భాస్కర్, మామిడాల కిరణ్,



ముదిరాజు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గుర్రాల బాలకృష్ణ, జై భీమ్ యువజన అధ్యక్షుడు బల్లపు సంపత్ కుమార్, సభ్యులు మేకల రాజలింగం, బల్లెపు శ్రీకాంత్, మేకల బాలరాజు, గడ్డం కార్తీక్, చెవుల నవీన్ తదితరులు ఉన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలలో బూర నర్సయ్య గెలుపు ఖాయం

### బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు సముద్రాల శ్రీనివాస్.

ఆలేరు, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి): రానున్న పార్లమెంటు ఎన్నికలలో భువనగిరి బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు



ఖాయమని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు సముద్రాల (ఐడియా) శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో బిజెపి మూడోసారి అధికారంలోకి రానున్నదని, మోడీ ప్రవేశపెట్టిన సుస్థిరమైన సమర్థమైన పాలనతో దేశం అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించిందని, అంతర్జాతీయంగా భారత ప్రతిష్ట ఇమ్మడింప చేశాడని అన్నారు. పది సంవత్సరాల మోడీ పాలనలో ప్రజల సంక్షేమాన్నికై పలు పథకాలు ప్రవేశపెట్టాడని ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, విశ్వకర్మ, రైతు నిధి, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు ప్రవేశపెట్టి ఎందరికు లబ్ధి చేకూర్చారని తెలిపారు. భువనగిరి ప్రాంతంపై చక్కటి అవగాహన ఉన్న డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ భువనగిరి పార్లమెంటు ఎన్నికలలో గెలుపు సాధించనున్నాడని తెలిపారు.

# ఉపాధి ఫుల్.. వసతులు నిల్?

- -నిలువనీడ లేదు..
- -వేసవి భత్యం లేదు
- -చెట్ల నీడే కూలీలకు ఆధారం.
- -హాజరు తీసుకునే వరకు ఎండలోనే



నిడమనూరు,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): పని ముగిసిన తర్వాత చెట్ల కిందే సేద తీరాలి. హాజరు తీసుకునే వరకు వేచి ఉండాలి. చెట్లు లేని చోట మండుటెండలోనే నిరీక్షించాలి.. నిలువ నీడ లేదు,వేసవి భత్యం లేదు... తప్పని సరిగా ఉదయం 11గంటల వరకు పని దగ్గర ఉం డాల్సిందే. ఫీల్డ్ అసిస్టెంట్ ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం) ద్వారా ఒక్కో గ్రూపు సభ్యులను ఫొటోతో సహా హాజరు తీసుకునే వరకు కూలీలు వేచి ఉండాల్సిందే. ఉపాధిహామీ పథకంలో నిబంధనల ప్రకారం రోజు కొలతలు తీస్తే రూ.272ఉండేది. గతంలో 30 శాతం వేసవి భత్యం చెల్లిస్తే అదనంగా రూ.82 అందేవి. అదేవిధంగా దానితో పాటు రూ. 28 కలిపి ఇవ్వనున్నట్లు ప్రకటించారు.కానీ అవేవీ లేకుండా కూలీలకు కేవలం రూ.300లు కూలీ చెల్లిస్తున్నారు.

-టార్పాలిన్ షీట్లు లేవు.. గతంలో ప్రతి మూడేళ్లకోసారి వేసవిలో కూలీల నీడకోసం ఒక్కో శ్రమశక్తి సంఘానికి టార్పాలిన్ షీట్లు పథకంలో భాగంగా పంపిణీ చేసేవారు. గ్రూపు మేట్ రోజు పని ప్రదేశానికి తీసుకు వచ్చి నీడను కల్పించేంది. ప్రస్తుతం చెట్ల నీడను ఆశ్రయిస్తున్నారు.

-ఎన్ఐసీ ద్వారా... దేశంలో ఉపాధి కూలీల హాజరైను ఫీల్డ్ అసిస్టెంట్ ఎన్ఎంఎంఎస్ ద్వారా ఫొటోతో సహా నేషనల్ ఇన్ఫర్ మేటిక్ సెంటర్ కు పంపుతారు. దీంతో అక్కడి నుంచి హాజరు అయిన కూలీల డబ్బులు..కొలతల వారీగా వారి ఖాతాల్లో జమచేస్తారు. మండల పరిధిలోని 29 గ్రామ పంచాయతీలలో ప్రతి రోజు 5వేల మందికి పైగానే కూలీలు ఉపాధి పనులకు వస్తున్నారు. నీడ కొరకు టార్పాలిన్ షీట్లు, వేసవి భత్యం ఇవ్వాలని కూలీలు కోరుతున్నారు.

-ప్రతి మూడేళ్లకు ఏపీఓ- శ్రీనివాస్, నిడమనూరు మూడు సంవత్సరాలకు ఒకసారి కూలీల నీడ కొరకు టార్పాలిన్ షీట్లు పంపిణీ చేసేవారు.ఇప్పుడు అలాంటివి రావడం లేదు. పై నుంచి వస్తే పంపిణీ చేస్తాం. వేసవి భత్యం కూడా రావడం లేదు. రోజుకు రూ.300లు కూలీలకు అందిస్తున్నాం.

## ఘనంగా పూలే 197వ జయంతి

నిడమనూరు, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి) :సంఘసంస్కర్త, తొలితరం సామాజిక ఉద్యమాల నాయకుడు మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని ప్రజా సంఘాలు, దళిత సామాజిక



సంఘాల ఆధ్వర్యంలో నిడమనూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొజ్జ చిన్న మాదిగ, దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోలే రవిలు మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం పూలే విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు .మనువాద భావజాలానికి వ్యతిరేకంగా స్త్రీ సమానత్వానికి ఆయన పాటుపడ్డాడని వారు తెలిపారు.అణగారిన వర్గాల కోసం, అక్షర గానం నేర్పి చైతన్యం రగిలించాడని వారన్నారు. పూలే ఆశయ సాధన కోసం దళిత బహుజన వర్గాలు ఐక్యంగా పోరాడాలని, అందరికీ విద్యా ఉద్యోగాలు, సమానత్వం కొరకు పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు బొజ్జ పుల్లయ్య, జన్నపాల రమేష్, మంద తిరుపతయ్య, బొజ్జ శేఖర్,కేవిపిఎస్ నాయకులు వింజమూరి శివ, బొజ్జ నాగయ్య, కొండేటి జానయ్య, రావిల భాస్కర్, ప్రజా సంఘాల నాయకులు కోదండ చరణ్ రాజ్, తోటపల్లి బాల నారాయణ, పెరుమాల శ్రీను, మధు, ఓర్సు లింగయ్య, వింజమూరి పుల్లయ్య, చారి, లింగయ్య, నాగిళ్ళ గోపి, శ్రీను బొజ్జ కోటయ్య,గోగుల ఇద్దయ్య, తదితరులు ,పాల్గొన్నారు.

## పూలే,అంబేద్కర్ జనజాతరను జయప్రదం చేయాలి -కొండేటి శ్రీను

నిడమనూరు,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుల జయంతి పురస్కరించుకొని నిర్వహించే జన జాతరను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను తెలిపారు. జన జాతరలో భాగంగా ఏప్రిల్ 13న రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఏప్రిల్14న బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా 77 ఏళ్ల స్వాతంత్ర భారతంలో దళితుల స్థితిగతులపై సెమినార్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత పది ఏళ్లుగా దేశంలో దళిత బహుజన వర్గాలపై దాడులు పెరిగాయన్నారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాద రాజ్యాంగాన్ని అమలు పరచాలని దేశంలో కుట్రలు జరుగుతున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్ర పోరాటంలో ఎలాంటి పాత్ర లేనివారు బిజెపి ఆర్ఎస్ఎస్ మనవాద భావజాలం కలిగిన వారు నేడు దేశభక్తి మాటలు వల్కపోస్తున్నారని ఇటువంటి మోసపూరిత మాటలను ప్రజలు గమనించాలని ఆయన తెలిపారు. 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో దళిత బహుజను ల స్థితిగతులు మారలేదని పూలే అంబేద్కర్ ఆశయ సాధన కోసం దళిత సంఘాలు ఐక్యంగా పోరాటాలకు ముందుకు రావాలని..



మనువాద కుట్రలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిడమనూరులో పూలే అంబేద్కర్ జన జాతర నిర్వహించే రక్తదాన శిబిరం, సెమినార్లను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పోల రవి, బుజ్జ చిన్న, కందుకూరి కోటేష్, కోమండ్ల గురువయ్య, బొజ్జ పుల్లయ్య, మంద తిరుపతయ్య, జన్నపాల రమేష్, ఇంజమూరి శివ, కోదండ చరణ్ రాజు, తోటపల్లి బాల నారాయణ, బొజ్జ నాగయ్య, నాగిళ్ల కోటేష్ ,తదితరులు ,పాల్గొన్నారు.

## భారతీయ జనతా యువమోర్చా జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గా నియమితులైన నెల్లికంటి గోపి ప్రజాపతి

కొండమల్లెపల్లి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి: భారతీయ జనతా యువమోర్చా జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ గా కొండమల్లేపల్లి మండలానికి చెందిన నెల్లికంటి గోపి ప్రజాపతి గురువారం నియమితులయ్యారు.ఈ సందర్భంగా నెల్లికంటి గోపి ప్రజాపతి మాట్లాడుతూ తన నియమానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ,కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు బొడిగె సాంబశివ గౌడ్ , బీజేవైఎం జిల్లా కార్యదర్శి భూతరాజు భరత్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నరేంద్ర మోడీ నాయకత్వంలో 400 ఎంపీ సీట్లు గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని రానున్న నల్గొండ పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి సైదిరెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు తెలిపారు.



## ముస్లిం సోదరుల సామూహిక ప్రార్థనలు

### కొండమల్లేపల్లి లో ఘనంగా రంజాన్ వేడుకలు

కొండమల్లేపల్లి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి: మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ వేడుకలు కొండమల్లేపల్లి మండలంలో ఘనంగా జరిగాయి.రంజాన్‌ను పురస్కరించుకుని



ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులు పరస్పరం ఒకరినొకరు ఆలింగనం చేసుకోని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పండుగ నేపథ్యంలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా ఈద్గా వద్ద కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి పోలీస్ సిబ్బంది తో కలిసి విధులు నిర్వహించారు.

## స్త్రీ, పురుష సమానత్వం కోసం జీవితాన్ని అంకితం చేసిన జ్యోతిబాపూలే

నాంపల్లి,ఏప్రిల్,11(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం మహాత్మ జ్యోతిబా పూలే 197వ జయంతోత్సవాలు ప్రజా సంఘాలు, దళిత సంఘాల, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, దళిత సంఘం జిల్లా నాయకులు పల్లేటి వినోద్ కుమార్ మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం,దళిత, గిరిజన జాతి సంక్షేమం కోసం,స్త్రీ, పురుష సమానత్వం కోసం,జీవితాన్ని అంకితం చేసిన యోధుడు పూలే అన్నారు. కులవివక్ష మీద అలుపెరుగని పోరాటం చేసిన సంగ సంస్కర్త,అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళ సాధికారతకు పాటుపడిన ధీరుడు, ఆయన ఆశయ మార్గంలో ముందుకు నడవాలని ఆయన ఈ సమాజానికి అందించిన గులంగిరి పుస్తకాన్ని ప్రతి ఒక్కరు చదివి నేటి తరానికి అందించాలని నేటి రాజకీయాలు భ్రష్టు పట్టిస్తున్న నాయకుల ఆట కట్టించాలని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు దళిత సంఘం నాయకులు గాదెపాక రమేష్ , దళిత హక్కుల పోరాట సమితి కన్వీనర్ ఊరుపక్క వెంకటయ్య, పి వంశి,ఎస్ కోటేష్, కె ప్రవీణ్, ఎస్ సైదులు, పూల చిన్న వెంకటయ్య, డోల్ దెబ్బ మండల నాయకులు మన్నాల మల్లయ్య, సత్తయ్య, రాములు, యాదయ్య, నరసింహ, వెంకటయ్య, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తిలో ఘనంగా రంజాన్ వేడుకలు

### ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు

తుంగతుర్తి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) మతసామరాస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండగను ముస్లింలు మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. రంజాన్ ను పురస్కరించుకొని



తుంగతుర్తి మండల కేంద్రంలోని బండరామారం రోడ్డులో గల ఈద్గా వద్ద నూతన దుస్తులు ధరించి చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ మేరకు మత గురువు మౌలానా అబ్దుల్ వహాద్ ప్రత్యేక ప్రార్థనలు చేయించి రంజాన్ ప్రాముఖ్యత గురించి వివరించారు.అనంతరం పరస్పరం ఒకరినొకరు ఆలింగనం చేసుకోని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా గతించిన తమ కుటుంబసభ్యుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. ముస్లిం సోదరులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. పండుగ నేపథ్యంలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా ఈద్గా వద్ద తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ నాయక్, ఎస్సై ఏడుకొండలు పోలీస్ సిబ్బంది తో కలిసి విధులు నిర్వహించారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కమిటీ జర్నలిస్టులు

తుంగతుర్తి ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) ముస్లిం సోదరులకు డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డి జె ఎఫ్) తుంగతుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని బండరామారం రోడ్డులో



గల ఈద్గా వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్థనల అనంతరం కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య, మండల అధ్యక్షులు గుండగాని రాము, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, ఇరుగు సైదులు, అండెం సైదులు తో కలిసి ముస్లిం మత గురువు మౌలానా అబ్దుల్ వహద్,సహచర జర్నలిస్టులైన ఎండి మాజీద్, ఎస్ కే దస్తగిరి తో పాటు ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముస్లింలు అత్యంత పవిత్రంగా 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన అనంతరం పవిత్ర రంజాన్ వేడుకల్లో పాల్గొంటారన్నారు. మండల పరిధిలోని ప్రజలను అల్లా చల్లంగా చూసి సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని వేడుకున్నట్లు తెలిపారు.

## సామాజిక దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ

తుంగతుర్తి ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ అన్నారు. గురువారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో



పూలే జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక నాయకులతో కలిసి పూలే నిలువెత్తు విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఓరుగంటి సత్యనారాయణ మాట్లాడుతూ...సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవాతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయ సాధనకు యువత ముందుండి పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు పెద్ద బోయిన అజయ్, కొండరాజు, రాంబాబు, గంగరాజు, మాచర్ల అనిల్, శ్రీను రమేష్ అక్కినపల్లి నరేష్, ముత్యాల వెంకన్న, ఎనగందుల సంజీవ, బింగి అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవతరానికి స్ఫూర్తి ప్రదాత పూలే : తాటికొండ సీతయ్య

తుంగతుర్తి ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భావితరాలకు స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే అని బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య పేర్కొన్నారు.గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలోని పూలే విగ్రహాన్నికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ..నవతరానికి పూలే స్ఫూర్తి ప్రదాత అని, ఆశయ సాధనలకు అందరం కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుల గుండ గాని రాములు గౌడ్, మల్లెపాక వెంకన్న, మల్లెపాక రాములు,గునుగంటి సంతోష్, రమేష్ గౌడ్, శ్రీను, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే



**రుద్రూర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రుద్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రుద్రూర్ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. నిరుపేదలైనటువంటి ప్రజలందరూ విద్యావంతులు కావాలని సంకల్పంతో పేద ప్రజలందరినీ విద్యావైపు మళ్లించిన మహాగనుడు అని, ఇలాంటి ఎన్నో గొప్ప గొప్ప పనులు మహాత్మ జ్యోతిరావు పూలే చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ బిజెపి మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి ఏముల గజేందర్, వడ్ల సాయినాథ్, బీజేవైఎం మండల అధ్యక్షులు కుమ్మరి గణేష్,విజయ్, శంకర్, సాయప్రావు, నితిన్, మహేందర్, శానం బాలు, వెంకటేష్, రుద్రూర్ మండల బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 11.** జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మురళి గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడ్వాయి మండలం ఎర్ర పహాడ్ గ్రామంలోని ఆయన నివాసంలో పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గౌడ కులస్తుల నడుమ కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చీ ఆనందోత్సవాల మధ్య జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు గౌడ అభ్యున్నతి కోసం మురళి గౌడ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు బొంబోతుల లింగా గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, జై గౌడ ఉద్యమం జిల్లా నాయకులు అంకన్న గారి నాగరాజ్ గౌడ్, ఇందూరి సిద్ధా గౌడ్, కరోల శేఖర్ గౌడ్, పెద మల్లారెడ్డి సుదర్శన్ గౌడ్, , సుక్క రవి గౌడ్, అడ్లూరు ఎల్లారెడ్డి లక్ష్మీపతి ,మార్కల్ బాగన్న,రాయుడు మహేష్ గౌడ్, సుమిత్ గౌడ్, కోనాపూర్ స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామారెడ్డిలో రంజాన్ వేడుకలు

– నయీం భాయ్‌కి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు




**కామారెడ్డి జిల్లా క్రైమ్ ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 11** కామారెడ్డి పట్టణ కేంద్రంలో గురువారం రోజున రంజాన్ పండగను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నేత నహీం బాయ్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్స్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,సర్పంచులు, మండల ప్రెసిడెంట్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ సేవాదళ్, మహిళా కాంగ్రెస్, ముస్లిం మైనార్టీ సోదరులు, ఈ యొక్క కార్యక్రమంలో ఒకరికొకరు అలై భలే చేసుకుంటూ రంజాన్ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఇలాగే ప్రతి ఒక్కరూ ఎలాంటి భేదాలు లేకుండా అందరూ సంతోషంగా ఉండాలని ఇలాంటి పండుగలను మరియు అందరు కూడా ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ప్రతి ఒక్కరు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ నయీం భాయ్ కి ఘనంగా సన్మానించారు. నయుం భాయ్ కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు.

## గుర్జాల్ గ్రామంలో ఘనంగా ఈద్



**గాంధారి మండలం (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 11** మండల కేంద్రంలోని గుర్జాల్ గ్రామంలో ముస్లింలు ఎంతో ఘనంగా రంజాన్ పండగా జరుపుకున్నారు. ముస్లిం జె.ఎ.సి. నాయకుడు పి.ఎచ్ .డి. పరిశోదక విద్యర్థి మహమూద్ మాట్లాడుతు ముస్లింలు ఎంతో పవిత్రంగా ముప్పై రోజులు కటినంగా ఉపవాసాలు ఉంటు ప్రతి రోజు నెల మొత్తం ఖురాన్ పఠనం చేస్తారు. అలాగే ఈ మాసంలో పేదలకు జకాత్ దాన ధర్మాలు చేస్తారని అలాగే పవిత్ర మక్క దర్శనం చేసుకోని తమ జీవితంను సార్థకత చేసుకుంటారని తెలిపారు. ఇ రంజాన్ పర్వదినాన్ని పురష్కరించుకొని దేశాంలో ఉన్న ముస్లింలకు శుభాకాంక్షలు తెలపడంతో పాటు దేశంలో హిందూ ముస్లిం ల మద్య ఐక్యత గంగా జమునా తెహజీబ్ లాగా కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మజీద్ సదర్ తో పాటు మజిద్ గురువు అబ్బాస్ మరియు ముస్లిం పెద్దలు యువకులు పిల్లలు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకొని సంతోషం గా పండుగ జరుపుకున్నారు.

### బీఎల్‌పీ బీఎల్‌ఎఫ్, ఆధ్వర్యంలో

## మహాత్మాజ్యోతి రావు పూలే 197వ జయంతి



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 11** కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న మహాత్మా జ్యోతి రావు పూలే,197,వ జయంతి సందర్భంగా బిఎల్ పి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిఎల్ ఎఫ్, రాష్ట్ర నాయకులు సిరిగాద సిద్ధిరాములు, మహాత్మాజ్యోతి రావు పూలే కి పూల దండా వేశారు,అనంతరం బిఎల్ పి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిఎల్ఎఫ్, రాష్ట్ర నాయకులు, సిరిగాద సిద్ధిరాములు మాట్లాడుతూ.మహాత్మా జ్యోతి రావు పూలే అణగారిన వర్గాల కోసం, ముఖ్యంగా బహుజన వర్గం ప్రజల కోసం తమ జీవితం ను త్యాగం చేశారు, భారతదేశంలో పీష్వాల కాలం నాటి మూఢ విశ్వాసాలను, అహంకారపూరితమైన మత ఆచారాలను, మనుషుల మధ్య కులం పేరుతో, మతం పేరుతో సృష్టించిన వివక్షను వ్యతిరేకించి భారతదేశం యావత్తు చదువుకొని, తల ఎత్తుకొని జీవించాలని... భవిష్యత్తు తరాలు ప్రపంచ పురోగమనములో ముందుండాలని ఆలోచించి, చదువుకు ప్రాధాన్యత ఇస్తూ అనేక పాఠశాలలు నిర్మించి, నాటి వరకు చదువుకు దూరం చేయబడ్డ ప్రజలందరినీ చదువుకోవాలని పిలుపునిచ్చి, మహిళలకు సైతం చదువుకునే హక్కు ఉన్నది అని పాఠశాలలో ప్రారంభించి, సంఘసంస్కర్తగా అనేక సేవలు అందించిన మహాత్ముడు జ్యోతిరావు పూలే .. కార్యక్రమం లో బిఎల్ఎఫ్ బలపరిచిన బిఎల్పి, పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఎంపీ,అభ్యర్థి గా పోటీ చేస్తున్నా వడ్ల సాయి కృష్ణ, బహుజన లెఫ్ట్ మహిళల సంఘం,కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు, గంగ మణి, బిఎల్ టీయూ, జిల్లా నాయకులు, గంగాధర్, బిసి ,మరియు రజక సంఘం జిల్లా నాయకులు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు,

## సాధన సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాల పై అవగాహన



**రాజంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 11:-** రాజంపేట మండల కేంద్రంలో సాధన సంస్థ ఆధ్వర్యంలో గురువారం కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ సహాయంతో "ఆక్సెస్ టు జస్టిస్ ఫర్ ఆల్" ప్రాజెక్టు కోఆర్డినేటర్ కొప్పుల రవి రంజాన్ పండుగ సందర్భంగా రాజంపేట బస్టాండ్ వద్ద గల మసీద్ వద్ద ముస్లిం సోదరులతో చైల్డ్ మ్యారేజ్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. 18 సంవత్సరాలలోపు అమ్మాయికి 21 సంవత్సరాలలోపు అబ్బాయికి పెళ్లి చేయడం చట్ట ప్రకారం నేరం అలా పెళ్లి చేసినట్లయితే తగిన చర్యలు తీసుకోబడతాయి. అ పెళ్లికి హాజరైన ప్రతి ఒక్కరి పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేయడం జరిగింది. అలాగే అటువంటి సమాచారం ఏమైనా తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గాని లేదా పోలీస్ 112 లేదా 100 కి గాని కాల్ చేసి సమాచారం అందించగలరని తెలియజేయడం జరిగింది.

## మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు

– భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు



**నాగిరెడ్డిపేట ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి)** ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పర్వదిన వేడుకలు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో గురువారం ఈద్ గా వద్ద ఘనంగా నిర్వహించారు. ముస్లింలు చిన్న, పెద్ద తేడా లేకుండా నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని ఒకరి నొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉపవాసాలు, ప్రార్థనలు, దానధర్మాలతో నెలరోజుల పాటు నియమనిష్టలతో గడిపిన ముస్లింలు గురువారం రంజాన్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ,సోదర భావం,శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు . ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో చక్కగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి చేరికలు

– ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో చేరికలు



**నిజాంసాగర్ ఏప్రిల్ 11 ప్రజాజ్యోతి** నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావు పల్లి గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు గురువారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సమక్షంలో పార్టీలోకి చేరారు. అనంతరం వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో కలిసిన వారు.. సుబ్బురి రాజు, మొగులయ్య, సుబ్బూరి రాములు, దుర్గయ్య, సుబ్బూరి అశోక్ , వడ్ల విజయ్, మంగలి బాలయ్య, దుర్గయ్య ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి ఒక్క పట్టణ, గ్రామాలను అభివృద్ధి బాటలో తీసుకెళ్లడమే నా లక్ష్యమని ఆయన అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సునీల్, సీనియర్ నాయకులు జగన్, రమేష్ గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చి ధాన్యాన్ని అమ్మడంలో మొగ్గు చూపుతున్న రైతులు

– ప్రారంభమైన వరి కోతలు కనిపించని కొనుగోలు కేంద్రాలు?

– విచ్చలవిడిగా దండుకుంటున్న రైస్ మిల్లర్లు – నష్టాల ఊబిలో రైతులు

– దళారులకు అమ్ముకుంటున్న రైతులు – సొమ్ము చేసుకుంటున్న దళారులు....?

– బాయిల్డ్ పేరుతో పచ్చిధాన్యాన్ని సేకరిస్తున్న వైనం..? – అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమా.?

– తరుగు పేరుతో దంచుకుంటున్నారు.? – అంతర్ జిల్లాల నుండి ఎగుమతులు దిగుమతులు.?

– ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం





**కామారెడ్డి జిల్లా క్రైమ్ (ప్రజా జ్యోతి ఏప్రిల్ 11)** ఈ సీజన్లో పుష్కలంగా మొదట వర్షాలు కురవడం, కుంటలు చెరువులు పొంగిపొర్లాయి, అదేవిధంగా జలాశయాలన్నీ నీటితో కళకళలాడటంతో అన్నదాతలు వరి సాగు పై దృష్టిని పెట్టారు. జిల్లాలో పలు మండల పరిధిలో సుమారు వేల ఎకరాలపైగా వరి సాగు చేశారు.మొట్ట మొదటగా వరినట్లు పూర్తి చేస్తారు, వరి కోతలు కూడా ముందుగానే వచ్చాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా లో పలు మండలాలలో గత పక్షం రోజులుగా వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఒకవైపు వర్షాలు, వడగండ్ల భయం, భయపెడుతున్న వాతావరణం, వెంటాడటంతో కోసిన ధాన్యాన్ని పచ్చిగా ఉండగానే దళారులకు అమ్ముకుంటున్నారు.దళారులు కూడా రైతుల అవసరాలను బట్టి ధర పెట్టడంతో అన్నదాతలు పచ్చి ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు. కోసి ఎండబెట్టి అమ్ముకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం లో నిర్లక్ష్యం.

**ప్రభుత్వ నిబంధనలను విస్మరిస్తున్నరు...!**

గత సంవత్సరం జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఏక్కడి ధాన్యాన్ని అక్కడనే ఆపివేయాలని ప్రభుత్వ నిబంధనలు అమలు చేశారు. ఒక జిల్లా నుండి మరో జిల్లాకు ఎలాంటి ధాన్యం కూడా సరాపారా చేయడానికి వీలులేదని జీవో జారీ చేసిన ప్రభుత్వం, నిబంధనలు తుంగలో తొక్కిన విధంగా దళారులు అంతర్ జిల్లాల నుండి ఎగుమతులు, దిగుమతులు, చేస్తూనే ఉన్నారు. రైతుల అవసరాలను బట్టి వారి ఆర్థిక పరిస్థితులు బాగోలేక అన్నదాతలు పచ్చి ధన్యాన్ని వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు. ముందుగానే వరి కోతలు వస్తాయని తెలిసిన అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహించడం, తప్పని పరిస్థితుల్లో ధాన్యాన్ని వ్యాపారస్తులకే అమ్ముకుంటున్నారు.

**తరుగు పేరుతో దోపిడి చేస్తున్న వైనం...?**

మూడు కిలోల తరుగు తీసి 70 కిలోల సంచి భర్తీతో ధాన్యాన్ని వ్యాపారస్తులు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నారు. అదేవిధంగా అదనంగా క్వింటాల్ కు రెండు కిలోల చొప్పున రైతుకు తెలవకుండానే తరుగు పేరుతో మోసం చేస్తున్న వైనం. ఇట్టి తెరవెనుక బాయిల్డ్ రైస్ మిల్ల యాజమాన్యం ఉందనే చెప్పవచ్చు రైస్ మిల్లర్లు ఏదేచ్ఛగా తెచ్చిన ధాన్యాన్ని కచ్చా, పచ్చిగా , పచ్చిగా ఉందని పలు కారణాలతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ వారికి నచ్చిన ధరకు రేటుని నిర్ణయించి తదుపరి తరుగు పేరుతో సంచికి కిలో అదనంగా మరో కిలో ధర్మకంట పేరుతో తన్నుకు మరో 10 కిలోల చొప్పున ఇదేచగా అధికారుల అండదండలతో వచ్చిన అందిన కాడికి దండుకునే స్థాయిలో దిగజారుతున్న వైనం,

**గిట్టుబాటు ధర అంత అంతే...?**

ఈ విధంగా పచ్చిధాన్యాన్ని అమ్మే రైతుకు గిట్టుబాటు ధర ధాన్యానికి క్వింటాల్కు 1800/- నుంచి 1950/- ధర అందించడంతో రైతులు ఇందులో జరుగుతున్న మోసాన్ని గుర్తించలేక మోసపోతున్నాం అనే ఆలోచన లేక దళారులను నమ్మి ధాన్యాన్ని అమ్ముకుంటున్న రైతులు, ఇట్టి వ్యవహారంపై ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోవడమే కారణం. వాస్తవానికి ప్రస్తుత పరిస్థితులలో గత కొన్ని రోజుల క్రితం కురిసిన తుఫాను ప్రభావం వలన వారిలో మెడ విరుపు, కొంకి నల్లి, అగ్గి తెగులు, కండంతొలిచు తెగులుతో వారిలో దిగుబడిపై నష్ట ప్రభావం వాటిల్లింది.

**రైతుల నడ్డివీరుస్తున్న దళారులు...!**

సొమ్ము చేసుకుంటున్నారు అనడంలో సందేహం లేదు..? ఇలాంటి నష్టాలు ప్రభావం వలన ప్రస్తుత కొనుగోలు కేంద్రాలు సరైన సమయంలో ప్రారంభం కనందున తప్పని పరిస్థితులలో ప్రస్తుతం రైతులు ఇదే సరైన గిట్టుబాటు ధర అనుకోని, అన్నదాతలు ధాన్యం కొనుగోలు కేంద్రం వైపు ఎదురు చూడకుండా కోసిన ధాన్యం కోసినట్లుగానే వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు.ఈ రబీ కాలం సీజన్లో పండించి దిగుబడి రైతులకు అంతంత మాత్రమే ఎకరాకు 23 నుంచి 35 క్వింటాళ్ల వరకు దిగుబడి రావడంతో అన్నదాతలు ఆవేదనకు గురవుతున్నరు.

**ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి..!**

ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టి కట్టుదిట్టమైన ఆంక్షలతో చర్యలు చేపడితే అన్నదాత ముఖంలో ఆనంద ఉత్సవాలు కనిపిస్థాయి. ఒక జిల్లా లోనే సుమారు 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్లోకి రానున్నట్లు అధికారులు అంచన వేస్తున్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించడం వలన జిల్లాలో మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు.పక్షం రోజులపాటు ఎండలు దంచి కొట్టడం వలన 70 శాతం వరి కోతలు పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**ధాన్యం కొనుగోలు కేంద్రాలపై దృష్టి పెట్టాలి...!**

అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. పాలకులు, ప్రతిపక్ష నాయకులు అందరూ ముందస్తు ఎన్నికలపై నిమగ్నమయ్యారు. అన్నదాతల గోస చూసేవారు లేకుండా పోయారు.తప్పని పరిస్థితిలో అన్నదాతలు పచ్చి దాన్యాన్ని వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారు. ఇదే అదురుగా దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇట్టి సందర్భాన్ని అరికట్టే విషయంపై ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు విశ్వసిస్తున్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**రుద్రూర్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు గురువారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఒకరినొకరు అలైబలై తీసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రుద్రూర్ మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్ ముస్లిం సోదరులు, సోదరీ మణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, కూనీపూర్ రాజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ నిస్సార్, తీగుళ్ల వరప్రసాద్, మాశెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### రైస్ మిల్ యజమానులు మిల్లింగ్ లక్ష్యానికి అనుగుణంగా రోజువారీగా మిల్లింగ్ చేయాలి

– అదనపు కలెక్టర్ చంద్రమోహన్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 11.** రైస్ మిల్ యజమానులు మిల్లింగ్ లక్ష్యానికి అనుగుణంగా రోజువారీగా మిల్లింగ్ చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి మండలంలోని పలు రైస్ మిల్లను గురువారం ఆయన సందర్శించారు. రోజువారి మిల్లింగ్ వివరాలను యజమానులను అడిగి తెలుసుకున్నారు. లక్ష్యం మేరకు మిల్లింగ్ చేయకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

### పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**నాగిరెడ్డిపేట ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ దేవాలయంలో గురువారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మహిమగల గోపాల్ పెట్ అమ్మ వారిని దర్శించుకొని ఆశీర్వాదం తీసుకోవడం చాల సంతోషదాయకమని పోచమ్మ అనుగ్రహంతో అందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయాల అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్త బొల్లు నర్సింహా రెడ్డి ,మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి,విఠల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి వేడుకలు

– కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 11** నేటి తరం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారంటే ఆనాడు మహిళలకు చదువు ఆవశ్యకతను గుర్తించి చదువు చెప్పడంవల్లేనని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే 198 వ జయంతి సందర్భంగా గురువారం పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం వద్ద గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా ఆధ్వర్యంలో అధికారికంగా ఏర్పాటు కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ కుల వ్యవస్థలో లోపాలను గుర్తించి ఆనాడే సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బా పూలే సంస్కరణల కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య ప్రాముఖ్యతను గుర్తించి తన భార్య సావిత్రి పూలే కు చదువుచెప్పించి అందరు మహిళలు కూడా చదువుకుంటే కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందని భావించి కార్యోన్ముకులు కావడంవల్లే నేడు మహిళలు ఉన్నత శిఖరాలు అధిరోహించారని అన్నారు. తరతరాల తలరాతను మార్చేది చదువు ఒక్కటే అని ప్రతి ఒక్కరు బాగా చదువుకోవాలని , మహనీయుల చరిత్రను తెలుసుకొని వారి ఆశలు, ఆశయాలకనుగుణంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి.అభివృద్ధి అధికారి శ్రీనివాస్, సహాయ బిసి అభివృద్ధి అధికారి యాదగిరి, చక్రధర్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



**ఝరాసంగం, ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి న్యూస్ )** కేంద్రంలో ముస్లిం సోదరులంతా మసీదు నుండి బయలుదేరి ఈద్గాకు చేరుకొని నమాజ్ ప్రార్థనలు చేసి ఒకరిని ఒకరు కలుసుకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ఈద్గాలో మన దేశ ప్రజలందరూ సుఖసంతోషాలకు ఉండాలని దేవునితో ప్రార్థించారు. మసీదు గురువు ఫిర్దోస్ మాట్లాడుతూ మహమ్మదీయులు రంజాన్ రమదాన్ ఆద్యంతం సేవా తత్పరతను ప్రబోధించే పండుగను పేద ధనిక తేడా లేకుండా అత్యంత భక్తి ప్రవత్తులతో జరుపుకొనే ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు ధరించి పండుగ నమాజును ఊరి బయట నిర్ణీత ప్రదేశాలైన 30 రోజులు ఉపవాసాలు ఉండి మహమ్మద్ ప్రవర్తన దేవుని భక్తి శ్రద్ధలతో నెల మొత్తం తరావే నమాజ్ చేసి 30 రోజుల తర్వాత నెలవంక చూసి పండుగ జరుపుకుంటారని తెలిపారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**జహీరాబాద్, ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణములో గురువారం భారతీయ జనతా పార్టీ పార్లమెంటు కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గడ్డం శ్రీధర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున పార్టీలు రాష్ట్ర ఓబిసి మోర్చా సహాయ కార్యదర్శిగా సుధీర్ బండారి మరియు ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షుడు శివాజీ పార్టీ ఈ కార్యక్రమం రావడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పునరంకితం కావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మఠం విశ్వనాథ్ స్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలెంకర్ సంతోష్, బొగ్గుల సంతోష్, ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ సురేష్ పూరి, ప్రముఖ న్యాయవాది పాండురంగ రెడ్డి, పూల సంతోష్, వంశీ అడిగే అరుణ్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించిన ముదిరాజులు...



**మనోహరాబాద్, ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి )** మండల పరిధిలో కొండాపూర్ గ్రామంలో ఘనంగా పెద్దమ్మ తల్లికి ముదిరాజులు బోనాలు సమర్పించారు. గురువారం, అంగరంగ వైభవంగా డబ్బు చెప్పులతో పూనకాలతో అమ్మవారికి ముదిరాజులు కలిసికట్టుగా నైవేద్యాలు బోనాలు సమర్పించారు. మాజీ తాజా సర్పంచ్ మమత రవి ఏడవ వార్డు సభ్యుడు చింతల బాబు లతో కలిసి గ్రామం చల్లగా ఉండాలి గ్రామం బాగుంటే అందరూ బాగుండాలని అందరు సుభిక్షంగా ఉంటూ సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండేలా చూడాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ నూకల వెంకటేష్ యాదవ్,చింతల యాదయ్య, అడవి శివయ్య, చింతల బిక్షపతి, కెత్తిమెళ్ళ నవీన్, చింత కింది సత్యానారాయణ గౌడ్, చింతల స్వామి, శేఖర్, కుక్కుదువు బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేటలో బిజెపి ఇంటింటి ప్రచారం

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి; బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో పేట పట్టణ బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్ శ్రీహరి బుగుడాల కృష్ణ జహీరాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బీబీ పాటిల్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ మాట్లాడుతూ పెద్ద శంకరంపేట మండలం లో మహిళలు యువకులు అన్ని వర్గాల ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారన్నారు.. మూడోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు.. కార్యకర్తలు నాయకులు ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి వివరించాలని సూచించారు. జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.. . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు.. నాయకులు.. సూర్య ప్రకాష్.. అనిల్ సుభాష్ నాయక్ బాబు నాయక్... భూషణం.. సురేందర్ రెడ్డి. శంకర్ శ్రీను సురేష్ విజయ్ కుమార్ ఆయా గ్రామాల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మనోహరాబాద్ మండలంలో

# ఎన్నికల ప్రచారం గప్చుప్..

- మండల వ్యాప్తంగా కానరాని ఎంపీ అభ్యర్థుల ప్రచారం
- ప్రచారంలో కానరాని ఇరు పార్టీల ఎంపీ అభ్యర్థులు
- రహస్యంగా కార్యకర్తల సమావేశాలు
- మండలంలో పలు సమస్యలపై ఎంపీ అభ్యర్థులను నిలదీస్తారేమో అని రావడం లేదు అంటున్నారు ప్రజలు




**మనోహరాబాద్,ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి )** మండలంలో తిరుపతిలో ఎంపీ అభ్యర్థుల ప్రచారం మూగపోయింది. మనోహరాబాద్ మండల కార్యకర్తలను ఇతర మండలాలకి తీసుకెళ్లి రహస్య సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. ఇదంతా చూస్తుంటే మనోహరాబాద్ మండల వ్యాప్తంగా ప్రచారం గప్చుప్ గా ఉంది. ఇప్పటివరకు ఏ ఒక్క పార్టీ నాయకుడు గ్రామాల్లో కెళ్ళి ప్రచారం నిర్వహించలేదు. ప్రచార రత్తాలు తిరగడం లేదు. ఇది ఇలా ఉంటే ఎంపీల అభ్యర్థులు వారని ప్రజల్లో సందేహాలు మొదలైతున్నాయి. మండల కేంద్రంలో ఏ ఒక్క రోజు ఎంపీగా పోటీ చేసే అభ్యర్థులు కార్యకర్తల సమావేశం ప్రజల సమావేశం ఏర్పాటు చేయలేదు దీంతో పార్టీలకు చెందిన అభ్యర్థులు ఎవరో కూడా తెలియని పరిస్థితిలో ప్రజలు ఉన్నారు. వారి అవసరం ఉంటే ఓటు వేస్తారులే అన్న విధంగా ఎంపీగా పోటీ చేసే అభ్యర్థులు ధీమాతో ఉన్నారని ప్రజలు ఊహించుకుంటున్నారు. ఎంపీ అభ్యర్థులు తిరగకపోవడానికి కారణం మండలంలో సమస్యలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టే అభ్యర్థులు రావడంలేదని ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

# జ్యోతిబాపూలే చేసిన కృషి ఎనలేనిది



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రజాజ్యోతి :** మహిళల విద్య అభివృద్ధి కోసం మరియు మహిళలకు సమాజంలో సమాన అవకాశాలు కొరకు జ్యోతి బాపూలే చేసిన కృషి నేటి సమాజానికి స్ఫూర్తి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. గురువారం జిల్లా కలెక్టర్ సమావేశ హాలులో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 198 జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలతో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 198 జయంతి కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఆడపిల్లలు చదువుకోవాలి అనే విధానాన్ని అమలులోకి తీసుకువచ్చి మొదటిగా జ్యోతిబా పూలే సతీమణి సావిత్రి బాయి పూలే గారికి విద్య నేర్పించి తద్వారా సమాజానికి విద్యను అందించిన స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిబాపూలే అని కొనియాడారు. సమాజంలో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాల కోసం విశేష కృషి చేశారని సమాజంలో సమానత్వం, అందరూ విద్య నేర్చుకోవాలి మహాత్మా జ్యోతి బాపూలే నేటి సమాజానికి స్ఫూర్తి ప్రదాతగా చరిత్రలో నిలిచిపోతారని చెప్పారు. అటువంటి మహనీయుల త్యాగాల ఫలితమే ఇప్పుడు మన సమాజం అనుభవిస్తుందని అన్నారు. మన రాజ్యాంగంలో మహిళల రక్షణ వారి హక్కులు ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయని వివరించారు. మెదక్ జిల్లా కలెక్టర్ గా రాకముందు వివిధ జిల్లాల్లో సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అనంతరం అదిలాబాద్ కలెక్టర్గా కూడా పని చేశానని మహిళ ఐఏఎస్ ఆఫీసర్లు వద్ద పనిచేసి మంచి అధికారిగా మారడానికి వారిచ్చిన సలహాలు సూచనలు నాకు ఎంతగానో ఉపయోగపడ్డాయని చెప్పారు.ఏ విధమైన కమ్యూనికేషన్ లేని సమయంలో సమ సమాజ స్థాపనకు మహాత్మా జ్యోతిబాపూలే చేసిన సేవలు ఆదర్శనీయమని అన్నారు.సమానత్వం దేశంలో సామాజికంగా, ఆర్థికంగా అన్ని విధాలుగా వెనుకబడిన ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం జ్యోతిబా పూలే విశేషంగా కృషి చేశారని అన్నారు. కుల,వర్ణ, లింగ వ్యవస్థలకు మరియు సాంఘీక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధులు అని మరియు దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కొరకు జ్యోతిరావు పూలే చేసిన కృషి ఎనలేనిది వివరించారు. అనంతరం వివిధ సంక్షేమ వసతి గృహాలలో పని చేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులను శాలువాలు ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ అధికారి నాగరాజు గౌడ్, తెలంగాణ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్, టీఎన్జీవోస్, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనురాధ, వసతి గృహ సంక్షేమ అధికారులు, బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ యోధుడు జ్యోతిరావు పూలే




**జహీరాబాద్, ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి న్యూస్ )** బహుజన్ సమాజ్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శశికాంత్ గర్కల జిల్లా కమిటీ సభ్యులతో కలిసి నివాళులు అర్పించారు విద్యా ద్వారానే సమాజాన్ని మార్చాలని అణచివేయబడుతున్న అనగారిన వర్గాల జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించి చైతన్యపరిచిన మహ నీయుడు విద్యా వ్యాప్తి కోసం ఆజన్మాంతం అక్షర యుద్ధం చేసిన గొప్ప సంఘసంస్కర్త ఆది గురువు మహాత్మ జ్యోతిరావు పూలే ఆ మహనీయుని జన్మ దినం సందర్భంగా మిత్రులందరికీ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి శుభాకాంక్షలు బహుజన్ సమాజ్ పార్టీ సంగారెడ్డి జిల్లా కమిటీ తరఫున జిల్లా ప్రజలకు తెలియజేస్తున్నాం. మహాత్మా జ్యోతిరావ్ పూలే 1827 లో మహారాష్ట్రలో జన్మించాడు.పుట్టిన ఎడాది వయస్సప్పుడె, తల్లి మరణించింది. తండ్రి ఒక దాదిని ఏర్పాటు చేశాడు. అమే తల్లిలా జ్యోతిరావ్ పూలేను పెంచింది. స్కూలులో చదువుతున్న పూలేను ఒకరి మాటలు విని స్కూల్ మాన్పించాడు. తండ్రి వెంట పనులకు పోతూ పూలే నిరంతరం పుస్తకాలు చదువుతుండేవాడు.అదో చూసి తండ్రి మరల పూలేను స్కూల్క్ కి పంపించాడు.ఒక రోజు తన మిత్రుడు పెళ్ళికి వెళిన పూలేకి అక్కడ జరిగిన అవమానం మార్చేసింది.ఆయన వైఖరి చూసి,తండ్రి గోవింద్ రావ్ ను స్థానికులు బెదిరించి,భయపపెట్టి జ్యోతిరావ్ పూలే, అతడి భార్య సావిత్రి బాయిలను ఇంట్లో నుండి వెళ్ళగొట్టించారు. అప్పటి నుంచి పూలే ఇంకా మరింత కొరకరాని కొయ్యలా చెలరేగిపోయాడు. శూద్రులను పాఠశాలలో చేర్పించాడు. 1848లో వితంతువులకు హాస్టల్ ఏర్పాటు చేశాడు. వీటన్నటికీ వ్యతిరేకతా వ్యక్తమవుతూనే ఉంది.భార్య సావిత్రి బాయికి చదువు నేర్పి సంచలనం సృష్టించాడు. బ్రిటిష్ గవర్నమెంట్ పూలే పోరాట ప్రతిభను మెచ్చి చేయూతనిచ్చేందుకు ముందు కొచ్చింది! పూలే రచనల్లో గులాంగిరి ప్రసిద్ధి కెక్కింది . సేద్యగాని చర్నాకోల రచన, ఈ దేశంలో దోపిడీ వ్యవస్థను మనకు చూపిస్తుంది. 1878 లో సత్యశోధక్ సమాజాన్ని ఏర్పాటు చేసాడు. బ్రిటీష్ గవర్నమెంట్ పూలేకు 1888 మే 11 బుకర్ వాషింగ్టన్ బిరుదివ్వాలనుకుంది. పూలే కు మహాత్మా బిరుదే కరెక్ట్ అని ప్రజలే మహాత్మాగా పిలుచుకుంటా మన్నారు.1888 లో గుండెపోటు కారణంగా శరీరం కూడి భాగం చలనం లేకుండా పడిపోయింది.

సావిత్రిబాయి పూలే సత్యశోధక్ సమాజాన్ని చూసు కుంటూ పూలె ఉద్యమంలో భాగమైంది.1890 నవంబర్ 28న పూలే నిర్యాణం చెందారు. బాబా సాహెబ్ అంబేడ్కర్ గురువులలో పూలే ఒకరు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జిలు జగదీశ్వర్,మోహన్ ఉపాధ్యక్షలు నరసింహ, ప్రధాన కార్యదర్శి గంగేరి శ్రీధర్, నాయకులు సతీష్, సుధీర్, పస్కె కృష్ణ, రాజు, జైపాల్, కార్యకర్తలు పెద్ద ఏతున్న హాజరై నివాళులు అర్పించారు.

# రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలను తిప్పికొట్టాలి

డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్




**రాయపోల్ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, సామాజిక ఆర్థిక, రాజకీయ న్యాయన్ని అందిస్తున్న భారత రాజ్యాంగాన్ని మార్చే శక్తుల కుట్రలను ఓటు అయుధంతో తిప్పికొట్టాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపు నిచ్చారు.గురువారం నాడు మహాత్మా జ్యోతి బాపూలే 197 వ జయంతి ని పురస్కరించుకొని గజ్వేల్ అంబేద్కర్ సర్కిల్ లో పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రచారోద్యమాన్ని శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల జీవితాలకు చదువు అనే అయధాన్ని ఇచ్చి బ్రహ్మణీయ దోపిడి పిడన నుండి పూలే కాపాడారని గుర్తు చేశారు. తోలి సామాజిక విప్లవ కారుడు పూలే అన్నారు.పూలే ను రాసిన గులాంగిరి తదితర పుస్తకాలను అధ్యయనం చేసి తన పోరాటాలను అదర్శం చెసుకొని తన గురువు గా ప్రకటించుకున్న డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని అందించరన్నారు.400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని పదె పదె ప్రకటిస్తున్న కేంద్ర మంత్రుల కుట్రలను అర్ధము చెసుకొని రానున్న పార్లమెంటు ఎన్నికలలో బిజెపి ని ఓడించి రాజ్యాంగాన్ని రక్షించుకొవాలన్నారు.ఈ కార్యక్రమంలో దళిత ఉద్యోగుల ఐక్య వేదిక నాయకులు పి.ఎల్లయ్య, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, ప్రజా కళకారులు జాలిగామ బాల్ నర్సయ్య,ఎర్ర మల్లేశం,డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## దామరకుంట లో రంజాన్ పండుగ సంబరాలు



**మర్కూక్ ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి ):** దామరకుంట గ్రామంలో ఈది ఉల్ ఫితర్ (రంజాన్) పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు మజీద్ ఇమామ్ సాహెబ్, సదర్ రసూల్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ హుస్సేన్ మరియు గ్రామంలోని ముస్లిం సోదరులు మదార్, యాసీన్ ఖలీల్, లతీఫ్, ఖాదర్,రఫీక్ఇంకా చిన్నలు పెద్దలు అందరూ కలిసి అల్లా ప్రార్థనలు చేసి అలాయి బలాయి చేసుకుని షీర్ కుర్మా(పాయసం) ను తీసుకొని చాలా సంతోషంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు.



## జ్యోతిబా పూలే స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం పోరాడుదాం

**జహీరాబాద్, ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి న్యూస్ )** సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతి బాపూలే జయంతి కార్యక్రమం మహాత్మా జ్యోతి బా పూలే స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం పోరాడుదామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ అన్నారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో జ్యోతి బా పూలే జయంతి సందర్భంగా శ్రామిక్ భవన్ లో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. మహిపాల్ మాట్లాడుతూ సామాజిక న్యాయం,కుల,మత తార తమ్యాలు లేని సమాజాన్ని స్థాపించడం జ్యోతి బా పూలే ఆశయం అన్నారు. సామజిక న్యాయం కల్పించిన భారత రాజ్యాంగాన్ని సమూలంగా మర్చి దాని స్థానంలో కుల, మత విద్వేషంతో కూడిన మనుధర్మాన్ని ప్రవేశ పెట్టడం బీజేపీ లక్ష్యంగా ఉందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పూలే జీవితాంతం పోరాడారు అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు సీఐటీయూ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మహీంద్రా & మహీంద్రా ప్రధాన కార్యదర్శి పి. రాజిరెడ్డి, రాక్ వూల్ ప్రధాన కార్యదర్శి నారాయణ, మున్సిపల్ చెత్త సేకరణ యూనియన్ ప్రధా కార్యదర్శి ఎల్లప్ప, నాయకులు సూరి, బాల్ రాజ్, నరేష్, గుండప్ప, నరేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## చేబర్తిలో ఘనంగా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు




**మర్కూక్ ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి)** మహాత్మా జ్యోతి రావు పూలే చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని జెడ్పిటీసీ మంగమ్మ రామచంద్రం, వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాందాస్ గౌడ్ అన్నారు సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి లో గురువారం మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ జాలని యాదగిరి, కో కన్వీనర్ కనకరాజు, స్వేరో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్ని కృష్ణ ఆధ్వర్యంలో సావిత్రి భాయి జ్యోతి రావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వంటి మామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాందాస్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే అదర్షనీయుడు అని, విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అని ఆనాటి కాలంలోనే ప్రతి ఒక్కరికి విద్యను నేర్పడానికి విశేషంగా కృషి చేశారని వారు చూపిన బాటలో ప్రతి ఒక్కరు పయనించాలని యువత ఒక లక్ష్యం ఎంచుకొని దానికోసం కృషి చేయాలని జీవితంలో స్థిరపడి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని యువతకు సందేశాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి,నాయకులు గ్యార మల్లేష్, గుడాల శేఖర్ గుప్తా, ర్యాకం యాదగిరి,రాంబాబు, కొండ యాదగిరి,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంట్ బిజెపి బూత్ కార్యకర్తల సమావేశానికి తరలిన బీజేపీ శ్రేణులు

**మర్కూక్ ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రం నుండి బీజేపీ ఆధ్వర్యంలో మెదక్ బయలుదేరిన బీజేపీ శ్రేణులు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి,సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య మాట్లాడుతూ మెదక్ పట్టణ కేంద్రంలోని చిల్డ్రన్స్ పార్కులో మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించే బీజేపీ బూత్ స్థాయి నాయకుల కార్యకర్తల సమావేశం లో పాల్గొనడం కోసం మర్కుక్ మండలం నుండి పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు కార్యకర్తలు బయలుదేరి వెళ్లడం జరుగుతుందని రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ఖాయం అని భారతదేశంలో ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయం అని అన్నారు ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల బిజెపి మాజీ అద్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ సింగ్, తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, బీసీ మోర్చ అధ్యక్షుడు శ్రీనివాస్,బి జె వై ఏం అధ్యక్షుడు మధు,కుంట సత్యం,చంద్రం,ఈశ్వర్,శ్రీనివాస్ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నరేంద్ర మోడీ నాయకత్వాని బలపరుచుదాం

**దేవనూరు, గోరేపల్లి గ్రామాలలో బిజెపిలో భారీ చేరికలు**

**దేవనూరు గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల శివకుమార్ బిజెపిలో చేరిక**

**.... ఎంపీపీ బాలేశ్వర గుప్తా**

యాలాల్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి

నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. గురువారం దేవనూరు గ్రామంతో పాటు రెండు అనుబంధ తండాలలో, గోరేపల్లి గ్రామంలో బిజెపి విస్తృత ప్రచారాన్ని నిర్వహించి, గడపగడపకు బిజెపి నినాదాన్ని తీసుకువెళ్లారు. అనంతరం గ్రామ యువకులు పెద్ద ఎత్తున బిజెపిలో



చేరారు. వారిని బిజెపి కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజల సహకారంతో మంచి మెజార్టీతో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశంలోని పరిస్థితుల దృష్ట్యా ఎవరిని కలిసినా మోదీ ప్రభుత్వం మళ్లీ రావాలని కోరుకుంటున్నారన్నారు. మోదీ చేతుల్లోనే దేశం భద్రంగా ఉంటుందని.. మోదీ నాయకత్వంలోనే దేశం అభివృద్ధి చెందుతుందని.. మోదీ పాలన లోనే పేదల ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజలందరూ భావిస్తున్నారని చెప్పారు.

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుక

కొడంగల్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి న్యూస్::

ఒక సామాన్యుడిగా మొదలై సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన మహాత్మా జ్యోతిరావ్ పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని తెలంగాణ



రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ కొనియాడారు . వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. జ్యోతిభా పూలే జయంతిని పురస్కరించుకుని మహనీయుడికి నివాళులు అర్పించారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు పూలే ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో భీమేష్, లక్ష్మీనారాయణ, గణేష్ రాథోడ్, బాబ్యానాయక్, రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

మండల వ్యాప్తంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు

వికారాబాద్ జిల్లా కో ఆప్షన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో సంబరాలు

యాలాల్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి

యాలాల మండల వ్యాప్తంగా రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం హిందూ ముస్లింలు కలిసి మతసామరస్యానికి ప్రత్యేకగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని ఆలింగనం చేసుకున్నారు. వికారాబాద్ జిల్లా కో ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రంజాన్





వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరు రాజేందర్ రెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అక్బర్ బాబా మాట్లాడుతూ... ప్రతి ఏడాది హిందూ ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నామన్నారు. మతసామరస్యానికి ప్రత్యేకగా రంజాన్ పర్వదినం నిలిచిందన్నారు. 30 రోజుల కటోర ఉపవాస దీక్షల అనంతరం ఆ భగవంతుని కృపను పొందుతామన్నారు. మండల ప్రజలు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఈ సందర్భంగా అల్లాను ప్రార్థించామన్నారు. ప్రేమ శాంతి సోదర భావం లకు ప్రతీకగా ఈ పర్వదినం నిలుస్తుందన్నారు.

## నవాబుపేట్ మండల కేంద్రంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి

నవాబుపేట్ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాల సమర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడుతూ నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో నవాబుపేట్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు



ఆనందం ఉపాధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత బి శివరాజ్ చంద్రశేఖర్ ట్రెజరర్ ఎన్ జాను బీసీ నాయకులు మధు మరియు కృష్ణ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పార్టీని గద్దె దింపాలి

శ్రమ దోపిడీ, పీడిత ప్రజలను విముక్తి చేయడం కోసమే రైతు సంఘం ఏర్పాటు

ఘనంగా రైతు సంఘం 88 వ ఆవిర్భావ దినోత్సవం వేడుక::

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్

కొడంగల్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి న్యూస్::

రైతు సంఘానికి సుదీర్ఘ చరిత్ర ఉందని శ్రమ దోపిడీ నుండి పీడిత ప్రజలను విముక్తి చేయడం కోసం రైతు సంఘం ఏర్పడిందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్ అన్నారు, ఎఐకెఎస్ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగ గురువారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో ఏఐకే ఎస్ జెండా ఆవిష్కరించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ మాట్లాడుతూ.. దున్నేవాడికే భూమి, ఆంగ్లేయులులు భారతదేశాన్ని విడిచి వెళ్లాలనే నినాదంతో 1936 ఏప్రిల్ 11న స్వాతంత్రోద్యమంలో భాగంగా అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) ఏర్పడిందని అన్నారు.

రైతులు, వ్యవసాయ కార్మికులు, ఇతర గ్రామీణ పేదల్ని సంఘటితపరిచిందని అన్నారు. భూస్వామ్య విధానాన్ని సములంగా రద్దు చేయడం, దున్నేవానికి భూమి ఇవ్వడం, పేద రైతులు, వ్యవసాయ కార్మికుల ఐక్యత పునాదిగా రైతాంగాన్ని ఐక్యపర్చిందని అన్నారు. రైతు సమస్యలపై ఆందోళనలు నిర్వహించడం, ఇతర వర్గాల పోరాటాలకు సంఘీభావం తెలియజేసిందన్నారు. మార్కెట్ గుత్తాధిపత్యంతో సాగే దోపిడీని ఎదిరించిందన్నారు. వ్యవసాయంలో విదేశీ కంపెనీల చొరబాటును తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు రైతుల నడ్డి విరుస్తున్నాయని, దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని, సరైన గిట్టుబాటు ధర లేక రోజుకు 50 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు , స్వామినాథన్ కమిషన్ సిఫారసులు ఇప్పటికీ అమలు పరచడం లేదని, నరేంద్ర మోడీ దేశాన్ని కార్పోరేట్ శక్తుల చేతిలో పెట్టి రైతులకు ద్రోహం చేస్తూ శత్రువుగా మారిపోయాడని విమర్శించారు, ఈ కార్యక్రమంలో భాబ్యా నాయక్, భీమేష్, లక్ష్మీనారాయణ, గణేష్



రాథోడ్, అనిల్, సంతోష్, రాజు, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

-బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరికలు

-కలిసి పని చేద్దాం కార్యకర్తలకు సూచనలు

- పార్టీ కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

-చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి

తాండూరు ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందనే నమ్మకం ప్రతి ఒక్కరిలో ఉందని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు పేర్కొన్నారు . తాండూరు పట్టణ శివారులోని పక్షన్





హాల్ నందు ఏర్పాటు చేసిన తాండూరు మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం రోజు జరిగింది . ఇట్టి సమావేశానికి చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పేదల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఎంతో మంది లబ్ధి పొందుతారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంతోనే ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లోకి రావడం జరుగుతుంది అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే ప్రభుత్వంగా ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు . తనకు టికెట్ రావడానికి పార్టీ ముఖ్యనేతలు, ఎమ్మెల్యేలు, కార్యకర్తల దీవెనలే కారణమని చెప్పారు . అందుకే వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఈ సందర్భంగా ఎంపీ రంజిత్ రెడ్డి చెప్పారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ గెలుపు కోసం కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మల్కపూర్ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి పండరి , ఎంపీటీసీ రవి సింధే,కొత్లపూర్ మాజీ సర్పంచ్ సాయిలు , కోటాబాస్పల్లి శ్రీశైలం , వడ్డే తిమ్మప్ప లక్ష్మణ్ , నారాయణపూర్ భీం రెడ్డి,హమీద్ ,చెన్ గేష్ పూర్ కోనాపూర్ గ్రామాలకు చెందిన నాయకులు కె.రాజు గౌడ్ ,శ్రీనివాస్ రెడ్డి,రవిందర్ గౌడ్, అంతారం తాండ కు చెందిన భద్ర్యా నాయక్ రాంజీ నాయక్ తో పాటు పలు గ్రామాలకు చెందిన 500 మంది కార్యకర్తలు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీలో భరోసా కల్పిస్తూ పని చేయాలని సూచించారు.

ఇట్టి కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వేలివాడ బ్రతుకుల్లో తొలిపొద్దు మహాత్మా జ్యోతిరావు పూలే

టీపీసీసీ రాష్ట్ర క్యాంపేయిన్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం

పూలే జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

చేవెళ్ల ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):

వేలివాడ బ్రతుకుల్లో తొలిపొద్దు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్యాంపేయిన్



కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం అన్నారు. గురువారం నాడు మహాత్మా జ్యోతేబాపులే 197 వ జయంతిని పురస్కరించుకుని చేవెళ్ల మండల కేంద్రంలోని అయన విగ్రహానికి సున్నపు వసంతం, దేవర వెంకటరెడ్డి, ఆగిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు.సమాజంలో కుల లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారని పేర్కొన్నారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అని తెలిపారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదటగా తన భార్య సావిత్రీ బాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు. పూలే ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందిస్తుందన్నారు.బలహీన వర్గాలకు అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలు ఈ అవకాశాలను అందిపుచ్చుకుని విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో మరింతగా ఎదగడమే పూలేకు నిజమైన నివాళులు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ జిల్లా సర్పంచ్ ల అధ్యక్షులు మధుసూదన్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు, చేవెళ్ల ఉపసర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కురువ పాండు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రాయిని శ్యామ్ రాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేగరి రాములు, జంగనోళ్ళ మల్లేష్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మత సామరస్యానికి ప్రతీక అయిన రంజాన్ వేడుకలను చిన్న పెద్ద అని తేడా లేకుండా ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అల్లా ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కోరారు.

చేవెళ్ల (ప్రజా జ్యోతి):

## దుర్గంచెరువులోఘనంగా రంజాన్ వేడుకలు

మోమిన్ పేట్ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)

మోమిన్పేట్ మండల్ వ్యాప్తంగా రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం హిందూ ముస్లింలు కలిసి మతసామరస్యానికి ప్రత్యేకగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని ఆలింగనం చేసుకున్నారు. ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగామాట్లాడుతూప్రతి ఏడాది హిందూ ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నామన్నారు. మతసామరస్యానికి ప్రత్యేకగా రంజాన్ పర్వదినంనిలిచింవు న్నారు. 30 రోజులు ఉపవాస దీక్షలతో అనంతరం



ఆ భగవంతుని కృపను అందుకుంటామన్నారు మండల ప్రజలు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఈ సందర్భంగా అల్లాను ప్రార్థించారు. ప్రేమ శాంతి సోదర భావం లకు ప్రతీకగా ఈ పర్వదినం నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో. మైనార్టీ కమిటీ సదర్ ఎండి షరీఫ్. సదర్ నాయబ్ ఎండి మూలాన. ముస్లిం పెద్దలు కాజా సాబ్ గోరే సాబ్ మగ్గం ముళ్ళ జాంగిర్ సాబ్ దుర్గం చెరువు గ్రామస్తులు పెద్దలు చిన్నలు అందరూ రంజాన్ పండుగను ఎంతో సంతోషంగా జరుపుకున్నారు.

## ఆదర్శనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే

**ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి**

**ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు**

**హాజరైన తాజా మాజీ సర్పంచులు అంబటి ప్రభాకర్, రవి నాయక్**

కొత్తూర్ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)

మహాత్మ జ్యోతిరావు పూలే అందరికీ ఆదర్శనీయుడని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి కొనియాడారు.కొత్తూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ



మాట్లాడుతూ..అంటరానితనం,కుల వ్యవస్థ,అణగారిన కులాలకు విద్యను అందించడంలో ఆయన కృషి ఎనలేనిదని అన్నారు.అలాగే అణగారిన వర్గాల అభివృద్ధి, వారి రాజకీయ న్యాయం అందించడానికి నిరంతరం పోరాటం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ దశరథ్ నాయక్, జయేందర్ రెడ్డి,రాజు గౌడ్,రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్**

**అంబేద్కర్ జీవిత చరిత్ర కర పత్రాలు ఆవిష్కరణ**

చేవెళ్ల ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు



బేగరి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మహేష్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గురువారం చేవెళ్లలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సమాజంలో కులవివక్ష, అసమానతల నిర్మూలనకు పూలే ఎనలేని కృషి చేశారని,దేశంలో ప్రముఖ సంఘ సంస్కర్తలలో ఒకరిగా గుర్తింపు పొందారన్నారు.బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే ఎంతో కృషి చేశారని కొనియాడారు. మహనీయుల సేవలు నేటి తరంతో పాటురాబోయే తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. మహనీయుల అడుగుజాడల్లో యువత నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర కర పత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మల్లె పల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో
# మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు



**మంథని, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** విద్యుత్ బీసీ మిత్రులు, అధికారులు, శ్రేయోభిలాషుల సమక్షంలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. మంథని జ్యోతిరావు పూలే చౌకు వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. తర్వాత మంథని డివిజన్ ఆఫీస్ లో జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మంథని డివిజన్ ఉద్యోగ సంఘాల గౌరవ సలహాదారులు మంథని ఏ. ఈ, మల్లయ్య, సమల శ్రీనివాస్, లింగారెడ్డి, మల్లేశం, పల్లికొండ కుమారస్వామి, శివ సంతోష్ మాట్లాడుతూ దేశంలో గొప్ప సాంఘిక సంస్కర్త సామాజిక విప్లవకారుడు, కుల వివక్ష అంటరానితనంపై పోరాడిన పోరాట యోధుడు, మహిళలకు విద్య హక్కులకై ఉద్యమం చేసిన అట్టడుగు వర్గాల ఆశా జ్యోతి, పీడిత వర్గాల పితా మహుడు, బలహీన వర్గాల బాందవుడు, విద్యా వేత్త, సంఘ సంస్కర్త అయిన జ్యోతి రావు పూలే జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# క్రమశిక్షణతో జరుపుకునే పండుగ రంజాన్

- కఠిన ఉపవాస దీక్షలు ముస్లీం సోదరులతోనే సాధ్యం
- ముస్లీం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేసిన వొడితల ప్రణవ్





**హుజూరాబాద్ / ప్రజాజ్యోతి :** ప్రపంచ దేశాలలో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత కఠిన ఉపవాస దీక్షలతో క్రమశిక్షణతో నియమ నిబంధనలను పాటిస్తూ రంజాన్ మాసాన్ని పవిత్ర మాసంగా పరిగణిస్తూ ప్రార్థనలు చేయడం జరుగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హుజూరాబాద్, జమ్మికుంట పట్టణంలోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరికొకరు ఆప్యాయ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ...నా చిన్నతనం నుండి ముస్లిం సోదరులు జరుపుకునే రంజాన్ పండుగను దగ్గరగా ఉండి చూస్తున్నానని, ప్రతి ముస్లిం సోదరుడు తనకు ఎన్ని కష్టాలు ఉన్న రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేసి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేయడం శుభదాయకమన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని ముస్లిం సోదరులందరికీ మరొకసారి రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్ ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి)** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మేధావి సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ టీ.కే. శ్రీనివాస్ అన్నారు. గురువారం జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను మున్సిపల్ ముందుగల డివైడర్ జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టాపన స్థలం వద్ద జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ టి.కే. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్య లేనిదే ఏమి సాధించలేమని నిరక్షరాస్యత మూలంగా అన్ని అనర్థాలు ఏర్పడతాయి అన్న ఏకైక లక్ష్యంతో జ్యోతిరావు పూలే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే విద్యకు పునాదులు వేశారని సమాజంలో అట్టడుగు వర్గాలు చైతన్యం కావాలంటే అభివృద్ధి చెందాలంటే విద్య ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాంది పలికారన్నారు. అలాంటి మహానుభావుడు జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టాపన నూతన కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు సంకెనపల్లి లక్ష్మణ్, మంద శ్రీనివాస్ గౌడ్, చిలుక రాజేశం, ప్రధాన కార్యదర్శి న్యాతరి శ్రీనివాస్, కార్యదర్శి మంతని రమేష్, సహాయ కార్యదర్శులు కన్నూరి ప్రభాకర్, హకిం, మేకల శ్రీకాంత్, కల్లేపల్లి దేవేందర్, మెరుగు యాదగిరి, కోశాధికారి బోయిన వినోద్, దాసోహం గోపికృష్ణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీగా ఉన్న ఐదేండ్లలో
# మండల అభివృద్ధికి ఏం చేసావ్ బండి సంజయ్



**కొడిమ్యాల,ఏప్రిల్ 11,(ప్రజాజ్యోతి):** ఎంపీ గా గెలిచిన ఐదేండ్లలో మా కొడిమ్యాల మండలానికి బండి సంజయ్ ఎం చేసాడో శ్వేతపత్రం విడుదల చేయాలని పీసీసీ సభ్యుడు గోగూరి మహిపాల్ రెడ్డి డిమాండ్ చేసాడు.కొడిమ్యాల మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి హోదాలో కొండగట్టు అంజన్నను దర్శనం చేసుకొని ప్రచారం ప్రారంభించిన నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పై బీజేపీ నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.అభివృద్ధి పైన చర్చకు రమ్మంటే రాని భాజపా,భారాస నేతలు మంత్రి పొన్నం ప్రభాకర్ పై అవాకులు చేవాకులు పేల్చడం విడ్డూరమని అన్నారు.గత 5 సంవత్సరాలనుండి ఎంపీ గా ఉన్న బండి సంజయ్ మండలానికి చేసిన అభివృద్ధి పైనా,తెచ్చిన నిధుల పైన శ్వేతపత్రం విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు.పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్న కాలంలో కొడిమ్యాల మండల కేంద్రంలో మోడల్ స్కూల్,కస్తూర్బా స్కూల్,జూనియర్ కళాశాల,సబ్ స్టేషన్,జిల్లా స్థాయిలో జేఎన్టీయూ కళాశాల ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు.ఇంకోసారి పొన్నంపై,కాంగ్రెస్ నాయకులపై పిచ్చి పిచ్చి వాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి,కడారి మల్లేశం,చంద్రమోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- రంజాన్ వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే



**గోదావరిఖని, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీ ల సంక్షేమానికి కట్టుబడి ఉందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పునరుద్ఘాటించారు. గురువారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రంజాన్ పవిత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక ఫైవ్ ఇంక్లైన్ లోని ఈద్గా లో జరిగిన రంజాన్ వేడుకలకు ఆయన హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విజయాన్ని అందించారని, జీవితంలో గుర్తుండి పోయేలా పనులు చేస్తానని హామీ ఇచ్చారు.ఈద్గా చుట్టు ప్రహారి గోడ నిర్మాణం చేపడతామని, మైనార్టీ సోదరులకు శుభకార్యాలు జరిపించుకునేందుకు వీలుగా షాది ఖానా నిర్మాణం చేపడతామన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు



**జగిత్యాల, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మానవతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. కుల లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించరన్నారు. అంటరానితనం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు. సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, అధ్యక్షులు కొక్కు గంగాధర్, తిరుపురం రాంచందర్, జాజాల రమేష్, ధూమాల గంగారం, భోనగిరి కిషన్, ఎనగందుల మోహన్, దయ్యాల హన్మంతు, గాలిపెల్లి గంగాప్రసాద్, సురుగు శ్రీనివాస్, బెజ్జంకి సతీష్, భోనగిరి లక్ష్మణ్ తదితర నాయకులు, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేశవపట్నంలో మహా మంత్ర జప కోటి యజ్ఞం ప్రారంభం





**శంకరపట్నం, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి)** కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నం లోని బ్రహ్మ విద్యాశ్రమంలో లోక కళ్యాణార్థం గురు, శుక్రవారాలు రెండు రోజులపాటు నిర్వహించ తలపెట్టిన శ్రీరామ తారక నామ మహామంత్ర జపకోటి యజ్ఞం పారిశ్రామికవేత్త, గ్రామ ఆంజనేయ స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు తణుకు ఓంకారం, భవాని శంకర ఆలయం వ్యవస్థాపక అధ్యక్షులు పాలడుగుల బాబన్నల ఆధ్వర్యంలో గురువారం శ్రీ వ్యాసాశ్రమ వ్యాస పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ పరిపూర్ణానందగిరి స్వాముల వారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మహాత్ములు, పూజ్య పాదులు శ్రీ శ్రీ శ్రీ అపంగానందగిరి స్వామి, జగదీశ్వర నందగిరి స్వామి, చిదానంద గిరి స్వామి వార్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో మొదటగా గణపతి పూజ, నవగ్రహ, శ్రీరామచంద్ర ఆవాహన స్థాపిత దేవతా పూజలు, శ్రీ మద్భగవద్గీత పారాయణం,జప మంత్రం పఠించే వారి గోత్ర నామాలతో జప పత్రాల పూజలు జరిగాయి. అనంతరం శ్రీరామ తారక నామ మహామంత్ర యజ్ఞము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్యధికంగా మహా మంత్రాన్ని జపించిన ఐదుగురిని శ్రీ శ్రీ పరిపూర్ణానంద గిరి స్వామి శాలువా కప్పి సన్మానించారు. నేడు శ్రీరామ తారక నామ మహామంత్ర జత యజ్ఞము, హోమము, శ్రీరామ సహస్రనామార్చన, పూర్ణాహుతి, మహాత్ముల ప్రవచనం వంటి కార్యక్రమాలు జరుగుతాయని, మండలంలోని ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల వారు ఈ కార్యక్రమంలో పాల్గొని సద్గురు పరమాత్మ కృపకు పాత్రుడు కావాలని నిర్వాహకులు తణుకు ఓంకారం, అడుగుల బాబన్నలు కోరారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొను భక్తులకు ఉదయం ఫలహారం, మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవాపరులు పారిశ్రామికవేత్తలు తణుకు ప్రభాకర్, సత్యనారాయణ, కుమారస్వామిలు, మర్యాల మహేందర్ కర్మకొండ రాజయ్య, మండల ఉపాధ్యక్షుడు మోత్కూరి సమ్మయ్య, మాజీ ఎంపిటిసి గుర్రం రామస్వామి, తణుకు శ్రీనివాస్ , పుర ప్రముఖులు తదితరులతో పాటుగా గ్రామ ప్రజలు, ఇతర గ్రామాల వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే పూలే ఆశయం

- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** మహాత్మా పూలే తన తుది శ్వాస వరకు దళితబడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే తపించారని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. గురువారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మహాత్మ పూలే 197వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజేష్ థియేటర్ వద్ద రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళిత,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాల కనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పూలే,ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే నిరంతరం బడుగు బలహీన వర్గాల కోసం శ్రమించారని ,వారి త్యాగం మహోన్న తమైనదన్నారు. అనేక అవమానాలకు ఓర్చి దళిత బడుగు బలహీన వర్గాల ఉద్ధరణనే తమ ఆశయంగా కొనసాగారని గుర్తు చేశారు.త్యాగపూరితమైన వారి జీవితాలు ప్రజలకు ఆదర్శం అన్నారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాల్వ లింగస్వామి, పాతిపల్లి ఎల్లయ్య,తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, చైర్మన్ నాతరి రాయమల్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి, కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య,కార్పొరేటర్లు, మహంకాళి స్వామి బొంతల రాజేష్, ముస్తఫా, కొలిపాక సుజాత, కల్వల శిరీష సంజీవ్, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్,మాలెం మధు, బొమ్మక రాజేష్,టిడిపి నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు కంది చంద్రయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్లు, ఇరుగురాల కిష్టయ్య, గద్దల శశిభూషణ్, దుబాసి బొందయ్య పెగడపల్లి నారాయణ,ఇండిబిల్లి రవీందర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్,కో కన్వీనర్లు, పంజా అశోక్, గొర్రె నర్సింగరావు, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల సమ్మయ్య సింగరేణి ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఈశ్వర్ సింగ్ నాయక్,రామగుండం రైల్వే ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దొమ్మటి సదయ్య, ఎస్సీ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు బుష్పాక సంతోష్, వడ్డేపల్లి, క్రాంతి కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు, శనిగారపు హరీష్, పుల్లూరి మహేందర్ కొంకటి సిద్ధార్థ,దొమ్మటి శేఖర్, మిడిదొడ్డి దేవి ప్రసాద్, పెద్దల్లి రామస్వామి ఉప్పులేటి పవన్ కుమార్, లింగస్వామి, నర్సయ్య పాల్గొన్నారు.

# వాకర్స్ ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలు



**సుల్తానాబాద్ ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి)** ప్రభుత్వ కళాశాల మైదానంలో ఘనంగా రంజాన్ వేడుకలు వాకర్స్ ఆధ్వర్యంలో ఉదయం కేక్ కట్ చేసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ శాంతి,సోదరభవానికి నిదర్శనంగా భావించే పవిత్ర రమజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షల తో ప్రపంచ మానవాళి, శాంతి,కోసం, ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు చేస్తారని, ఆ అల్లాహ్ వారి ప్రార్థనలను మన్నించి మానవాళి సుఖ సంతోషాల తో జీవితం గడపాలని, దేశంలో సోదరభావం పెంపొంది గంగా జమున సంస్కృతి కొనసాగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మంద శ్రీనివాస్ గౌడ్ ఎనగంధుల ఎల్లా రెడ్డి,విజయ కుమార్, స్వామీ,రషీద్ ,రాహీల్, మహఫూజ్ ఆలం, కొమురవెల్లి భాస్కర్, రాంమూర్తి, అమీరిశెట్టి తిరుపతి, బైరాగోని రవీందర్, వెంకన్న, శ్రీనివాస్, మంతెన రమేష్, తదితరుల పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకంక్షలు తెలిపారు.

# ఘనంగా జ్యోతి బాపూలే జయంతి వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్11:** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మాల మహానాడు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతిబా పూలే 197 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. దేశ ప్రజలకు పులే చేసిన సేవలను కొనియాడారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి తిరుపతిరెడ్డి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ దుర్గం మల్లేష్ మాల మహానాడు మండల కన్వీనర్ కాసర్ల సాంబారావు ఎంపీటీసీ మాదాసి సువర్ణ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్తాంద్ర గోవర్ధన్ మాదాసి చందర్చెవుల రాజమల్లు మాదాసు నారాయణ దాసరి రామచంద్రం గీత రాజయ్య బందెల ఎల్లయ్య దాసరి రాజయ్య మహంకాళి దాసరి రాజేశ్వరి భారతిలత లక్ష్మి సరోజన రమ కీర్తన రజిత మన్విత సుమారు 60 మంది పాల్గొన్నారు.

## సామాజిక దార్శనికుడు
# మహాత్మా జ్యోతిరావు పూలే

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగాండ్ల రమేష్ గౌడ్



**కథలాపూర్ ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):** సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగాండ్ల రమేష్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో మహత జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన ధీన జన బాంధవుడని కొనియాడారు. మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, సమసమాజ స్థాపణలో భావి తరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచాడన్నారు. సమాజంలో కులపరమైన వివక్షను, అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహాత్ముడన్నారు. ఆయన ఆలోచనలు లక్షలాదిమందికి శక్తినిస్తాయన్నారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో దొప్పల జలంధర్, కాశీవత్తుల లక్ష్మీరాజం, లింగారావు,గాంధారి శ్రీనివాస్,బొంగు సత్యనారాయణ గౌడ్, అనంతరెడ్డి,నారాయణ గౌడ్,నర్సయ్య,నవీన్,వెలిచాల మధు,తెడ్డు శేఖర్, దివ్వి రాజు, న్యావనంది శ్రీనివాస్,తిరుపతి గౌడ్,ప్రేమ్ పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**కొడిమ్యాల,ఏప్రిల్11,(ప్రజాజ్యోతి):** మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అంబేద్కర్ సంఘ రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం ఎనలేని కృషిని అందించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.వైస్ ఎంపీపీ ప్రసాద్, నెరేళ్ల మహేష్,పర్లపల్లి ప్రభుదాస్, ఆనందం,మాంకాలి గంగయ్య,కోలాపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే తెల్లం

చర్ల, ఏప్రిల్ 12, ప్రజాజ్యోతి

ఆర్ కొత్తగూడెం గ్రామంలో జరిగిన మెగా వాలీబాల్ టోర్నీ మూడు మండలాల స్థాయి వాలీబాల్ పోటీలు చర్ల, దుమ్మగూడెం, వెంకటాపురం మండలాల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన మొదటి విజేతలు కొత్త మారేడుబాక టీం కి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా



20,000 రూపాయలు మొదటి బహుమతి అందజేశారు. రెండవ విజేతగా చర్ల మండలం కొయ్యూరు గ్రామస్తులు ఇందుల రామారావు సత్యవతి జ్ఞాపకార్థం రెండవ బహుమతి 12వేల రూపాయలు వారి కుమారులు రమేష్, బుచ్చిబాబు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. మూడో బహుమతిగా అంజి పాక గ్రామస్తులు 6000 సూరిబాబు మామిడిగూడెం గారిచే ఇవ్వడం జరిగింది. ఈ మెగా వాలీబాల్ టోర్నీలో సహకరించిన గ్రామస్తులు గ్రామ ప్రజలు ,యువజన నాయకులు, గ్రామ పెద్దలు తుర్రం రవికుమార్, మహమ్మద్ ఇర్షాద్, కొల్లూరి ప్రవీణ్, మురారి ,బిందు, ప్రతాప్, వరుస పవన్, మొగలి రాజేష్ ,లంక సాగర్, ఆకుల భాను కుమార్ ,బెల్లం అనిల్ కుమార్, ఇమ్రాన్ భాయ్ అదేవిధంగా సహకరించిన గ్రామ పెద్దలు జోగిరాజు, చిట్టిబాబు రాజు, సీతారామరాజు, రాజాబాబు గారు, కెల్లా రామ,చింతకాయల హరిబాబు, కారం నరేష్, సాగర్, యుగంధర్, ఇందుల రమేష్ ,ఇందల బుచ్చిబాబు తరపున హృదయపూర్వక అభినందన ధన్యవాదాలు తెలియజేసారు.

## మజ్జిగ పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

కల్లూరు ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని చంద్రుపట్ల రోడ్లో మట్ట యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంలో మంచినీళ్లతో పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాఘమయి దయానంద్.నాలుగవ రోజు చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే రాగమయి దయానంద్



చలివేంద్రం తో పాటు మజ్జిగ పంపిణీ ఏర్పాటుచేసిన మట్ట యూత్ సభ్యులందరినీ అభినందించారు.ఎండలు మండుతుండటంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా గర్వించదగ్గ విషయమని ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారిని కోరారు. అటుగా వస్తూ పోతూ ఉన్న బాటసారులకు ఎమ్మెల్యే రాగమయి చేతుల మీదుగా చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్,జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు భాగం ప్రభాకర్ చౌదరి కాంగ్రెస్ నాయకులు యాసా శ్రీకాంత్ నోటి కృష్ణారెడ్డి కాంగ్రెస్ నాయకులు శివకుమార్ నాయక్ కుంచాల గురవయ్య బైర్ల కాంతారావు ఉబ్బన బాబురావు బత్తులపల్లి కృష్ణారెడ్డి బీసీ నాయకులు లింగనబోయిన పుల్లారావు, బట్టు బాలకృష్ణ మూకర విజయరావు ఎస్కే ఉస్మాన్ కుసునూరు బాల నాగేశ్వరరావు కాంగ్రెస్ సాంబ పొన్నూరు వెంకటేశ్వరరావు పసుపులేటి శ్రీనివాసరావు తోట సుబ్బారావు పాప బత్తిని నగేష్ వంశీ నాయక్ కంభంపాటి పుల్లాచారి పంతులు దామాల సురేష్ కాంగ్రెస్ యువ నాయకులు నల్లగట్ల కిషోర్ బొల్లం ఉపేంద్ర గౌడ్ బొడ్డు తిరుపతిరావు గౌడ్ మట్ట ప్రవీణ్ గోపాలరావు బొల్లెపోగు రవి,తండు రాములు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ గరుడ స్వామికి పూజ

ఎర్రుపాలెం, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి :

జమలాపురం స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో జరుగుచున్న వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలు మూడవ రోజుకు చేరుకున్నాయి సకల





దేవతలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవములను తిలకించేందుకు ఆహ్వానిస్తూ, స్వామివారి వాహన రూపుడైన గరుడ స్వామి వారిని ప్రత్యేక పూజలు సల్పి "ధ్వజారోహణం" కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవ ప్రాత:కాల అర్చనలు, సహస్రనామార్చనలు, "గోపూజ" వంటి వైదిక క్రియలతోపాటు "బలిహరణ" కార్యక్రమం నిర్వహించారు. ధ్వజారోహణ సమయంలో గరుడ స్వామి వారికి నివేదించిన "గరుడ ముద్ద" ప్రసాదమును సంతానము కోరుకునే భక్తులకు ఇవ్వడం అయినది. స్వామివారి ఉత్సవములను తిలకించిన భక్తులు ఆనంద పరవశులైనారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేయడం జరిగినది. సాయంకాలం ఐదు గంటల 30 నిమిషాల నుండి "మయూర వాహనం" పై స్వామివారు ఉభయ దేవరులై అలివేలుమంగ పద్మావతి సమేతుడై గిరిప్రదక్షిణ గావించినారు. స్వామి వారి గిరిప్రదక్షిణలో శ్రీ వెంకటేశ్వర కోలాట బృందం జమలాపురం వారు కోలాటం ఆడటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, వ్యవస్థాపకుడు కుటుంబ సభ్యులు ఉప్పల వెంకట జయదేవ శర్మ, ఆలయ పర్యవేక్షకులు కె విజయ కుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకులు విజయ దేవశర్మ, అర్చకులు రాజీవ్ శర్మ, ఆలయ వేద పండితులు, అర్చకులు, సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# రామా కనవేమిరా..

అక్రమ మద్యం దందా పై చర్యలేవి?

కండ్లుండి కబోదుల్లా మారిన యంత్రాంగం..

దొరికినంత దోచుకుంటున్న అక్రమార్కులు.

కల్తీ మద్యంతో జేబులకు చిల్లు, అనారోగ్యంతో ఆస్పత్రిలో బిల్లు..

భద్రాచలం, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి

భద్రాచలం పట్టణంలో ప్రభుత్వం కేటాయించింది కేవలం 5 వైన్ షాపులు మాత్రమే. ఇవి కూడా ఏజెన్సీ చట్టాలకు లోబడి నిర్వహించాల్సి ఉంది. కానీ టెండర్లు వేసేది గిరిజనుల పేర్లు మీద, వ్యాపారం చేసేది గిరిజనేతరులు .అంతేకాకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం కల్తీ చేయకూడదు, ఈ వైన్ షాపుల్లో మద్యం వేరే షాపులకు అమ్మ రాదు, ప్రభుత్వ నిర్ణయించిన ఎమ్మార్పీ రేట్లకే విక్రయించాలి, గుడికి బడికి దూరంగా ఉండాలి, జనావాసాలకు దూరంగా ఉండాలి అనేటటువంటి నిబంధనలు ఉన్నా కూడా భద్రాచలం పట్టణంలో మాత్రం అవేమి పాటించటం లేదు అనేది ఓపెన్ సీక్రెట్. దీనితోపాటు ఈ వైన్ షాపుల మీద వచ్చిన ఆదాయం సరిపోనట్లు ,ఈ షాపుల మీద పెట్టుబడులు పెట్టిన కొంతమంది గిరిజనేతరులు సిండికేట్ గా మారి 600 పై చిలుకు బెల్టు షాపులు సృష్టించి,ప్రభుత్వం కేటాయించిన వైన్ షాపుల్లోని ప్రధాన బ్రాండ్ల కొరత సృష్టించి అవే బ్రాండ్లను బెల్ట్ షాపులకు విక్రయించి, అధిక మొత్తంలో వసూలు చేస్తూ, అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్న కూడా ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులకు మరియు





సిండికేట్ వ్యాపారస్తులకు ఉన్న అక్రమ సంబంధం ఏమిటో తెలియక నివ్వెరపోతున్న భద్రాచలం ప్రాంతవాసులు.బెల్టు షాపులు నడపకూడదని నిబంధనలు ఉన్నా కూడా సిండికేట్ వ్యాపారస్తుల దగ్గర ముడుపులు తీసుకొని, అక్రమ మద్యం వ్యాపారం చేయడానికి సంబంధిత అధికారులే ప్రోత్సహిస్తున్నట్లు చర్చించుకుంటున్న ప్రజలు. వరుసగా ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చి ఫిర్యాదులు వెళ్లిన సమయంలోనే కంటి చూపు చర్యల్లో భాగంగా తాత్కాలికంగా ఒక్కరోజు బెల్ట్ షాపుల మీద దాడులు చేయడం మళ్లీ మరుసటి రోజు నుంచి తీసుకుని వ్యాపారాలు కొనసాగించండి అని వారే సలహాలు ఇవ్వడం భద్రాచలం పట్టణంలో నిత్య కృతి గా మారింది. పట్టణంలోని అనేకమంది మహిళలు,పుర ప్రముఖులు, వివిధ రాజకీయ నాయకులు ఎప్పుడైనా ఒత్తిడి తీసుకు వస్తే సంబంధిత అధికారులే మధ్యవర్తులుగా మారి సెటిల్మెంట్లు చేసిన దాఖలాలు ఎన్నో ఉన్నాయని ప్రచారం జరుగుతూనే ఉంది. దానికి తగ్గట్టుగానే వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం. శ్రీరామనవమి సమీపిస్తున్న వేళ అనేక బెల్ట్ షాపుల ద్వారా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోమని షాపుల యొక్క ఫోటోలు తీసి మరి సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకునే పరిస్థితి లేకపోవడం వలన, అసలు సంబంధిత అధికారులు ఏ శాఖలో పని చేస్తున్నారు అని అనుమానాలు ప్రజల్లో నెలకున్నాయి. ఈ నేపథ్యంలో ఈ అక్రమ మద్యం దందా మూసి వేయడం కోసం జిల్లా కలెక్టర్ , ఎక్సైజ్ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు మరియు ఆ శాఖ మంత్రివర్యులు కలిగించుకొని ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం ఉన్న భద్రాచలంలో ఈ అక్రమ మద్యం దందా కి అడ్డుకట్ట వేయాలని కోరుతున్న భద్రాచల ప్రాంతవాసులు మరియు రామభక్తులు.

"దొంగలు దొంగలు ఏకమై, ఊళ్ళను పంచుకుంటున్నారు" అనే చందంగా ఉంది భద్రాచలం ప్రాంతంలో ఉన్న మద్యం సిండికేట్ వ్యాపారస్తులు మరియు సంబంధిత అధికారుల తీరు.చీమ చిటుక్కుమన్నా వాలి పోవాల్సిన అధికారులు,ఎక్కడెక్కడ బెల్ట్ షాపులు ఉన్నాయో మేమే చూపిస్తాం, ఒక్కసారి రండి అని ఎవరు ఫోన్ చేసినా కూడా ఎందుకు రాలేకపోతున్నారు?? వాళ్లు ఏ శాఖకు పని చేస్తున్నారు?? జీతాలు దేనికోసం తీసుకుంటున్నారు?? అసలు స్పందించాల్సిన అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్టు ఉంటున్నారు?? ఇలాంటి అధికారుల మీద రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోదు?? అని బాహాటంగానే చర్చించుకుంటున్న భద్రాద్రి వాసులు. అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్న సిండికేట్ దారులకు మరియు చర్యలు తీసుకోవాల్సిన అధికారం ఉండి కూడా మిన్నకున్న అధికారులకు ఉన్న అవినాభావ సంబంధం ఏమిటి ?? అసలు వీరి మధ్య జరిగిన ఒప్పందం ఏమిటి??ఎవరెవరికి ఎంతెంత ముడుతున్నాయి??ఎవరు ఎందుకు స్పందించడం లేదు??ప్రభుత్వం కోసం పని చేస్తున్నారా లేక అక్రమ మద్యం వ్యాపారులతో కలిసి నాకింత, నీకింత అనే కాన్సెప్ట్ తో పని చేస్తున్నారా !! అనే దాని మీద ప్రజల నుంచి ,మీడియా నుంచి పలు అనుమానాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ప్రజా జ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### జిల్లావ్యాప్తంగా 128 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి :

ధాన్యం సేకరణలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. గురువారం కలెక్టర్ అన్నపురెడ్డిపల్లి మండల పరిధి గుంపెన, నామవరంలలో పీఏసీఎస్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి కోతలు చాలా చోట్ల పూర్తయ్యాయని, రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు కొనుగోలు కేంద్రాలలో తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 128 కొనుగోలు కేంద్రాలను మంజూరు చేసి ప్రారంభించామని తెలిపారు. ప్రతి కేంద్రంలో గన్ని బ్యాగులు, తేమ పరీక్ష పరికరం, తూర్పారబట్టిన యంత్రం, టార్పాలిన్ లు అందుబాటులో ఉంచామని చెప్పారు. రైతులు ఎఫ్ఏక్యూ ప్రకారం తేమశాతం, తాల్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కేంద్రాల్లో ధాన్యాన్ని తూకం వేసి పరిశీలించి, తేమ శాతం ఎంత ఉందని తనిఖీ చేశారు.ఏ మిల్లుకు ట్యాగ్ చేసింది ఆ మిల్లుకు పంపాలని, ఏ రోజు సేకరించిన ధాన్యం అదే రోజు రవాణ అయ్యేలా చూడాలన్నారు. కౌలు రైతుల జాబితా తయారు చేసి ముందస్తుగా టోకెన్లు ఇవ్వాలని, ధాన్యం డబ్బుల చెల్లింపులో ఇబ్బందులు రాకుండా జాగ్రత్త తీసుకోవలన్నారు. కేంద్రాల వద్ద ఉన్న రైతులతో కలెక్టర్ దిగుబడి ఎలా ఉంది, కేంద్రాల్లో ధాన్యం అమ్ముతున్నారా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలుకు నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యం తీసుకొచ్చేలా రైతులను ప్రోత్సాహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ నామవరం గ్రామంలో నీటి సరఫరా స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామాల్లో పర్యటించి స్థానికులను నీటి సరఫరా తీరు ను అడిగి తెలుసుకుంటూ ప్రతిరోజు ఎంతసేపు నీరు సరఫరా అవుతుంది? నీటి సరఫరా తీరును అధికారులు పర్యవేక్షిస్తున్నారా? అని క్షేత్ర స్థాయి స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు గ్రామాల్లో ఎన్ని నల్లా కనెక్షన్ లు ఉన్నాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకు న్నారు నీటి సరఫరా తీరు ను స్థానికులను అడిగి తెలుసుకొని నీటి వృధా ను అరికట్టాలని, అవసరాల మేరకు నీటిని వినియోగించుకోవా లని తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో ఎండల ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున గ్రామాలలోని నీటి నిలువలను వృధా చేయకుండా సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరారు. జిల్లాలో ఎలాంటి త్రాగునీటి సమస్య లేదని అయినప్పటికీ ప్రజలు త్రాగు నీటని వృధా చేయరాదని నిత్యవసర అవసరాలకు ముడి నీరును ఉపయోగించుకోవాలని కోరారు. గ్రామాలలో ఉన్నటువంటి బోర్ వెల్స్ పనితీరును గ్రామాల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు. ప్రజలకు తాగునీటి సమస్య



తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రస్తుతం ఉన్న నీటి వనరులను ఉపయోగించుకుంటూ, గ్రామాల్లో మరమ్మత్తులలో ఉన్న చేతి పంపులు, బోర్లు , మంచినీటి బావులు, తదితర వాటర్ సప్లై వనరులను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టరు వేణుగోపాల్, వ్యవసాయ అధికారి బాబురావు, డిఎం సివిల్ సప్లై అధికారి త్రీనాథ్ బాబు, తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఎంపీడీవో మహాలక్ష్మి, అశ్వారావుపేట ఇంచార్జి ఏ డి ఏ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, గ్రామపంచాయతీ సెక్రటరీలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలె ఆశయాలను సాధించాలి..

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు

పెనుబల్లి, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):

పెనుబల్లి మండలం చలమాల సూర్యనారాయణ భవనం నందు



గురువారం మహాత్మ జ్యోతి రావు పూలె 197 వ జయంతి కార్యక్రమన్ని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి శేషు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు మాట్లాడుతూ భారతదేశాన్ని పట్టి పిడుస్తున్న అంటరాని తనాన్ని, కుల వివక్ష పోవాలని నిరంతరం పూలె అలుపెరుగనిపోరాటం చేసారని మహిళా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసారని, వితంతువులకు మరో వివాహం చేయటం తో పాటు కుల వివక్ష, అంటరానితనం, మహిళలపై సాంఘిక దుష్ప్రచారాలు మాసిపోవాలి అంటే విద్యార్థులు అవసరం అని ఆనాడే మహాత్మ జ్యోతిరావు పూలె గుర్తించి వారి కోసం ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేసారని చెప్పారు. ఆయన ఆశయాల కోసం మనం అందరం కలిసి కట్టుగా పని చేసి ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్ళాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ నాయకులు దారావత్ అశోక్, వసంత మహేష్, ములుగుమాటి కార్తీక్, ఉప్పతల ఈశ్వర్ కళ్యాణ్, ప్రజా సంఘం నాయకులు చరమ్మా, మార్థమ్మా, నారాయణ, నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే

### టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు

### టీజీవో భవన్లో ఘనంగా మహాత్మా జ్యోతిరావుపూలే 198వ జయంతి వేడుకలు

ఖమ్మం, ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నవయుగ వైతాళికులు, సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిరావుపూలే అని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం నగరంలోని టీజీవో భవనంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ, మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే 198వ జయంతి వేడుకలను గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మహాత్మ జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ... 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించిన మహాత్మా జ్యోతిరావుపూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తూ తన జీవితాన్నే త్యాగంచేసి బాల్య వివాహాలు నిర్మూలనకు ఎంతో కృషిచేసినారన్నారు. సత్యశోధక్ సమాజ్ స్థాపించి మనుషుల మధ్య అసమానతలు సృష్టిస్తున్న కుల నిర్మూలనకు నిరంతరం శ్రమించిన శ్రామిక జీవి మహాత్మా జ్యోతిరావుపూలే అన్నారు. రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సామాజిక సంస్కర్తలకు మార్గదర్శకులు మహాత్మా జ్యోతిరావుపూలే అన్నారు. ఆయన అడుగుజాడల్లో మనమందరం ముందుకు వెళ్లాలని, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఓ అసోసియేట్ ప్రెసిడెంట్ రమేష్, జిల్లా ట్రెజరర్ శేషు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు వల్లోజి శ్రీనివాసరావు, ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంటపల్లి సత్యనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్ బానోత్ దస్రు, వేల్పుల శ్రీనివాసరావు, ప్రసన్న కుమార్, ఎన్ వి కృష్ణారావు, కనపర్తి వెంకటేశ్వర్లు, టీజీవో ప్రధాన కార్యదర్శి సుధారాణి, లావణ్య, జే.వి రామకృష్ణ, పి వీరస్వామి, టీఎన్జీవో నాయకులు గంగవరపు బాలకృష్ణ, తాళ్లూరి శ్రీకాంత్, జైపాల్, హరికృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన సమాజానికి మార్గదర్శకుడు పూలే

ఖమ్మం ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి. నూతన సమాజానికి విద్య మాత్రమే ఆలంబనమని , నాడు మార్గదర్శకత్వం వహించిన మహాత్ముడు పూలే అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు , సీనియర్ లెక్చరర్ , ఉద్యమకారిణి కే . విజయలక్ష్మి లు కొనియాడారు. గురువారం ఖమ్మం నగరంలో సావిత్రి మాత సైన్యం బి రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత పూలే చిత్రపటానికి పూలమాల లు వేసి , ని వా ళు ల ు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాటి సామాజిక పరిస్థితుల నేపథ్యంలో చదువు యొక్క ప్రాధాన్యతను గుర్తించి , ఆ చదువు తోనే బడుగు,



బలహీన వర్గాల సా ధికారత సాధ్యమవుతుందని , తద్వారా నూతన సమాజ నిర్మాణం జరుగుతుందని విశ్వసించిన పూలే అందుకు అనుకూలంగా నిర్మాణ పనులు ప్రారంభించారని పేర్కొన్నారు. పూలే ఆలోచన , కార్యాచరణ , నిబద్ధత , దా ర్శనికత కారణంగానే నేడు ఎంతోమంది బడుగు బలహీన వర్గాలు ఉన్నత పదవులను అధిరోహించగలిగారని తెలిపారు. విద్య మాత్రమే కాకుండా ఇతర సామాజిక రుగ్మతలపై కూడా అలుపెరగని పోరాటం చేసిన యోధుడు మహాత్మా పూలే అని చెప్పారు. నేటి పరిస్థితుల నేపథ్యంలో కూడా పూలే సిద్ధాంతం ఆచరణీయమన్నారు. పూలే స్ఫూర్తి తో భవిష్యత్తు ఉద్యమాలను , ప్రణాళిక బద్ధంగా సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరనారి సావిత్రి మాత సైన్యం బి రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం గౌరవ సలహాదారులు షేక్. నజీమా , సంఘం జిల్లా కన్వీనర్ ఉపేంద్రబాయి , కో కన్వీనర్ ఎం. ఝాన్సీ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు బానోతు బద్రు నాయక్ , బట్టు రాజేందర్ , దీనకుమారి , వీరన్న నాయక్ , కృష్ణవేణి, సునీత, లక్ష్మి, ఉష , జ్యోతి ,కల్పన ,స్వరూప, జంగిపల్లి రవి ,నాగేశ్వరావు , రాధిక , రవీందర్ నాయక్ ,సతీష్ నాయక్ ,రాము ,శ్రీను ,నాగరాజు , సురభి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈసారి ముందుగానే రుతుపవనాల రాక

మొదటిపేజీ తరువాయి..

రుతుపవనాలు ముందుగానే వచ్చే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. దీంతో కర్ణాటక రాష్ట్రంలో మంచినీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నారు. దేశంలోని మరికొన్ని నగరాల్లో కూడా నీటి ఎద్దడి నెలకొంది. ఈ తరుణంలో రాబోయే వర్షా కాలంలో వర్షాలు కురుస్తాయా..? లేదా..? అనే అనుమానాలను పటాపంచలు చేస్తూ భారత వాతావరణ శాఖ కీలక విషయాన్ని వెల్లడించింది. జూన్-ఆగస్టు నాటికి లా నినా పరిస్థితులు ఏర్పడితే గతేడాది కంటే ముందుగానే రుతుపవనాలు వస్తాయని.. దీంతో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ వర్షాలు కురిసే విధంగా బలమైన రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. హిందూ మహాసముద్రంలో ద్విధ్రువ పరిస్థితులతో పాటుగా లా నినా పరిస్థితులు ఏకకాలంలో యాక్టివ్ అవ్వడంతో రుతుపవనాలు ముందుగానే వస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. రుతుపవనాలు అల్పపీడనాలు పశ్చిమ, వాయువ్య భారతదేశం, ఉత్తర అరేబియా సముద్రం మీదుగా విస్తరించి ఉంటాయని తెలిపింది.దీంతో సముద్రమట్టాలు కూడా పెరుగుతాయని వెల్లడించింది. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో వర్షపాతం పెరుగుతుందని.. దీంతో దేశంలో సాధారణ వర్షానికి మంచి వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది.



# భర్తకూ భరణం చెల్లించాల్సిందే



మొదటిపేజీ తరువాయి..

తన ఉత్తర్వుల్లో పేర్కొంది. భర్త తనను తాను పోషించుకోలేక పోతున్నందునా ఉద్యోగం చేస్తున్న భార్య భరణం చెల్లించాల్సి ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. హిందూ వివాహ చట్టంలోని నిబంధనల్లో భార్యాభర్తల బంధం ఎంతో పవిత్రమైందని చెబుతారని జస్టిస్ షర్మిలా దేశ్‌ముఖ్‌తో కూడిన సింగిల్ బెంచ్ పేర్కొంది. అంటే కష్ట సుఖాల్లో భార్యాభర్తలు ఒకరికొకరు తోడుగా ఉండాలని అర్థమని వివరించింది. అసలేమైందంటే.. మహారాష్ట్రకి చెందిన ఇద్దరు దంపతులు విడిపోయారు.తన మాజీ భర్తకు నెలవారీ భరణం కింద రూ.10 వేలు చెల్లించాలని సివిల్ కోర్టు 2020 మార్చిలో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ సదరు మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. కుటుంబ న్యాయస్థానం దంపతులకు విడాకులు మంజూరు చేయడంతోపాటు తన మాజీ భార్య నుంచి నెలవారీ భరణం కోరుతూ భర్త దాఖలు చేసిన పిటిషన్‌ని స్వీకరించింది. అనారోగ్యం కారణంగా తాను పని చేయలేకపోతున్నానని, అందువల్ల బ్యాంక్ మేనేజర్‌గా ఉద్యోగం చేస్తున్న తన మాజీ భార్య నుంచి భరణం పొందడానికి అర్హుడని బాధితుడు పేర్కొన్నారు. ఇప్పటికే గృహ రుణం చెల్లించడంతోపాటు ఇద్దరు పిల్లల పెంపకం తదితర బాధ్యతలు ఉన్నందున మాజీ భర్తకు భరణం చెల్లించే స్థితిలో లేనని ఆమె కోర్టులో వాదించింది. 2019లో ఉద్యోగానికి రాజీనామా చేశానని, ఆ సమయంలో ఎలాంటి ఆదాయ వనరులు లేవని ఆ మహిళ పేర్కొంది. అయితే ఉద్యోగం లేకుండా తాను, పిల్లలను ఎలా చూసుకుంటుందో మహిళ వెల్లడించాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం మహిళ తాను సంపాదిస్తున్న విషయాన్ని వివాదం చేయడం తగదని.. మహిళ తనకు ఉద్యోగం లేదని చూపించడానికి ఎలాంటి సాక్ష్యాలను సమర్పించలేదని జస్టిస్ దేశ్‌ముఖ్ చెప్పారు. అలాంటప్పుడు భర్తకు భరణం సమర్పించడంలో ఉన్న అభ్యంతరం ఏంటో మాజీ భార్య చెప్పాలని సూచించారు. అనారోగ్యంతో ఉన్న మాజీ భర్తకు ప్రతి నెల రూ.10 వేలు ఇవ్వాల్సిన బాధ్యత భార్యపై ఉందని చెబుతూ కోర్టు తీర్పు వెలువరించింది.

## మద్దతు ధర, ఉద్యోగాల కల్పన

# ఏమయ్యింది?

మొదటిపేజీ తరువాయి..

చేస్తుండగా.. మరోవైపు యువత ఉద్యోగాలు ఇవ్వండి అని కోరుతున్నారు. వారి ఆకాంక్షలను కేంద్రం పట్టించుకోవట్లేదు. దేశంలో ప్రధానంగా ఉన్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలను మీడియా చూపించదు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి. ప్రజాసంక్షేమాన్ని మరిచిని బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలి. ఇది వెనుకబడిన, దళితులు, గిరిజనులు, సాధారణ వర్గాల ప్రజల ఎన్నిక. దేశంలోని అతిపెద్ద మీడియా సంస్థల యజమానుల జాబితాలో వెనుకబడిన, గిరిజన, దళిత, మైనారిటీ వర్గాలకు చెందిన వ్యక్తులు కనిపించరు.



మీడియాను కేవలం 15-20 మంది మాత్రమే నియంత్రిస్తున్నారు. వారు ప్రధాని మోదీనే పగలు, రాత్రి చూపిస్తున్నారు. వారికి ప్రజా సమస్యలు పట్టవు. అందుకే సమస్యలను చూపించరు' అని రాహుల్ విమర్శించారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బడా పారిశ్రామికవేత్తల నుంచి బీజేపీ డబ్బులు తీసుకుంటోందని రాహుల్ ఆరోపించారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశారని అన్నారు. రానున్న ఎన్నికలు దేశంలోని పేద ప్రజలకు, 22-25 మంది బిలియనీర్లకు మధ్య జరిగే పోరు అని ఆయన అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోదీని 15-20 మంది పారిశ్రామికవేత్తల లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేశారని ఆరోపించారు. మాఫీ చేసిన సొమ్ముతో 24 సంవత్సరాల పాటు దేశ వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించవచ్చని రాహుల్ అన్నారు. దేశ చరిత్రలో తొలిసారిగా రైతులు పన్నులు చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజస్థాన్‌లో ప్రచారం సందర్భంగా రాహుల్ కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టోని గుర్తుచేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటన్నింటినీ తూచా తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు.

# ఘనంగా 'ఈద్' వేడుకలు

- ప్రేమ, స్నేహం, సామరస్యానికి ప్రతీక రమజాన్ .
- ప్రేమను పంచండి..స్వార్థాన్ని వీడండి
- కుల మతాల మధ్య చిచ్చు పెట్టే శక్తులను మట్టి కరిపించాలి
- ఈదుల్ ఫిత్ర్ వేడుకల్లో ఉస్మాన్ ఖాన్
- వేడుకల్లో పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి..

ములకలపల్లి, ఏప్రిల్ 11, ప్రజాజ్యోతి: ప్రేమ, స్నేహం, సామరస్యం, సోదర భావాలకు ప్రతీక రమజాన్ పర్వదినమని ప్రముఖ పాత్రికేయులు యండి. ఉస్మాన్ ఖాన్ అన్నారు. మండల వ్యాప్తంగా ముస్లిం సహోదరులు గురువారం రమజన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ములకలపల్లి, జగన్నాధపురం ఈద్గా లలో ప్రత్యేక నమాజులు ఆచరించి, ఘనంగా నిర్వహించారు. జగన్నాధపురంలో జరిగిన 'ఈద్ ' వేడుకల్లో ఉస్మాన్ ఖాన్ మాట్లాడుతూ... సమాజంలో మానవుల మధ్యప్రేమ, సమానత్వం, సోదరభావం, ఐక్యత, సామరస్యం, పరస్పర అవగాహన పెంపొందాలన్నారు. మానవులు పరస్పరం ఒకరినొకరు ప్రేమించుకోవాలని, ఒకరినొకరు అర్థం చేసుకోవాలని, మనసులోని కల్మషాన్ని కడిగేసి, గుండెలనిండా ప్రేమను నింపుకోవాలని సూచించారు. ఎవరికి కష్టమొచ్చినా స్పందించాలనీ, సంతోషంలో అందరినీ భాగస్వాముల్ని చేయాలన్నారు. రమజాన్ మాసంలో అలవరచుకున్న ప్రేమ, సహనం, త్యాగం, పరోపకారం లాంటి సుగుణాలను మిగతా పదకొండు నెలల్లో కూడా



ఆచరించాలన్నారు. దేవుడు మానవాళిపై కురిపించిన అనుగ్రహాలన్నిటిలో పవిత్రఖురాన్ అవతరణ గొప్ప అనుగ్రహమన్నారు. మానవుడి భౌతిక అవసరాలకోసం సృష్టిలో అనేక ఏర్పాట్లు చేసినదైవం, వారి పారలౌకిక సాఫల్యానికి ఖురాన్ ద్వారా మార్గదర్శనం చేశాడని, రమజాన్ మాసంలో నెలరోజులపాటు ఉపవాస దీక్షలతో కూడిన శిక్షణ ఇచ్చాడని చెప్పారు. రమజాన్ లో అలవరచుకున్న క్రమశిక్షణను మిగతా జీవితంలో ఆచరించాలని తన సందేశంలో సూచించారు. ఉపవాసాలవల్ల పేదవారి ఆకలిబాధలు తెలుస్తాయన్నారు. సమాజంలోని పేదసాదల పట్ల బాధ్యతతో మసలుకోవాలన్నారు. పరుల కష్టసుఖాల్లో పాలుపంచుకొని మేమున్నామన్న భరోసా కల్పించాలన్నారు. ప్రతిఒక్కరూ ధర్మాన్ని ఆచరించడానికి ప్రయత్నిస్తే చెడులు, దుర్మార్గాలు గణనీయంగా తగ్గిపోతాయన్నారు. ప్రేమ, పరోపకారం, సామరస్యానికి ప్రతీక అయిన రమజాన్ స్ఫూర్తి నిరంతరం కొనసాగాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా సమాజంలోని దుర్మార్గాలు, ఉన్మాదాలకు వ్యతిరేకంగా గళం విప్పాలన్నారు. నేడు దేశంలో నెలకొన్న పరిస్థితులపట్ల అవగాహన పెంచుకోవాలని, మతోన్మాద, ఫాసిస్టు శక్తుల దూకుడుకు అడ్డుకట్ట వేయాలన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, సెక్యులరిజాన్ని, మానవతా విలువల్ని గౌరవించే వ్యక్తులు, సంస్థలు, పార్టీలను బలోపేతం చేయాలని, కులాల మధ్య మతాలమధ్య చిచ్చుపెట్టి, మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలనుకునే మతోన్మాద భావజాలం కలిగిన వ్యక్తులను, సంస్థలను, పార్టీలను నిలువరించాలని పిలుపునిచ్చారు. ములకలపల్లి ఈద్గాలో జరిగిన వేడుకలలో కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పీటీసి బత్తుల అంజి, గాదె తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బిక్కుమళ్ళ సుధాకర్‌లు ములకలపల్లి ఈద్గా లో జరిగిన వేడుకలలో పాల్గోని, ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో మండల కోఆప్షన్ మెంబర్ జబ్బార్ , జాఫర్, తాహెర్ బాబా, సుభానీ, బషీర్, రహీం, అబ్దుల్లా, అజీజ్ , హసన్, జాని, యాఖూబ్, వాజిద్, జునైద్, జానీ, జమాల్, షబ్బీర్ , బాజీబాబా, సమీవుల్లా, ఉబైద్, తదితరులు పాల్గొన్నారు

# అక్రమ రిజిస్ట్రేషన్, భవనాలపై చర్యలు తీసుకునేనా...?

- -వరుస కథనాలతో అధికార యంత్రాంగం స్పందించేనా?
- -స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని పలువురు విశ్వసిస్తున్నారు.
- -లబోదిబోమంటున్నా లబ్ధిదారులు..!
- -పైరవీకారులకు ప్రభుత్వ భూమికి రిజిస్ట్రేషన్ పై చర్యలు లేనట్టేనా..?
- -అధికారులు అక్రమ రిజిస్ట్రేషన్ లపై స్పందిస్తారా...?
- -జిల్లా పాలన అధికారి స్పందిస్తారని..
- -పూర్తి వివరాలతో రిజిస్ట్రేషన్ల వివరాలు రేపటి శీర్షికలో..!

ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 11 ఈ విషయంపై ప్రజా జ్యోతి వివరణ కోరగా..! మాట దాటవేస్తున్న సిబ్బంది.అక్రమ దారులకు వత్తాసు పలుకుతున్న తొత్తులు.ఈ మధ్యకాలంలోనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధరణి వెబ్సైట్ ద్వారా పూర్తి వివరాలు సక్రమంగా ఉంటేనే సబ్ రిజిస్టర్ కానీ లేదా రిజిస్టర్ అధికారులు సజావుగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను కొనసాగించాలి. అలా కాకుండా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఆ రిజిస్ట్రేషన్ అక్రమంగా లావణ్ పట్టాలను ఒక్కొకటిగా ప్లాట్లుగా మార్చుతూ లబ్ధిదారులకు మభ్యపెట్టి రిజిస్ట్రేషన్ చేస్తున్న వైనం. అనతి కాలంలోనే కోట్లకు పడగెత్తిన ఆ డాక్యుమెంటరీ వివరాలు పూర్తి సమాచారం అతి త్వరలో ప్రజా జ్యోతిలో ప్రచురితం.!

**వాస్తవంగా ప్రభుత్వ నిబంధనల మేరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ అనేది సజావుగా భావితరాలకు..!**

భరోసాగా కొనుగోలుదారులకు హామీగా స్వేచ్ఛాయుతంగా ఇల్లు కట్టుకోవడానికి కొనుక్కునే ప్లాట్లపై , కొనుగోలుదారులను బురిడీ కొట్టిస్తూ.. పైరవీ కారులు ప్రభుత్వ భూమిని గ్రామపంచాయతీ రికార్డు నెంబర్ పై హౌస్ టాక్స్ చెల్లించి వాటి ద్వారా ప్రభుత్వ భూమిని వెంచర్లుగా మారుస్తూ అమాయకమైన కొనుగోలుదారులను మభ్యపెట్టిస్తున్నారు. ఈ తతంగమంతా కామారెడ్డి జిల్లాలోని ఆ యొక్క రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరుగుతుంది. పూర్తి వివరాల పై వివరణ కోరగా అధికారులు అమ్మకందారులకు, మధ్యవర్తులకు, పైరవీకారులకు వత్తాసు పలుకుతున్నట్టు అనుమానాలు రేపేకిస్తున్నాయి.? వాస్తవానికి ప్రభుత్వ భూమిని అమ్మడానికి కొనడానికి గాని వీలు లేదు ముఖ్యంగా ఆ యొక్క ప్రభుత్వ భూమి వ్యవసాయానికి అనుకూలంగా ఉండే భూమిని గ్రామానికి ఆనుకొని ఉండడం వలన ఇదే అదునుగా చూసుకొని కొందరు దళారులు కొనుగోలుదారులకు ప్లాట్ల రూపేనా అమ్ముతున్నారు. ఇందులో కొందరి సూత్రధారుల ప్రమేయం ఉన్నట్లు సమాచారం?

**పైరవి కారులు అధికారులతో కుమ్మకై...?**

ఈ విధంగా ప్రభుత్వ ఆదాయానికి వేలకోట్లలో గండి కోట్లలో విలువైన భూములకు బినామీలుగా మారారు.? అంతేకాకుండా బ్యాంకు రుణాలను తీసుకున్నట్లు సమాచారం. రెవిన్యూ సిబ్బందితోపాటు బ్యాంక్ అధికారులు కలిసి చేసినట్టు విశ్వసానీయ సమాచారం. ఆ రిజిస్టర్ పరిధిలో పైరవికారుల అండదండలతో మూడు పువ్వులు ఆరు కాయలుగా చేతులతో తడుపుకుంటున్నా వైనం. ప్రజలు నూటికి నూరు శాతం నమ్మే రిజిస్ట్రేషన్ శాఖలో ఇలాంటి తతంగం జరిగితే ప్రజలు ఎవరిని నమ్మాలి? అమ్మకం కొనుగోలు ఎలా జరపాలి. అనే ప్రక్రియ పలు అనుమానాలకు దారి తీస్తోంది ? అంతేకాకుండా గతంలో ధరణికి ముందు పహనీలతో ఈ నకిలీ పాసు పుస్తకాలు సృష్టించినట్టు, ఏదేచ్ఛగా కోట్లకు

> **కామారెడ్డి జిల్లా లోని ఆ మండలం లో లావాణీ పట్టా ను ప్లాట్లు గా మార్చడానికి, ఓ డాక్యుమెంటరీ ఏజెంట్ చేయి వాటం కూడా ఉన్నట్టు అనుమానాలు? అదేవిధంగా అధికారుల అండదండలు ఉన్నట్టు.? ఇదే అదులుగా రిజిస్టర్ నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్న తీరు? గ్రామ సమీపాన ఉండే గ్రామ కంఠకు సంబంధించిన ప్రభుత్వ భూములు కొందరి రైతుల పేరుపైన ఉన్నవాటిని పైరవీకారులు అడ్డు అదుపు లేకుండా విచ్చలవిడిగా ప్రభుత్వా నిబంధనకు ముంచి అక్రమంగా పూర్తి ఆధారాలు లేకుండానే రిజిస్ట్రేషన్లు చేసేస్తున్న వైనం. ప్రభుత్వ భూమి పాసు పుస్తకాల తో గ్రామపంచాయతీ సెక్రటరీలకు తెలవకుండానే ఈ వ్యవహారం అనుమానాలకు రేకెత్తిస్తోంది. అని పలువురు వాపోతున్నారు. అసలు రైతులకు తెలియకుండా వారి పేర్లపై క్రయ విక్రయాలు జరుపుతూ ప్రభుత్వ భూమి కలిగిన రైతులను మభ్యపెట్టి పైరవీకారులు ఆ మండలంలో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు.**

పరిగెత్తినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చే అవకాశం లేకపోలేదు! ఆ మండలంలో రెవెన్యూ శాఖ అధికారుల నిర్లక్ష్యమా..? లేక అధికారుల అండదండలా కానీ పైరవీకారులు ఈ నిబంధనలను తుంగలో తొక్కి నిజమైన రైతుల పేర్ల పై నకిలీ పట్టా పాసు పుస్తకాలు సృష్టించారు. వాటితో అక్రమాలకు పాల్పడి కొనుగోలుదారులను బురిడీ కొట్టిస్తున్నారు. కోట్లల్లో చేతులు మారుతున్నట్లు సమాచారం. మరి కొన్ని గ్రామాలలో ఇదే అదులుగా గతంలో ఈ పైరవీకారుల అండదండలతో బ్యాంకు రుణాలు పొందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.? అంతేకాకుండా భవన నిర్మాణాలలో డాక్యుమెంటరీ లు చేతివాటం చూపిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. కొన్ని గ్రామాలలో రికార్డు కు మించి పట్టా పాస్ బుక్కులు పంపిణీ జరిగినట్టు అనుమానాలు, ముఖ్యంగా రికార్డు స్థాయిలో ఉండవలసిన భూమి కంటే అధికంగా డమ్మీ ఖాతాలతో డమ్మీ పాస్బుక్కులతో పొంది రికార్డ్ స్థాయిలో రెవెన్యూ శాఖ బిత్తరపోయే



విధంగా ప్రభుత్వాన్ని బోడి కొట్టించే స్థాయికి ఎదిగిన రియల్టర్లు, విధంగా ఆకతాయిలు చేసిన పనికి ప్రభుత్వ సొమ్ము రైతుబంధు గాను రైతు బీమా గాను దళారుల పాలవుతుందని మేధావి వర్గం భావిస్తోంది.

**ఇక నైనా అధికారులు స్పందించి...?**

నకిలీ పాస్ పుస్తకాలు అక్రమ రిజిస్ట్రేషన్లు ఎన్ని ఉన్నాయి? అవి ఏ విధంగా రూపొందించారు. వాటిని ఎలా ఆర్థరైజేషన్ చేశారు. అనే వాటిపై రెవెన్యూ శాఖ చిత్తశుద్ధి పెట్టాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా కొన్ని పాస్బుక్కులు డమీ పాస్ బుక్కులుగాను, కొన్ని డమ్మీ సర్వే నంబర్ లతో దళార్లు కోట్లకు పరిగెత్తుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి నకిలీ పాస్ పుస్తకాలపై గుర్తు రట్టు చేయాలని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయమై జిల్లా పాలనాధికారి స్పందించి వివరణ చేపట్టాలని ప్రజలు భావిస్తున్నారు.

# మూడో విడత ఎన్నికలకు షెడ్యూల్ విడుదల!

మొదటిపేజీ తరువాయి..

సంబంధించి గెజిట్ నోటిఫికేషన్‌ను నేడు విడుదల చేయనుంది. 2024 సార్వత్రిక ఎన్నికల మూడో దశ నామినేషన్ల ప్రక్రియ నేటి నుంచి ప్రారంభంకానుంది. మూడో దశలో 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని 94 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. అస్సాం, బీహార్, ఛత్తీస్‌ఘడ్, దాద్రా నగర్ హవేలీ, డామన్ %డ% దయ్యు, గోవా, గుజరాత్, జమ్మూ %డ%కాశ్మీర్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో మూడో దశలో ఎన్నికలు జరగనున్నాయి. మధ్యప్రదేశ్‌లోని బేతుల్ నియోజకవర్గానికి రెండో దశలో ఎన్నికలు జరగాల్సి ఉండగా బేతుల్ బీఎస్పీ ఎంపీ అభ్యర్థి మరణించడంతో ఆ స్థానానికి మూడో దశలో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇక నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభంకానుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 19 చివరి తేది. ఏప్రిల్ 20న నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఇక నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ ఏప్రిల్ 22. మూడో దశలో పోలింగ్ మే 7వ తేదీన జరగనుండగా.. కౌంటింగ్ జూన్ 4వ తేదీన జరుగుతుంది.

## ధాన్యం దళారీలపై

# ఉక్కుపాదం

మొదటిపేజీ తరువాయి..

నలుగురు ట్రేడర్లు, మార్కెట్ కార్యదర్శి సస్పెండ్ చేశారు అడిషనల్ కలెక్టర్. ఇటు ఇదే ఇష్యూపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. రైతులను మోసం చేసేందుకు ప్రయత్నించిన ట్రేడర్లపై కేసులు పెట్టాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో జనగామ పోలీసులు కేసులు నమోదు చేశారు. ధాన్యం కొనుగోళ్లల్లో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రైతుల కష్టాన్ని ఎవరైనా మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై తక్కువ చేయడానికి ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహించొద్దని అన్నారు. ఈ మేరకు సంబంధిత వ్యవసాయ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జనగామ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్లలో జరిగిన ఘటనపై రేవంత్ అధికారులను మందలించారు. రైతులను మోసం చేయడానికి ప్రయత్నించిన నలుగురు ట్రేడర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన మార్కెట్ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని ఆదేశించిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్‌కి అభినందనలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులందరూ ధాన్యం కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. కాగా మరోవైపు ధాన్యాన్ని కొనట్లేదని రైతులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. అసలే వేసవికాలం పొలంలో ధాన్యం ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు ధాన్యాన్ని కొనాలని రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. రైతుల విన్నపంతో ప్రభుత్వం త్వరగా ధాన్యాన్ని కొనాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా తమకు సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.





మహాత్మ జ్యోతి రావు ఫూలే 198వ జయంతి సందర్భంగా మల్లాపూర్ లో ని జ్యోతిరావు పూలే విగ్రహ నికి టీజీవో నాయకుడు మన్నేబోయిన కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967